


రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి సాగునీటి సంఘాలు తెరపైకి వచ్చాయి. పాలన ప్రారంభించిన రెండు నెలలకే వాటికి జవసత్వాలు కల్పించే చర్యలను సర్కారు చేపట్టింది. మూడు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈమేరకు గత బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశం తీర్మానించింది. ఇదిలాఉండగా డబ్ల్యూయూఏలకు డీఈ స్థాయి, డీసీలకు ఈఈ స్థాయి, ప్రాజెక్టు కమిటీకి ఎస్ఈ స్థాయి అధికారులు ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ కమిటీలు ఐదేళ్లు కొనసాగుతాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో తిరిగి రైతుల పర్యవేక్షణ సాగునీటి వనరులపై సాగనుంది.

గత ఐదేళ్లు తీవ్ర నిర్లక్ష్యం

టీడీపీ ప్రభుత్వ కాలంలో దాదాపు రూ.500 కోట్లకుపైగా నీరుచెట్టు పథకంతోపాటు ఇతర నిధుల ద్వారా పెద్దఎత్తున ఆయా కమిటీల పరిధిలో నీటి వనరుల అభివృద్ధి పనులు జరిగాయి. అలాగే సాగునీటి నియంత్రణలోనూ ఇటు అధికారులకు, అటు రైతులకు వారధిగా సంఘాలు పనిచేశాయి. కాగా వైసీపీ ప్రభుత్వం వచ్చాక వాటిని నిర్వీర్యం చేసింది. ఐదేళ్ల సాగునీటి సంఘాల కమిటీల కాలపరిమితి 2020 సెప్టెంబరుకు పూర్తయ్యింది. అప్పటి వైసీపీ ప్రభుత్వం వాటికి ఎన్నికలు నిర్వహించకుండా ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో ఉంచింది. నిధులు ఇవ్వకుండా నీటి వనరులను తీవ్ర నిర్లక్ష్యం చేసింది. కనీస మరమ్మతులు లేక అనేక వనరులు దెబ్బతిన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.





రైతులకే పెత్తనం

సాగునీటి సంఘాలకు ఎన్నికలు

- రాష్ట్ర మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్
- టీడీపీ హయాంలో పటిష్టంగా సంఘాలు
- నీటి యాజమాన్యం, వనరుల నిర్వహణలో భాగస్వామ్యం
- వైసీపీ వచ్చాక నిర్వీర్యం
- నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం
- కూటమి రాకతో తిరిగి సంఘాలపై దృష్టి
- మూడు నెలల్లో ఎన్నికలకు ఆదేశం

ఒంగోలు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : సాగునీటి వినియోగదారుల సంఘాలకు తిరిగి గుర్తింపు లభించనుంది. వాటికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడు నెలల్లో వనరుల వారీగా ఉండే సాగునీటి వినియోగదారుల సంఘాల (డబ్ల్యూయూఏ)కు ఎన్నికలు నిర్వహించాలని మూడు రోజుల క్రితం జరిగిన మంత్రివర్గ సమావేశం తీర్మానించింది. ఇందుకు సంబంధించి పదిరోజుల క్రితమే జలవనరుల శాఖ అధికారులకు సంకేతాలు ఉండటంతో మేజర్, మీడియం, మైనర్ సాగునీటి వ్యవస్థల వారీగా సంఘాల వివరాలను, వాటి పరిధిలోని రైతుల జాబితాలను సిద్ధం చేసే పని చేపట్టారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సాగునీటి సంఘాలకు ప్రత్యేక గుర్తింపు ఉండేది. ఆయకట్టు రైతులతో కూడిన సంఘాలకు ఎన్నికల ద్వారా కమిటీలను ఎంపిక చేసి వాటి పరిధిలో సాగునీటి నియంత్రణ, ఆయా వనరుల అభివృద్ధి, నిర్వహణ చేపట్టారు.

ఇరిగేషన్ ఎస్ఈ పరిధిలో..

ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఒంగోలు కేంద్రంగా ఉన్న జలవనరుల శాఖ ఎస్ఈ పర్యవేక్షణలో మొత్తం 25 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 464 సాగునీటి సంఘాలతోపాటు రాళ్లపాడు ప్రాజెక్టు కమిటీ ఉంది. వాటి పరిధిలో సుమారు 5.87లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రధాన సాగునీటి వనరైన ఎన్ఎస్‌పీ పరిధిలో ఉమ్మడి జిల్లాలో దాదాపు 4.42లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా 145 సాగునీటి సంఘాలు, 25 డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డీసీ)లు ఉన్నాయి. అలాగే రాళ్లపాడు, మోపాడు రిజర్వాయర్లు, పీబీ ఆనకట్ట, వీఆర్‌కోట ఆనకట్ట, కంభం చెరువు వంటి మధ్యతరహా వనరుల పరిధిలో 47,640 ఎకరాల ఆయకట్టు ఉండగా 27 డబ్ల్యూయూఏలు ఉన్నాయి. ఇక మైనర్ ఇరిగేషన్ పరిధిలోని 952 చెరువుల పరిధిలో 1,35,000 ఎకరాల ఆయకట్టు ఉండగా 40 హెక్టార్ల విస్తీర్ణం కన్నా ఎక్కువ ఆయకట్టు ఉన్న వాటికి నీటి సంఘాలు ఉంటాయి. ఆ ప్రకారం 292 డబ్ల్యూయూఏలు, వాటి పరిధిలో దాదాపు లక్షా 7వేల ఎకరాలకుపైగా ఆయకట్టు ఉంది. అలాగే రాళ్లపాడు ప్రాజెక్టు కమిటీ కూడా ఉంది.



పంగులూరివారిపాలెంలో మొక్కను నాటుతున్న మంత్రి స్వామి

ఉత్సాహంగా వనమహోత్సవం

- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- పంగులూరివారిపాలెంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. 'మొక్కలు నాటుదాం-హరితాంధ్ర కోసం అడుగులు వేద్దాం' నినాదంతో రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. అటవీ శాఖ సామాజికవన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వనమహోత్సవాన్ని నిర్వహించగా జిల్లాలో పెద్దఎత్తున మొక్కలు నాటేలా ఉపాధి పథకం అనుసంధానంతో అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలతోపాటు అనేక గ్రామాల్లో మొక్కలు నాటారు. ఆయా ప్రాంతాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జరుగుమల్లి మండలం పంగులూరివారిపాలెంలో నిర్వహించిన వనమహోత్సవంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ స్వామి పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని మంత్రి కోరారు. ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జేసీ ఆర్.గోపాలకృష్ణ పాల్గొన్నారు. భాగ్యనగర్‌లో విద్యార్థులతో కలిసి నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొని మొక్కలు నాటారు. కనిగిరిలో అక్కడి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరులో ఎమ్మెల్యే ఎం.అశోక్‌రెడ్డి, దర్శిలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దూపాడులో వైపాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు పాల్గొని మొక్కలు నాటారు. ఇతర ప్రాంతాల్లో వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.



ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో మొక్కను నాటుతున్న జేసీ గోపాలకృష్ణ

- రైతు నుంచి రూ.20వేలు లంచం డిమాండ్
- పొలంలోనే తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు



ఏసీబీకి పట్టుబడిన లైన్‌మన్ రామలింగయ్య

ఏసీబీ వలలో లైన్‌మన్

గిద్దలూరు, ఆగస్టు 30 : రైతు నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటూ విద్యుత్‌శాఖ లైన్‌మన్ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. రాచర్ల సబ్‌స్టేషన్ పరిధిలో లైన్‌మన్‌గా పనిచేస్తున్న వీసీహెచ్.రామలింగయ్యను అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. రాచర్ల మండలంలోని అనుమలవీడు గ్రామానికి చెందిన వాకా కిరణ్ అనే రైతు తన వ్యవసాయ భూమిలో బోరు ఏర్పాటు చేసుకున్నారు. అందుకు అవసరమైన విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకొన్నారు. రూ.20వేలు లంచం ఇస్తేనే విద్యుత్ కనెక్షన్, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని లైన్‌మన్ రామలింగయ్య తేల్చిచెప్పాడు. అసలే వర్షాలు కురవక, పంటలు పండక అప్పోసొప్పో చేసి బోరు వేయించుకున్నానని, అంత డబ్బు ఇవ్వలేనని రైతు బతిమాలినా వినలేదు. రూ.20వేలకు రూపాయి తగ్గినా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయబోనని స్పష్టం చేశాడు. దీంతో రైతు కిరణ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచన మేరకు శుక్రవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో లైన్‌మన్‌కు కిరణ్ ఫోన్ చేశారు. అడిగినంత డబ్బులు ఇస్తాను, తనకు త్వరగా కనెక్షన్ ఇప్పించాలని కోరారు. వెంటనే పొలంలో ఉన్న రైతు కిరణ్ వద్దకు రామలింగయ్య వచ్చి రూ.20వేల లంచం తీసుకున్నాడు. అప్పటికే అక్కడ మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ దాడిలో ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సీఐ శేషు, ఎస్సైలు ప్రసాద్, షరీఫ్ పాల్గొన్నారు. లైన్‌మన్‌గా నియోజకవర్గంలోని పలు మండలాల్లో రామలింగయ్య పనిచేశాడు. అతను ఎక్కడ పనిచేసినా లంచాల వసూళ్లలో దిట్టగా పేరుపొందాడు. గతంలో అతనిపై రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో అతను 'ఆడిందే ఆట, పాడిందే పాట'గా సాగుతోంది. చివరకు రైతు వాకా కిరణ్ ఏసీబీని ఆశ్రయించడంతో రామలింగయ్య రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడి జైలుకు వెళ్లాడు.

పొగాకు ఉత్పత్తులపై పన్నులు నియంత్రించాలి

- ప్రభుత్వాన్ని కోరిన రైతు ప్రతినిధులు
- కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని వినతి



పీయూష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పొగాకు రైతు ప్రతినిధులు

ఒంగోలు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): దేశంలోని అన్ని ఉత్పత్తులపైనా జీఎస్టీ పేరుతో ఒకే పన్ను విధానం ఉండగా పొగాకు ఉత్పత్తులపై మాత్రం మూడు రకాల పన్నులు వసూలు చేస్తున్నారని రైతు ప్రతినిధులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ పన్నుల కారణంగా విదేశాల నుంచి స్మగ్లింగ్ సిగరెట్లు పెరిగి ఆమేర సాగుదారులకు నష్టం వాటిల్లుతుందన్నారు. ఈనేపథ్యంలో ఇతర ఉత్పత్తుల తరహాలో పొగాకుపై కూడా జీఎస్టీ మాత్రమే వసూలు చేయాలని కోరారు. ఆమేరకు శుక్రవారం సాయంత్రం అమరావతిలోని సచివాలయంలో రాష్ట్రప్రభుత్వ ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీతోపాటు సెంట్రల్ ఎక్సైజ్, ఎన్‌సీసీడీ పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. దీంతో దేశంలో పొగాకు ఉత్పత్తుల ధరలు భారీగా ఉంటున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. విదేశాల నుంచి భారీగా స్మగ్లింగ్ సిగరెట్లు తెచ్చి తక్కువ ధరకు అమ్మడం వల్ల ఇక్కడి వాటికి డిమాండ్ ఉండటం లేదన్నారు. ఆ ప్రభావం పొగాకు కొనుగోళ్లపై పడి రైతులు కూడా నష్టపోతున్నారన్నారు. ఈ పరిస్థితిని గుర్తించి పొగాకు ఉత్పత్తులపై ఇతర పన్నులు రద్దుచేసి జీఎస్టీ మాత్రమే వసూలు చేయాలని కోరారు. ఆ మేరకు ఢిల్లీలో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కేంద్రం దృష్టికి తీసుకెళ్లి సానుకూల పరిష్కారం లభించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిని కలిసిన వారిలో రైతు ప్రతినిధులు పోటు మురళి, పోతుల నరసింహారావు, వడ్డెళ్ల ప్రసాద్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వరహాలు చౌదరి తదితరులు ఉన్నారు.

పథకాల సమన్వయ అధికారిగా చంద్రుడు

ఒంగోలు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు సమన్వయ అధికారిగా సీనియర్ ఐఏఎస్ గంధం చంద్రుడు నియమితులయ్యారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మరింత వేగవంతంగా ప్రజలకు అందేలా, మెరుగైన ఫలితాలు వచ్చేలా చేసేందుకు అన్ని జిల్లాలకు ప్రభుత్వం ఒక్కో ఐఏఎస్ అధికారిని సమన్వయకర్తగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. అందులో జిల్లాకు ప్రస్తుతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీగా ఉన్న గంధం చంద్రుడు నియమితులయ్యారు. కర్నూలు జిల్లాకు చెందిన చంద్రుడు 2010 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా, అనంతపురం కలెక్టర్‌గా రాష్ట్రస్థాయిలో వివిధ శాఖల అధిపతిగా పనిచేసిన ఆయనకు ప్రజల అధికారిగా పేరు ఉంది. అనంతపురం కలెక్టర్‌గా మెరుగైన సేవలు అందించారు.

బదిలీల గడువు పొడిగింపు

వచ్చేనెల 15 వరకూ అవకాశం

ఒంగోలు (కలెక్టరేట్), ఆగస్టు 30 : ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల గడువును సెప్టెంబరు 15వతేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్‌కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 ప్రభుత్వ శాఖల్లో బదిలీలను చేపట్టేందుకు ఈనెల 15వతేదీన ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలని అందులో ఆదేశించింది. అయితే ప్రస్తుతం బదిలీల ప్రక్రియపై ఇంకా కసరత్తు చేయాల్సి రావడంతో మరో 15 రోజులు పొడిగించింది. సెప్టెంబరు 16 నుంచి ఎలాంటి బదిలీలు చేపట్టరాదని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

జిల్లాపై అల్పపీడన ప్రభావం

- పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం
- చల్లబడిన వాతావరణం
- పైర్లకు జీవం, మరికొంత కురిస్తే సాగుకు ఉపయోగం



ఒంగోలులో కురుస్తున్న వర్షం

ఒంగోలు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాపై అల్పపీడన ప్రభావం కనిపించింది. పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. అంతేకాక శుక్రవారం పగటిపూట అంతా అత్యధిక ప్రాంతాల్లో చిరుజల్లులు పడుతూనే ఉన్నాయి. దీంతో ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడటంతో ప్రజానీకం సేదతీరింది. అదేసమయంలో నెలరోజులకుపైగా సరైన వర్షం లేక వాడుముఖం పట్టిన పైర్లకు తాజా జల్లులు కాస్తంత జీవం పోశాయి. ఈ ఏడాది వాతావరణం ప్రతికూలంగా ఉండటంతో వర్షాలు సరిపడా లేకపోవడమేకాక ఎండల తీవ్రత కూడా పెరిగింది. గతానికి భిన్నంగా ఆగస్టు రెండో పక్షంలో కూడా వేసవిని తలపించే రీతిలో ఎండలు మండిపోయాయి. ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా ఐదారు డిగ్రీలు పెరిగి అధిక ప్రాంతాల్లో గరిష్ఠంగా 38 డిగ్రీల మేర నమోదయ్యాయి. అంతేకాక తీవ్ర ఉక్కపోత వాతావరణంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. మరోవైపు వర్షాలు సరిలేక సాగు ముందుకు సాగలేదు. వేసిన పైర్లు సైతం వాడుముఖం పట్టాయి.

ఎడతెరిపి లేకుండా జల్లులు

ఈ పరిస్థితుల్లో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం జిల్లాపై చూపింది. గురువారం రాత్రి నుంచి పలు ప్రాంతాల్లో జల్లులు ప్రారంభమై శుక్రవారం సాయంత్రం వరకూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. జిల్లాలో శుక్రవారం ఉదయానికి సగటున 6.4మి.మీ వర్షపాతం నమోదైంది. హనుమంతునిపాడులో గరిష్ఠంగా 26.4 మి.మీ నమోదైంది. పొన్నలూరులో 20.2, ఒంగోలులో 18.4, పుల్లలచెరువులో 14.0, కేకేమిట్లలో 11.2, టంగుటూరులో 10.2 మి.మీ కురిసింది. ఇతర పలు మండలాల్లో కూడా జల్లులు పడ్డాయి. అలాగే శుక్రవారం పగటిపూట కూడా జిల్లా అంతటా వాతావరణం చల్లబడటంతోపాటు జల్లులు కురుస్తూనే ఉన్నాయి. తాజా వానలతో పొలంలో వాడుముఖం పట్టిన పైర్లు జీవం పోసుకున్నాయి. మరో రెండు, మూడు రోజులు మంచి వర్షాలు కురిస్తే తదుపరి సాగుకు ఉపయుక్తంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

బాలినేని అక్రమాలను వెలికితీస్తాం

- సమగ్ర విచారణకు సీఎం సానుకూలత
- అవినీతికి సంబంధించి పలు కీలకపత్రాలు అందజేశా
- మాజీమంత్రి కోరిక మేరకు విచారణ జరుగుతుంది
- జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్ స్పష్టం

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 30 : మాజీ మంత్రి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అవినీతి, అక్రమాలను వెలికితీసేందుకు సమగ్ర విచారణ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరినట్లు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ తెలిపారు. అందుకు సంబంధించి కొన్ని ఆధారాలను కూడా సీఎంకు అందజేసినట్లు తెలిపారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రియాజ్ మాట్లాడారు. గతంలో బాలినేని కూడా ఆయనపై వచ్చిన ఆరోపణలపై 'మీరు అధికారంలో ఉన్నందున విచారణ చేసుకోవచ్చు' అని చెప్పిన విషయాన్ని రియాజ్ గుర్తు చేశారు. యరజర్ల వద్ద పేదలకు పట్టాలు ఇస్తామని చెప్పి రూ.40కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. 18 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని బాలినేని వియ్యంకుడు భాస్కర్‌రెడ్డి విల్లాల ప్రాజెక్టుకు తరలించారని ఆరోపించారు. ఆ స్థలాన్ని మైన్స్‌కు కేటాయించారన్న విషయం తెలిసి కూడా ఇటువంటి దారుణానికి ఒడిగట్టడం దుర్మార్గంగా ఉందన్నారు. ఎన్నికల ముందు 25వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి కొందరికే ఇచ్చారన్నారు. ఒంగోలులో భూకుంభకోణాల విషయంలో సిట్ వేసినా ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మంగమూరు రోడ్డులోని బ్రాహ్మణులకు చెందిన స్థలాన్ని ఆక్రమించుకున్న విషయం బాలినేనికి తెలియకుండా జరిగిందా? అని ప్రశ్నించారు.

మీ కోరికను త్వరలో నెరవేరుస్తాం

బాలినేని శ్రీనివాసరెడ్డి కోరికను త్వరలోనే నేరవేరుస్తామన్నారు. ఐదుసార్లు ఒంగోలు శాసనసభ్యుడిగా పనిచేసిన బాలినేని కోరిన మేరకే ఈ విచారణ జరుగుతుందన్నారు. ఆయన జనసేన పార్టీలో చేరుతున్నట్లు ఇంతవరకూ ఎలాంటి సమాచారం లేదన్నారు. ఆయన ప్రజాధనం దుర్వినియోగం చేసినందున ప్రజాపక్షాన ఉండి పోరాడుతామని రియాజ్ స్పష్టం చేశారు. వచ్చేనెల 2న జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా 1న మెడికల్ క్యాంపు, మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలు చేపడతామన్నారు. 2న రక్తదాన శిబిరాలతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని రియాజ్ తెలిపారు.

మీ పేర్లు రావడంతోనే సిట్ పక్కదారి

భూకుంభకోణం కోసం వేసిన సిట్‌లో బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి పేర్లు బయటకు రావడంతో అప్పటి సీఎం జగన్‌ని బతిమాలుకొని విచారణను తప్పుదారి పట్టించింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. నగరపాలక సంస్థలో శానిటరీ విభాగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పోస్టులు ఇవ్వాల్సి ఉండగా అందుకుభిన్నంగా వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు ఇచ్చారని రియాజ్ ఆరోపించారు. అటువంటి వారికి నగర పాలక సంస్థ నుంచి నెలకు రూ.25 లక్షల మేర జీతాలు చెల్లిస్తున్నారన్నారు. పారిశుద్ధ్య విభాగంలో ఎవరు పనిచేస్తున్నారో విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. వీటన్నింటిపై విచారణ చేయిస్తానని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్

సేల్స్ రంగంలో రాణించాలనుకుంటున్నారా ?
అయితే ఆంధ్రజ్యోతి మీకు మంచి అవకాశం కల్పిస్తోంది మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే
ఆసక్తి ఉత్సాహము గల అభ్యర్థులకు సేల్స్ రంగములో మెళకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.
• బుక్‌చేసిన కాపీ ఒక్కింటికి రూ.200/- ల చొప్పున కమీషన్ ఇవ్వబడును.
• ప్రతి ఒక్కరూ నెలకు సుమారు రూ.20,000/- పైన ఆదాయం
అర్హతలు
1. వయస్సు: 19-30 సంవత్సరాల యువతీ, యువకులకు ఇది ప్రత్యేకం.
2. తెలుగులో అనర్గళంగా మాట్లాడగలగాలి.
3. విద్యార్హత: 10వ తరగతి ఆపైన...
ఒంగోలు, చీరాల, అద్దంకి, కందుకూరు, మార్కాపురం, పొదిలి, గిద్దలూరు ప్రాంతాలలో పనిచేయుటకు ఆసక్తిగలవారు వెంటనే ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు.
ఇంటర్వ్యూ తేది : 31-08-2024
సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 3.00 గం॥ల వరకు
ఆంధ్రజ్యోతి కార్యాలయం
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 206/2, 3, చీరాలరోడ్, త్రోవగుంట గ్రామం, ఒంగోలు రూరల్ (మం), ప్రకాశంజిల్లా - 523 262
ACM: 9985411484 B.M: 9985411481

వైద్యుల రక్షణపై ప్రభుత్వం దృష్టి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు, మౌలిక వసతులు కల్పనకు కృషి

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ అకడమిక్ మెడికల్ ఎడ్యుకేషన్ ఏడీఎంఈ వరప్రసాద్ వెల్లడి ● జీజీహెచ్ ఆకస్మిక తనిఖీ

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 30: ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలు అందించడతో పాటు విధుల్లో ఉన్న వైద్యుల రక్షణ, అవసరమైన మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిచిందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ అకడమిక్ మెడికల్ ఎడ్యుకేషన్ అదనపు డీఎంఈ డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని జీజీహెచ్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆయన జిల్లా ఆసుపత్రిని సందర్శించి ఐసీయూ, క్యాజువాలిటీ, ఎస్ఐసీయూ, వివిధ వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీజీ వైద్య విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన సమస్యలపై ఆరా తీశారు. ప్రత్యేకించి రోగులకు వైద్యసేవలు అందించడంలో బాధ్యతగా పనిచేయాలన్నారు. అలాగే పీజీ విద్యార్థులు డ్యూటీలో ఉన్న సమయంలో వారికి పలు సమస్యలు ఎదురవుతున్నట్లు వివరించగా, స్పెషల్‌వార్డులోని ఐదు రూములను బాలురకు, ఐదు రూములు బాలికలకు కేటాయించాలని ఆదేశించారు. అదేవిధంగా రాత్రి వేళలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుని వారికి రక్షణ కల్పించాలని ఆదేశించారు. అలాగే జీజీహెచ్ వైద్యులతో మాట్లాడుతూ ఆసుపత్రిలోని సమస్యలు, అవసరమైన వనరులు, వైద్యపరికరాలు తదితరాలను ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలన్నారు. జీజీహెచ్‌లోని సుమారు గంటన్నరసేపు పర్యటించి అన్నింటిని తనిఖీ చేశారు. కార్యక్రమంలో రిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్, డాక్టర్ బాలాజీనాయక్‌తోపాటు, ప్రొఫెసర్లు, వైద్యులు, వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.



వైద్యాధికారులకు సూచనలిస్తున్న ఏడీఎంఈ వరప్రసాద్

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి



వనమహోత్సవాన్ని ప్రారంభిస్తున్న జేసీ గోపాలకృష్ణ



ర్యాలీలో పాల్గొన్న మేయర్ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు

● జేసీ గోపాలకృష్ణ
● ఘనంగా వనమహోత్సవం

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 30: మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేసీ మొక్కలు నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పారిశ్రామీకరణ నేపథ్యంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా, ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మొక్కలను విరివిగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు మొక్కల పెంపకం అవశ్యతను తెలుసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కను నాటి ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ వద్ద నోబెల్ అవార్డు గ్రహిత కైలాస్‌సత్యార్థి మొక్కలు నాటిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో సునీత, ఆర్డీవో సుబ్బారెడ్డి, కనిగిరి అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు శ్రీనివాసరావు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ అబ్దుల్‌అఫీజ్, కార్పొరేటర్ వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మొక్కల పెంపకంపై డ్రాయింగ్, వ్యాస రచన పోటీల విజేతలకు జేసీ మెమోంటోలను అందజేశారు.

మొక్కలు నాటిన మేయర్

కాగా వనమహోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక భాగ్యనగర్‌లో మేయర్ గంగాడ సుజాత మొక్కలు నాటారు. కార్యక్రమంలో నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో..

ఒంగోలు(క్రైం): వనమహోత్సవంలో భాగంగా స్థానిక జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద మొక్కలను రిజిస్ట్రార్ ఉపేంద్రరావు శుక్రవారం మొక్కలు నాటారు. పర్యావరణం సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

20వ డివిజన్‌లో..

ఒంగోలు(కార్పొరేషన్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవాన్ని శుక్రవారం భాగ్యనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎంఈ జానీబాషా, డీఈ పద్మజ, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు రాచగర్ల వెంకట్రావు, కార్పొరేటర్ పసుపులేటి విజయలక్ష్మి, నాయకులు నల్లూరి అశోక్, తస్నీరు వాసు పాల్గొన్నారు.

గ్రామీణ పేదలను సంఘటితం చేయాలి

15నుంచి 30 వరకు దళితుల సమస్యలపై సమరశీల ఉద్యమాలు ● వ్యవసాయ కార్మికసంఘం జాతీయ ప్రధానకార్యదర్శి వెంకట్

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 30: గ్రామీణ పేదలను సమీకరించి సమరశీల ఉద్యమాలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని కాపు కళ్యాణమండపంలో జరుగుతున్న సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అనేక నూతన మార్పులు వస్తున్నాయని, కార్పొరేట్ వ్యవసాయం దిశగా మారుతోందని, దీనిని అధ్యయనం చేసి అందులో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు సామాజిక బాధ్యతలను విస్మరించినందున విద్య, వైద్యం, మౌలిక వస్తువులన్నీ పేదలకు దూరం అవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఆహార భద్రత కరువైందని, ప్రజాపంపిణీ వ్యవస్థను పాలకులు ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. పాలకులు ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తున్నందున దళితులు, వ్యవసాయ కూలీల కుటుంబాలకు విద్య, ఉపాధి అందుబాటులో లేకుండా పోయిందని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అత్యంత అవసరమన్నారు. దళితుల సమస్యలపై సెప్టెంబరు 15నుంచి 30వ తేదీ వరకు దేశవ్యాప్త ప్రచారాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లోసంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, రాష్ట్ర సంఘం బాధ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, ఎం.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

బాధితులకు భరోసా కల్పించాలి : ఎస్పీ

ఒంగోలు(క్రైం), ఆగస్టు 30: బాధితులకు సత్వర న్యాయం అందేలా భరోసా కల్పించాలని ఎస్పీ ఏఆర్.దామోదర్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో నెల వారీ నేర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులు వేగవంతంగా దర్యాప్తు చేయాలన్నారు. నేరాలు అదుపు చేసేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, అందకోసం ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో గస్తీ ముమ్మరం చేయాలని చెప్పారు. స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యహరించి, వారి సమస్యల పట్ల సత్వరమే స్పందించి చట్టపరిధిలో న్యాయ చేయాలని సూచించారు. అలాగే గంజాయి, మాదక ద్రవ్యాల విక్రయాలు, రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుని అసాంఘిక శక్తులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను అరికట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీలు కె.నాగేశ్వరరావు, ఎస్‌వీ.శ్రీధర్‌రావు, డీఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, రామరాజు, లక్ష్మీనారాయణ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రరావు, ఐటీకోర్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

నగరంలో వర్షం

పలు ప్రాంతాలు బురదమయం

ఖాళీ స్థలాల్లో భారీగా నిలిచిన వర్షపునీరు

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 30: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షంతో ఒంగోలు నగరం తడిసి ముద్దయింది. గురువారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వానకు శుక్రవారం నగరం అస్తవ్యస్తంగా మారింది. రోజంతా ఎడతెరిపి లేకుండా జల్లులతో కూడిన వాన కురవడంతో ప్రజలకు పాట్లు తప్పలేదు. లోతట్టు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచి బురదమయంగా మారాయి. నగరంలోని ప్రధాన వీధులన్నీ వర్షపునీరు, మరోవైపు పొంగిన మురుగుతో చెరువులను తలపించాయి. స్థానిక భాగ్యనగర్‌లో పలు వీధుల్లో నీరు నిలిచిపోవడంతో ఆ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. కర్నూలు రోడ్డు నుంచి మంగమూరు వెళ్ళే రోడ్డు మార్గం మరింత అస్తవ్యస్తంగా మారింది. గత ఐదేళ్ళుగా కనీస అభివృద్ధి జరగకపోవడంతో రోడ్లన్నీ గోతులమయం కాగా, వర్షపు నీరు నిలవడంతో కనీసం కాలి నడక కూడా కష్టతరంగా మారింది. స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, ఆర్టీసి డిపో ఆవరణం, ఏకలవ్యనగర్, మసాన్ దర్గా సెంటర్, భాగ్యనగర్ సమీపంలోని వర్షపు నీరు నిలబడటంతో నగరవాసలు అవస్థలు పడ్డారు. అలాగే శివారుకాలనీల్లో ముసురు వాతావరణంతో స్థానికుల రోజువారీ పనులకు ఆటంకం ఏర్పడింది.



ఉడ్‌కాంప్లెక్స్ సర్వీసురోడ్డులో నిలిచిన వర్షపునీరు





బురదమయంగా మారిన రోడ్లు

పెన్షన్ల పంపిణీలో పార్టీ శ్రేణులు పాల్గొనాలి

● ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 30: ఒంగోలు నియోజకవర్గంలో శనివారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులందరు పాల్గొనాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని సూచించారు. నగరం, మండలం, డివిజన్ల, వార్డు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జులు పాల్గొనాలని, అలాగే పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయ పరిధిలో ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు అందజేయాలని పేర్కొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తి స్థాయిలో పెన్షన్లు పంపిణీ చేయాలని ఆయన సూచించారు.

2న పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు



మాట్లాడుతున్న అరుణ, బాలనాగేంద్రయాదవ్

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 30: జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు సెప్టెంబరు 2వ తేదీన ఒంగోలులో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ప్రచార కమిటీ జిల్లా కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్రయాదవ్ తెలిపారు. స్థానిక లాయర్‌పేటలోని డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2న క్యాంటీన్ వద్ద కేక్ కటింగ్ జరుగుతుందన్నారు. అనంతరం కాపు కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, మాజీ జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ.శివారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ మాట్లాడుతూ సేవాదృక్పథం కలిగిన పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో ఆయన జన్మదిన వేడుకలను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

3న మహిళా ప్రాంగణంలో జాబ్‌మేళా

సంతనూతలపాడు, ఆగస్టు 30: ఎండ్లూరు డొంకవద్ద నున్న మహిళా ప్రాంగణంలో సెప్టెంబరు 3న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రవితేజ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9963005209 సెల్‌నెంబరులో సంప్రదించాలని కోరారు.

నర్సింగ్ పరీక్షల కేంద్రం మార్పు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 30: ఒంగోలు రిమ్స్ మెడికల్ కాలేజీలో జరుగుతున్న నర్సింగ్ విద్యార్థుల పరీక్షల్లో మాస్ కాపియింగ్‌పై ఆంధ్రజ్యోతి కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం కథనం ప్రచురించగా, ఈ మేరకు రిమ్స్ అధికారులు పరీక్ష కేంద్రాన్ని మార్పు చేశారు. రిమ్స్ మెడికల్ కాలేజీ నుంచి జీజీహెచ్‌లోని 111 హాలులోకి మార్చారు. దీనిపై జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ పరీక్షలో మాస్ కాపియింగ్ జరకుండా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఎవరైనా కాపియింగ్‌కు పాల్పడినట్లు గుర్తిస్తే డిబార్ చేస్తామని స్పష్టం చేశారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

● సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి



సీఎం చంద్రబాబుకు నివేదిక ఇస్తున్న లంకా దినకర్

ఒంగోలు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్రాభివృద్ధికి సమగ్ర చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్ కోరారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం చంద్రబాబునాయుడును కలిసి ఈ మేరకు ఒక నివేదికను అందజేశారు. జిల్లాలో ఉన్న ప్రధాన రంగాలన్నింటి కి సంబంధించి స్థానిక ఉన్న వన రులను వినియోగించుకొని సమగ్రాభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగాకుండా గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి చేప ట్టేలా చూడాలని ఆయన కోరారు. సాగు, రవాణా రంగాలను తూర్పు, పశ్చిమ ప్రాంతాలను కలిపేలా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి తగిన తీసుకోవాల్సిన పలు అంశాలపై ఆ నివేదికలో పొందుపర్చారు. ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించి వాటన్నింటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని దినకర్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

● జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 30: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో శుక్రవారం సాయంత్రం రహదారి భద్రతపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా గత సమావేశంలో తీసుకున్న అంశాలపై సంబందిత అధికారులతో చర్చించారు. జిల్లాలో ఎక్కడైతే రోడ్డు ప్రమాదాలు తరుచుగా జరుగుతుంటాయో అటువంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చీమకుర్తిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు జంగిల్ క్లియరెన్స్ చేయాలని, అదేవిధంగా రోడ్డుపై గుంతలను మైన్స్ డిపార్ట్‌మెంట్ పూడ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒంగోలులో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రెండు ప్రాంతాల్లో ఫుడ్‌కోర్టులు ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ అధికారులను కోరారు. అలాగే దర్శి, కనిగిరి, పొదిలిలలో ఆటోస్టాండ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బేస్తవారపేటలో రోడ్ల పక్కన ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. అంతేగాకుండా బైక్‌ల నంబరు ప్లేట్లు సరిగా లేకపోతే కేసులు నమోదు చేయాలని జేసీ చెప్పారు. మరో వైపు పట్టణాల్లో ట్రాఫిక్ నియంత్రణకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. సమావేశంలో రవాణా శాఖాధికారి సుశీల, ఏఎస్పీ క్రైమ్స్ శ్రీధర్‌రావు, మార్కాపురం ఆర్డీవో అమర్‌నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



అవీ..ఇవీ..

మానసిక వైద్యశాలలో బాలిక మృతి

● అనుమానం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు



మరణించిన సాత్విక

ఒంగోలు(క్రైం), ఆగస్టు 30: ఒంగోలులోని ఓ మానసిక వైద్యశాలలో బాలిక అనుమానాస్పద స్థితిలో శుక్రవారం మృతి చెందింది. స్థానిక దక్షణ బైపాస్ రోడ్డులో గల మానసిక వైద్యశాలలో మంగమూరురోడ్డులో నివాసం ఉంటున్న పేముల సాత్విక (17) చికిత్స పొందుతూ ఉంది. ఈక్రమంలో బాలిక ఉంటున్న గదిలో చీరతో ఉరేసుకుందని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. వెంటనే సిబ్బంది గుర్తించి ఉరేసుకున్న చీరను కోసి రిమ్స్‌కు తరలించారు. అయితే తమ కుమార్తె మృతికి ఆసుపత్రి యాజమాన్యం బాధ్యత వహించాలని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గత నెల 10వ తేదీ ఆసుపత్రిలో చేరిన బాలిక ఇప్పటివరకు చికిత్స పొందుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడుతుంటే సిబ్బంది ఏమి చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేస్తామని తాలుకా సీఐ అజయ్‌కుమార్ తెలిపారు.

అండర్-14 క్రికెటర్ల ఎంపిక రేపు

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 30 : ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్-14 క్రికెటర్ల ఎంపిక సెప్టెంబరు 1వ తేదీన జరుగుతాయని పీడీసీఏ కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఒంగోలు నగరం మంగమూరురోడ్డులో అసోసియేషన్ సబ్ సెంటర్స్‌లో ఎంపికలు జరుగుతాయన్నారు. ఎంపికైన జట్టు అక్టోబరు 1వ తేదీ నుంచి కడప జిల్లా అనంతపురం జిల్లాలో జరిగే అంతర్ జిల్లా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు వైట్‌డ్రస్, తెల్ల బూట్లు, జనన ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని ఆయన కోరారు.

రేపు నగరంలో నిరసన ర్యాలీ



మాట్లాడుతున్న నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 30: అంతర్జాతీయ కార్మిక కార్యచరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబరు 1న జరిగే సామ్రాజ్య వ్యతిరేక నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ, ఏఐటీయూసీ సంయుక్త సమావేశంలో ఆయా సంఘాల నాయకులు కాలం సుబ్బారావు, జి.శ్రీనివాసులు, కొత్తకోట వెంకటేశ్వర్లు, పీవీఆర్.చౌదరి మాట్లాడారు. ఈనెల 1వతేదీన స్థానిక సీఐటీయూ కార్యాలయం నుంచి సాగర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వివిధ సంఘాల కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

డ్రగ్స్‌తో జీవితాలు చిన్నాభిన్నం

ఒంగోలు(విద్య), ఆగస్టు 30: డ్రగ్స్ వినియోగంతో జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నందున యువత వాటికి దూరంగా ఉండాలని మలినేని లక్ష్మయ్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తేజోమూర్తి తెలిపారు. ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్శిటీలో శుక్రవారం యాంటి డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ రాజమోహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తేజోమూర్తి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మద్యపానం, పొగాకు, గుట్కాలు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. సీడీసీ డీన్ సోమశేఖర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం లేని సమాజం కోసం అందరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్, ఆర్.శ్రీనివాస్, పి.వెంకట్రావు, బి.పద్మ, డి.వెంకటేశ్వరరెడ్డి, వరప్రసాద్, అమృతవల్లిదేవి తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ జవహర్

చీమకుర్తి, ఆగస్టు 30: తపాలశాఖ అందిస్తున్న సేవలపై వినూత్నరీతిలో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం చీమకుర్తి పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జవహర్ మాట్లాడుతూ ప్రజలు పోస్టల్‌శాఖ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌రాజు, ఎస్‌వో కాలే రామారావు తదితరులు పాల్గొన్నారు.

పత్తిలో తెగుళ్లను నివారించుకోవాలి



మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

చీమకుర్తి, ఆగస్టు 30 : పత్తిలో తెగుళ్లను నివారించుకోవాలని శాస్త్రవేత్తలు ప్రసాదబాబు, వెంకటేష్ సూచించారు. రిలయన్స్ ఫౌండేషన్, కృషి విజ్ఞానకేంద్రం కందుకూరు ఆధ్వర్యంలో మండలంలోని పి.నాయుడుపాలెం గ్రామంలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పత్తి పంటలో గులాబిరంగు తెగులు, వడలే తెగులు, మెగ్నిషియం ధాతులోపంపై అవగాహన, తీసుకోవాల్సిన సస్యసంరక్షణా చర్యలను తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూరాకుల కరుణాకరరెడ్డి, యాకోబు, ప్రేమ్‌కుమార్, శృతి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేపై శిక్షణ

సంతనూతలపాడు, ఆగస్టు 30: సంతనూతలపాడు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బీఎల్‌వోలకు ఇంటింటి సర్వేపై తహసీల్దార్ వి.ఆదిలక్ష్మి శిక్షణ ఇచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వే రిజిస్టర్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు బీఎల్‌వోలు పాల్గొన్నారు.

మంచినీటిని సక్రమంగా సరఫరా చేయాలి

సంతనూతలపాడు, ఆగస్టు 30: సంతనూతలపాడు ప్రజలకు మంచినీటిని రోజు మార్చి రోజు వదలాలని సీపీఎం మండల కార్యదర్శి బంకా సుబ్బారావు శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గత కొద్దిరోజులుగా గ్రామ ప్రజలు పనులు మానుకుని మంచినీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే అధికారులు గాని, పాలకులు కనీసం స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో వారానికి ఒకసారి మంచినీటిని వదిలేవారని, ఇపుడు అది కూడా లేకుండా పోయిందన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు తాగునీటిని సక్రమంగా సరఫరా చేసేలా చూడాలని ఆయన కోరారు.

మెప్మాలో పలువురు సీవోలు బదిలీ

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 30 : ఒంగోలులోని మెప్మాలోని పలువురు సీవోలను బదిలీ చేస్తూ జిల్లా అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని కమ్యూనిటీ ఆర్గనైజర్లుగా పనిచేస్తున్న వారిని సాధారణ బదిలీల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఒంగోలులో పనిచేస్తున్న సీవో రవీందర్‌ను దర్శికి, సుబ్బారావును చీరాలకు, మాధవిలతను కందుకూరుకు, రమణమ్మను కనిగిరికి, రాజేశ్వరిని చీమకుర్తికి బదిలీ చేశారు. చీరాల నుంచి సనీత, శేషారత్నం, గిద్దలూరు నుంచి షైమున్నీసాలను ఒంగోలుకు బదిలీ చేశారు.

కోరం లేక వాయిదా పడిన ఎన్నిక

నాగులుప్పలపాడు ఆగస్టు 30 : ఈదుమూడిలో కోరం లేక ఎస్ఎంసీ ఎన్నిక మరోమారు వాయిదా పడింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు ఈనెల 8న జరగగా కోరం లేక నిలిచిపోగా మరోమారు 17న నిర్వహించగా 7వ తరగతి మినహా అన్ని తరగతులకు ఎన్నిక జరిగి అసంపూర్తిగా నిలిచిపోయింది. ఇక మూడోసారి శుక్రవారం కూడా ఎన్నికలు జరపాలని అధికారులు సిద్ధం కాగా 12మందికి గాను ముగ్గురు మాత్రమే హాజరు కావడంతో కోరం లేక ఎస్ఎంసీ ఎన్నిక నిలిచిపోయినట్లు ఎంఈవో రమణయ్య తెలిపారు.

రేపు ఉప్పుగుండూరులో ఉచిత గుండె వైద్యశిబిరం

● హాజరుకానున్న ఎమ్మెల్యే బీఎన్

నాగులుప్పలపాడు ఆగస్టు 30: ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సెప్టెంబరు 1వ తేదీన తెలుగుయువత ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన హెల్ప్ వైద్యశాల సహకారంతో నిర్వహించనున్న గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తామని, అవసరమైన వారికి యాంజియోగ్రామ్ చేసి ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ప్రారంభిస్తారని వారు తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.


కొనసాగుతున్న పొగాకు వేలం

పొగాకు ధరలు పతనం

•వ్యాపారుల సిండికేట్ • పడిపోయిన సగటు రేటు

•పెరిగిన నోబిడ్‌లు

టంగుటూరు, ఆగస్టు 30 : పొగాకు మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్ అయ్యారు. వేలం చివరి దశలో ధరలను తగ్గించారు. దీంతో రైతులు నష్టపోతున్నారు. అధికారిక పొగాకు కొనుగోళ్ల సమయంలో ధరలు ఆశాజనకంగానే లభించాయి. అదనపు పంట కొనుగోళ్ల ప్రారంభమైన తర్వాత నుంచి వ్యాపారులు మాయాజాలం ప్రదర్శిస్తున్నారు. ఒకట్రెండు బేళ్లకు కొంత మేర ధర ఇస్తున్నా మిగిలిన వాటికి దిగ్గోస్తున్నారు. ఈసీజన్‌లో అధికారిక పంట కొనుగోళ్ల సమయంలో పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.366 వరకూ వెళ్లింది. అది ఇప్పుడు రూ.358కి పడిపోయింది. కనిష్ఠ ధరల్లో ఎలాంటి పెరుగుదల లేదు. నెల నుంచి నిలకడగా కిలోకు రూ.205 లభించింది. అది కూడా ఇప్పుడు 195కు పడిపోయింది. ఆ ప్రభావం సరాసరి ధరపై కూడా పడి కిలో రూ.325కు తగ్గింది. టంగుటూరు వేలం కేంద్రంలో తిరస్కరణ బేళ్లు (నోబిడ్లు) కూడా అధికంగానే ఉంటున్నాయి. ఇటీవల వరకూ నామమాత్రంగా ఉన్న నోబిడ్ల సంఖ్య ఇప్పుడు దాదాపు వంద వరకూ చేరింది.

వచ్చే సీజన్‌లో సాగుపై రైతుల పునరాలోచన

ఈ సీజన్ ప్రారంభంలో లభించిన పొగాకు ధరలను చూసి వచ్చే సీజన్ మార్కెట్ కూడా ఇలాగే ఉంటుందన్న నమ్మకంతో రైతులు అధిక మొత్తం చెల్లించి భూములు కౌలుకు, బ్యారన్లు లీజుకు తీసుకున్నారు. ఇప్పుడు వారంతా పునరాలోచనలో పడ్డారు. ఈసారి పొరుగు దేశాల్లో సైతం పొగాకు సాగు బాగానే ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈపరిస్థితుల్లో అధిక మొత్తంలో పొగాకు వేస్తే నష్టపోతామని రైతులు భావిస్తున్నారు. కౌలుకు తీసుకున్న భూముల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు మేలని కొందరు ఆలోచిస్తున్నారు.

పచ్చదనాన్ని పెంచుదాం..

పర్యావరణాన్ని రక్షిద్దాం..

వనమహోత్సవంలో మంత్రి స్వామి

పంగులూరివారిపాలెంలో ప్రారంభం

జరుగుమల్లి (కొండపి), ఆగస్టు 30 : పచ్చదనాన్ని పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. మానవ జాతి మనుగడకు చెట్లు తప్పనిసరన్నారు. మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా చేపట్టాలని ఆయన సూచించారు. వనమహోత్సవంలో భాగంగా మండలంలోని పంగులూరివారిపాలెంలో మంత్రి శుక్రవారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో అప్పటి సీఎం జగన్ అనేక చెట్లను నరికేసి తన విపరీత ధోరణిని చాటుకున్నాడని విమర్శించారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఏపీగా మార్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకున్నదన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్రబాబు, ఎంపీపీ బెల్లం నిర్మల, మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, నాయకులు పంగులూరి గోవిందయ్య, ఎంపీడీవో జలజాక్షి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో నాగరాజు, ఎస్సై పున్నారావు పాల్గొన్నారు.

టంగుటూరులో..

టంగుటూరు : జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారమని మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన వనమహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. సర్పంచ్ మద్దిరాల మమత మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కా బతకాలని, అందుకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయ్‌కుమార్, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి తోకల భారతి, జనసేన మండల అధ్యక్షుడు కందుకూరి రాంబాబు, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ మక్కెన కోటేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సుభాషిణి పాల్గొన్నారు.

పొన్నలూరులో..

పొన్నలూరు (కొండపి) : పొన్నలూరులోని మండల కార్యాలయాల ఆవరణలో వనమహోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మొక్కలు నాటారు. మానవ మనుగడకు చెట్లు ఆధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కల్పన, మండల అధికారులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిపూడిలో..

మర్రిపూడి : వన మహోత్సవంలో భాగంగా మర్రిపూడిలోని జడ్పీస్కూల్‌లో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ వెంకటేశ్వర్లు శుక్రవారం మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చేరెడ్డి నరసారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు తుళ్లూరి నరసింహారావు, ఏపీవో రాంబాబు, ఎన్ఆర్ఈజీఎస్ క్షేత్ర సహాయకుడు మోహన్‌రావు, స్కూల్ హెచ్ఎం రెబ్బ వెంకటేశ్వర్లు, స్కూల్ కమిటీ చైర్మన్ ఉప్పు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.


టంగుటూరులో మొక్కలు నాటుతున్న టీడీపీ నాయకులు, అధికారులు

గురుకుల పాఠశాలలో..

కొండపి : కొండపిలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో శుక్రవారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ కొండపి పట్టణ అధ్యక్షుడు బూదవాటి సోమయ్య మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ అరుణ, ఏపీవో మహాలక్ష్మి, నాయకులు దేపూరి సుబ్బారావు, కందిమళ్ల రమేష్, యనమద్ది వెంకటేశ్వర్లు, మునగల జాన్, ఎన్ఆర్ఈజీఎస్ క్షేత్ర సహాయకుడు దేపూరి మస్తాన్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ ట్రాక్టర్ ప్రారంభం

జరుగుమల్లి (కొండపి), ఆగస్టు 30 : జరుగుమల్లి గ్రామ పంచాయతీలో చెత్త సేకరణకు మున్నంగి రొయ్యల ఫ్యాక్టరీ ఉచితంగా ఇచ్చిన ట్రాక్టర్‌ను మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, జరుగుమల్లి గ్రామ టీడీపీ నాయకుడు దగ్గుమాటి సుబ్బారెడ్డి, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, నాయకులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, కొమ్మాలపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొండపి ప్రాంతంలో ఓ మోస్తరు వర్షం

కొండపి, ఆగస్టు 30 : కొండపి ప్రాంతంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకూ జల్లులు పడ్డాయి. పొగాకు నారుమడులు పెట్టిన వారు తేలికపాటి వర్షంతో ఊరట చెందారు. ఎక్కువ మంది పొగాకు నారుమడులు సిద్ధం చేశారు. కాగా నువ్వు పంట వేసిన వారిలో అత్యధికులు బెట్ట వాతావరణం కారణంగా ఇప్పటికే దున్నేశారు. దున్నకుండా ఉంచుకున్న రైతులు ప్రస్తుతం కోశారు. వారంతా వర్షం అధికంగా కురిస్తే నువ్వులు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

టంగుటూరు, ఆగస్టు 30 : టంగుటూరు తహసీల్దార్‌గా అంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను పలువురు అధికారులు, వీఆర్ఏలు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వీఆర్ఏల సంఘ నాయకుడు వివేకానంద పలు సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి హామీ ఇచ్చారు.


తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

సచివాలయం తనిఖీ

కొండపి, ఆగస్టు 30 : మండలంలోని పెరిదేపి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం తహసీల్దార్ పి.మురళి తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. పెండింగ్ అర్జీల గురించి ఆరా తీశారు. సకాలంలో సచివాలయానికి హాజరు కావాలని, విధుల్లో ఉంటే ఎక్కడ ఉన్నది వివరాలు అందుబాటులో ఉంచాలని ఈసందర్భంగా సిబ్బందికి సూచించారు.


రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ మురళి

సంక్రాంతి నుంచి పక్కా గృహాలు మంజూరు

మహిళలకు మంత్రి హామీ

జరుగుమల్లి (కొండపి), ఆగస్టు 30 : సంక్రాంతి నుంచి రాష్ట్రంలో కొత్త పక్కా గృహాలు మంజూరు చేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఒక్కో గృహానికి రూ.4లక్షలను ప్రభుత్వం ఇస్తుందన్నారు. మండలంలోని పంగులూరువారిపాలెంలో శుక్రవారం నిర్వహించిన వనమహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఆయన వద్దకు వచ్చి తమకు స్థలాలు ఉన్నాయని, పక్కా గృహాలు మంజూరు చేస్తే కట్టుకుంటామని కోరారు. దీనిపై స్పందించిన ఆయన ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ పక్కా గృహం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామం నుంచి పొలాలకు వెళ్లే కొన్ని రోడ్లకు నిధులు మంజూరు చేసి గ్రావెల్ రోడ్లుగా మార్చాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా పలువురు ఆధార్ అప్డేషన్ సమస్యగా ఉందని, మండలంలో మూడు కేంద్రాలు ఉన్నా పనిచేయడం లేదని స్వామికి వివరించారు. దానిపై ఎంపీడీవో జలజాక్షిని మంత్రి వివరణ కోరగా.. ఆధార్ అప్డేట్ చేసే కంప్యూటర్‌లు, ఇతర పరికరాలు పనిచేయడం లేదని వివరించారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఇదే పరిస్థితి ఉన్నట్లుందని.. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం జరుగుమల్లిలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన ఓ వృద్ధ మహిళ తన స్థలాన్ని రెండు నెలల క్రితం చుట్టుపక్కల ఉన్న బంధువులు ఆక్రమించుకున్నారని మంత్రికి ఫిర్యాదు చేశారు. సమస్యను పరిష్కరించాలని అక్కడే ఉన్న ఎస్సై పున్నారావుకు మంత్రి సూచించారు.


పక్కా గృహాలు మంజూరు చేయాలని మంత్రి స్వామిని కోరుతున్న మహిళలు

అంతర్‌జిల్లా బైకు దొంగల అరెస్ట్

28 వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

కనిగిరి ఆగస్టు 30: బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రామరాజు తెలిపారు. వారినుంచి రూ.18 లక్షల విలువైన 28 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కనిగిరి ప్రాంతంలో పలుచోట్ల బైకులు చోరీకి గురవుతుండటంతో ఎస్ఐ త్యాగరాజు నేతృత్వంలో విచారణ కోసం ప్రత్యేకంగా సిబ్బంది నియమించినట్టు చెప్పారు. గతనెల 15న కనిగిరి మండలం చాకిరాల గ్రామానికి చెందిన మల్లెల కొండారెడ్డి, వినుకొండకు చెందిన పసుపర్తి లక్ష్మీనారాయణ కనిగిరి ప్రభుత్వాసుపత్రి వద్ద రోడ్డు పక్కన ఉన్న బైకును దొంగిలించి మద్దిపాడు మీదుగా వెళ్తున్నారు. అక్కడి పోలీసులు వారినిఆపి బైకు లైసెన్స్, కాగితాలను అడగటంతో తటపటాయించారు. అనుమానం వచ్చి అదుపులోకి తీసుకుని విచారించగా బైకు కనిగిరి ప్రాంతానికి చెందినదిగా గుర్తించారు. దీంతో మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్శి జైలుకు తరలించి సమాచారాన్ని కనిగిరి పోలీసులకు ఇచ్చారు. దర్శి సబ్‌జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న మల్లెల కొండారెడ్డి, లక్ష్మీనారాయణలను జైలునుంచి పీటీ వారెంట్‌పై కస్టడీలోకి తీసుకుని కనిగిరి పోలీసులు విచారించారు. ఈ విచారణలో గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని పలుచోట్ల బైకు దొంగతనాలకు పాల్పడినట్లు నేరం రుజువైంది. కేసు నమోదు చేసి జైలుకు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ ఖాజావలి, ఎస్ఐ త్యాగరాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ రామరాజు

జైలులో స్నేహంతో బైకులు దొంగిలిస్తూ..

కనిగిరి మండలం చాకిరాలకు చెందిన మల్లెల కొండారెడ్డి గుంటూరులో ఉంటూ పలు దొంగతనాలకు పాల్పడ్డాడు. గత ఏడాది హనుమంతునిపాడు మండలంలోని అడ్డరోడ్డు వద్ద ఓ బ్రాందీషాపులో నకిలీ కరెన్సీ నోటు మార్పు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో కొండారెడ్డికి దర్శి సబ్ జైలు రిమాండ్‌కు తరలించారు. అదే జైలులో చిల్లర దొంగతనాల కేసులో జైలులో ఉన్న గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతానికి చెందిన పసుపర్తి లక్ష్మీనారాయణతో పరిచయం ఏర్పడింది. చింతం నాగభూషణం, శ్రీను, చెంచయ్య అని పేర్లు మార్చుకుని లక్ష్మీనారాయణ పలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతుండగా పోలీసులు పట్టుకుని దర్శి జైలుకు తరలించారు.


నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బైకులను పరిశీలిస్తున్న డీఎస్పీ, సీఐ

ఒకరిపై 28 కేసులు, మరొకరిపై 7 కేసులు

నకిలీ కరెన్సీ నోటు కేసులో బెయిల్‌పై బయటికి వచ్చిన మల్లెల కొండారెడ్డిలో ఏ మాత్రం పరివర్తన రాకపోగా బైకులు దొంగించటంలో ఆరితేరాడు. గతంలో కూడా ఇతనిపై సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, నరసరావుపేట, వినుకొండ, కావలి, ఒంగోలు ప్రాంతాల్లో బైకులు దొంగిలించేవాడు. ఇతనిపై ఆయా ప్రాంతాల్లో 21 కేసులు నమోదయ్యాయి. లక్ష్మీనారాయణతో కలసి వివిధ ప్రాంతాల్లో జనసంచారం లేకుండా రోడ్ల వెంట ఉన్న బైకులను టార్గెట్ చేసి బైకులను దొంగిలించేవారు. లక్ష్మీనారాయణపై పలుచోట్ల ఏడు కేసులు నమోదయ్యాయి. బైకును దొంగిలించే క్రమంలో ప్రాంతం, సమయాన్ని బట్టి కొండారెడ్డి పథక రచన చేస్తే ఆపథకం ప్రకారం లక్ష్మీనారాయణ వాహనాన్ని తరలించేవాడు. ఎవరైనా కనిపెట్టి ఆపితే వెనుకాలే కొండారెడ్డి వచ్చి మందలించినట్లుగా లక్ష్మీనారాయణకు మైండ్‌సరిగా లేదన్నట్లు నటించి పలాయనం చిత్తగించేవారు. ఈక్రమంలో గత నెల 15న కనిగిరిలో బైకు దొంగిలించి మద్దిపాడు వద్ద పోలీసులకు చిక్కారు.

భారీ స్థాయిలో పట్టుబడ్డ బైకులు

ఇటీవల కనిగిరి ప్రాంతంలో బైకులు చోరీకి గురవుతున్నాయి. వీటిపై డీఎస్పీ రామరాజు ప్రత్యేక నిఘా పెట్టారు. ఎస్ఐ త్యాగరాజు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శోభన్‌బాబును ప్రత్యేక టీంగా ఏర్పాటుచేశారు. ఈక్రమంలో మద్దిపాడులో అరెస్ట్ అయ్యి దర్శి జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న మల్లెల కొండారెడ్డి, పసుపర్తి లక్ష్మీనారాయణలపై అనుమానం వచ్చింది.ఉన్నతాధికారుల అనుమతితో వా రిని జైలు నుంచి కస్టడీలోకి తీసుకుని కనిగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు.విచారణలో దొంగిలించిన బైకుల వివరాలు వెల్లడించారు. కొన్ని బైకులు చాకిరాల ప్రాంతంలోని టిడ్కో అపార్ట్‌మెంట్‌లో ఉన్నట్లు గుర్తించి పరిశీలించగా బయటపడ్డాయి. డీఎస్పీ ఆదేశాలతో సీఐ ఖాజావలి ఆధ్వర్యంలో ఎస్ఐ త్యాగరాజు సుమారు రూ.18లక్షలు విలువ గల్గిన 28 మోటర్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు డీఎస్పీ రామరాజు తెలిపారు. దొంగల నుంచి వివరాలు రాబట్టి, విచారణలో నేర్పుగా వ్యవహరించిన ఎస్ఐ త్యాగరాజు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శోభన్‌బాబును జిల్లా ఎస్పీ, డీఎస్పీ అభినందించారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం


వరలక్ష్మీ వ్రతంలో మహిళలు

టంగుటూరు, ఆగస్టు 30 : శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా మండలంలోని వల్లూరమ్మ దేవస్థానంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజారులు మంత్రోపదేశం చేస్తుండగా భక్తులంతా వారిని ఆచరించారు. టీడీపీ సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు, ఆయన సతీమణి విజయమ్మ, స్థానిక టీడీపీ నాయకుడు బొజ్జా శ్రీనివాసరావు పూజల్లో పాల్గొన్నారు. దేవస్థానం ఈవో రమేష్ పర్యవేక్షించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఉదయాన్నే వల్లూరమ్మను సందర్శించుకున్నారు.

క్లీన్ అండ్ గ్రీన్‌కు ఆహ్వానం

టంగుటూరు, ఆగస్టు 30 : ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టనున్న క్లీన్ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్ర కార్యక్రమానికి కొండపి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పలువురు అతిథులను ఆహ్వానించారు. టంగుటూరులో మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, ఒంగోలులో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యలను కలసి క్లీన్ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్ర కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. అతిథులను కలసి ఆహ్వానించిన వారిలో జనసేన పార్టీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్‌కుమార్, పార్టీ సింగరాయకొండ మండల అధ్యక్షుడు అయినాబత్తిన రాజేష్, టంగుటూరు మండల కార్యదర్శులు ఎ.నరేష్‌బాబు, జనగర రాజేష్ ఉన్నారు.


రామారావును ఆహ్వానిస్తున్న జనసేన పార్టీ నాయకులు

120 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

జరుగుమల్లి (కొండపి), ఆగస్టు 30 : జాతీయ నేత్ర పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని రెడ్డిపాలెం ఎంపీయూపీ స్కూల్‌లో 120 మంది విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కామేపల్లి పీహెచ్‌సీ ఆప్తమాలజిస్టు ఎం.ఎ.రాజకుమార్, హెచ్ఎం బి.వి.చలపతిరావు, ఉపాధ్యాయుడు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

బహిరంగ వేలం ప్రకటన

ఇందు మూలముగా అందరికీ తెలియజేయునది ఏమనగా, ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహము-1 సంతపేట ఒంగోలు, పాత వసతి గృహ భవనములను తొలగించి తీసుకొని వెళ్ళుటకుగాను బహిరంగ వేలం ద్వారా తేది: 11-09-2024 న విక్రయించబడును.

కావున ఆసక్తి గలవారు షరతులకు లోబడి తేది: 31-08-2024న రూ.2,000/-లు డి.డి.రూపంలో శ్రీయుత జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమం మరియు సాధికారత అధికారి వారి కార్యాలయము ప్రగతి భవనము, సాంఘిక సంక్షేమ శాఖ, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారి పేరున చెల్లించి 09-09-2024 సాయంత్రం గం.5.00ల లోపు మా కార్యాలయము నందు అందజేసి పేరు నమోదు చేయించుకొనవలసినదిగా ఇందుమూలముగా తెలియజేయడమైనది. మిగిలిన వివరముల కొరకు కార్యాలయ పనివేళల్లో సంప్రదించవలెను.

ఫోన్: 9849099044.

సం/- జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమం &
సాధికారత అధికారి వారి కార్యాలయము,
సాంఘిక సంక్షేమ శాఖ, ప్రకాశం జిల్లా, ఒంగోలు.

AJ ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

DISTANCE EDUCATION

■ గీతం డిగ్రీ కాలేజి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అఫిలియేటెడ్ స్టడీ సెంటర్ నందు B.A, BBA, B.Com, B.Lisc, MA(ALL), M.Com, MHRM, MSW కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఒంగోలు. సెల్: **98491 24970.**

AJO-200101

PLOT FOR SALE

■ ఒంగోలు కర్నూలు రోడ్‌లో పాల కేంద్రం దగ్గర దక్షిణ ముఖం, 42 గదుల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. వెంటనే సంప్రః **9491666047, 99485 48180.**

AJO-200123

WANTED

■ ఒంగోలు మంగమూరు రోడ్డులోని నారాయణ పబ్లిక్ స్కూలు నందు పని చేయుటకు Graduate Evening Study Teachers కావలెను. సంప్రః **6305766244**

AJO-300

WANTED

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k. Ph: 9160900024, 9640400073

AJH-16372

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

500 మంది చిన్నారులకు ఓపీ కార్డులు

కొండపి, ఆగస్టు 30 : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదై ఉన్న 500 మంది చిన్నారులకు ఒంగోలులోని 21 కార్పొరేట్ వైద్యశాలల్లో ఉచితంగా చికిత్స చేయించుకునేందుకు ఓపీలను సీడీపీవో మాధవీలత శుక్రవారం అందజేశారు. వీటికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సంస్థ సహకారం అందించింది. సంస్థ అధ్యక్షుడు ఎస్.ఎం. సుభాని, సూపర్‌వైజర్ విక్టోరియారాణి పాల్గొన్నారు.


ఓపీ కార్డులను అందజేస్తున్న సీడీపీవో మాధవీలత

గుర్తుతెలియని వాహనం ఢీకొని మోటర్ సైకిలిస్టు మృతి

ఒంగోలు(క్రైం)ఆగస్టు 30 : గుర్తు తెలియని వాహనం ఢీకొని మోటర్ సైకిలిస్టు మృతి చెందాడు. ఈ సంఘటన కొప్పోలు ఫ్లైఓవర్ వద్ద శుక్రవారం రాత్రి జరిగింది. మోటర్ సైకిల్‌పై వంశీ, పవన్‌కల్యాణ్‌లు కందుకూరు వెళుతూ నగర పరిధిలోని కొప్పోలు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కిందకు దిగారు. అదే వైపు వెళుతున్న గుర్తు తెలియిని వాహనం మోటర్ సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో మోటర్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న వంశీ అక్కడికక్కడే మృతిచెందగా, పవన్‌కల్యాణ్ గాయాల పాలయ్యాడు. మృతదేహంతోపాటు బాధితుడిని రిమ్స్‌కు తరలించారు. అయితే ప్రమాదం జరిగిన వెంటనే బైక్ కాలిపోవడం గమనార్హం. సంఘటన స్థలాన్ని తాలూకా సీఐ అజయ్ కుమార్ పరిశీలించారు. ప్రమాదానికి గురైనట్లు తెలిపారు.


కాలిపోతున్న బైక్





పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

● వనమహోత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ● మొక్కలు నాటి సంరక్షించాలని ప్రతిజ్ఞ చేసిన అధికారులు



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఆగస్టు 30 : పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక అటవీశాఖ ఆధ్వర్యంలో మండలంలోని కే.ఎస్.పల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అటవీశాఖ సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చెట్లు, వాటి ఆవశ్యకత గురించి వివరించాలన్నారు. స్థానిక నాయకులు, అటవీ శాఖ అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి చెట్లను సంరక్షించే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారి నరసింహారావు, ఎంఈవో కావడి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పాలుగుళ్ల ప్రతాప్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం : పర్యావరణంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని, ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి పెంచాలని ఎర్రగొండపాలెం పారెస్టు రేంజర్ నీలకంఠేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని కాశీకుంట ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో శుక్రవారం వనమహోత్సవంలో నర్సరీ ఏర్పాటు చేసి మొక్కలు నాటి వనమహోత్సవం ప్రారంభించారు. పర్యావరణం సమతుల్యం కావాలంటే మొక్కలు నాటి పెంచాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు ఈ రోజు మనమహోత్సవం కార్యక్రమంలో నర్సరీ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు చెప్పి ఇంటి ఆవరణలో మొక్కలు నాటించాలని విద్యార్థులను కోరారు. ఎర్రగొండపాలెం ప్రభుత్వ పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. కాశికుంట తాండ వద్ద ఏర్పాటు చేసిన నర్సరీలో 100 మొక్కలు నాటించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, కాశికుంట సర్పంచి మంత్రునాయక్, ఎన్‌సీసీ కో-ఆర్డినేటరు కాకర్ల సత్యనారాయణ, నాయకులు కంచర్ల సత్యనారాయణగౌడ్, తోట మహేష్, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, పాలడుగు వెంకటకోటయ్య, పారెస్టు సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : పచ్చని చెట్లతోనే మానవాళికి మనుగడ ఉంటుందని ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని దూపాడు గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వనమహోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవం మనుగడ ఉండాలంటే స్వచ్ఛమైన గాలి, నీరు అవసరమని వాటిని కాపాడుకోవడానికి మానవాళి ప్రయత్నించాలన్నారు. అవకాశం ఉన్న ప్రతి చోటా మొక్కలను నాటాలని ప్రతి మొక్కనూ కాపాడి, బతికించే బాధ్యత ప్రజలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనూష, డీఎల్‌డీవో సాయికుమార్, తహసీల్దారు శ్రీనివాస్, ఏపీవో సుజాత, ఏవో నీరజ, ఎంఈవోలు నాయక్, రాజశేఖరరెడ్డి, ప్రిన్సిపల్ మధురవాణి, పలువురు అధికారులు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



వై.పాలెంలో ప్రతిజ్ఞ చేస్తున్న అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు

కొమరోలు : ప్రతిపౌరుడు తమ గ్రామాల్లో, పట్టణాల్లో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫారెస్టు డీఆర్వో ఆనందరావు అన్నారు. మండలంలోని తాటిచర్ల మోటులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బోసేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఇంటికి, ప్రతి గ్రామంలోనూ, ప్రతి పట్టణంలోనూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. మండలంలోని రాజుపాలెం కస్తురిబాగాంధీ విద్యాయంలో ఎంపీడీవో నరసయ్య ఏపీవో మహాలక్ష్మీ, ప్రిన్సిపల్ మందారోజ్ సులోచన, కార్యదర్శి తిరుమలరెడ్డి, నాయకులు గోడి ఓబుల్ రెడ్డి మొక్కలు నాటారు.

కంభం : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని కందులాపురం సర్పంచ్ రజని తెలిపారు. స్థానిక జిల్లాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అటవీశాఖ నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్‌ఎంసీ ఛైర్మన్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణ బాధ్యతలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


తర్లుపాడు : పచ్చని చెట్లతోనే ప్రగతికి మెట్లు అని తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సుబ్రహ్మణ్యం అన్నారు. పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి పచ్చని చెట్లతోనే ప్రగతికి మెట్లు అని నినాదాలు చేశారు. పలువురు టీడీపీ నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. ప్రతిఒక్కరూ ఒక మొక్కను పెంచి పోషించాలని సుబ్రహ్మణ్యం విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండలంలోని జగన్నాథపురం, కలుజువ్వలపాడు, గొల్లపల్లి, తాడివారి పల్లెల్లో వన మహోత్సవ కార్యక్రమాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది మొక్కలు నాటారు. నాగెళ్లముడుపు రోడ్డు నుంచి గొల్లపల్లె వరకు 2 కి.మీ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్నట్లు ఏపీవో చిన్నకొండయ్య తెలిపారు. మరికొన్ని గ్రామాల్లో, పాఠశాలల ఆవరణలలో కూడా మొక్కలు నాటి పెంచేందుకు అనుమతులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈసీ పెద్దన్న, ఎన్‌ఆర్‌ఈజెఎస్ సిబ్బంది, పలువురు టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





మొక్కనాటుతున్న ఎరిక్షన్‌బాబు, తర్లుపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

షట్టర్‌కు మరమ్మతులు చేయాలని సూచన



ఎస్కేప్ చానల్‌ను పరిశీలిస్తున్న ఎరిక్షన్‌బాబు

త్రిపురాంతకం, ఆగస్టు 30: సాగర్ కాలువపై విశ్వనాథపురం లాకుల వద్ద 101 ఎస్కేప్ చానల్ వద్ద షట్టర్ పాడైపోయి వృథాగా పోతున్న సాగర్ జలాలను ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు శుక్రవారం పరిశీలించారు. ఎన్‌ఎస్‌పీ డీఈఈ విజయలక్ష్మి, ఏఈఈ శివన్నారాయణ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్నేళ్లుగా షట్టర్ తుప్పుపడుతూ వచ్చిందన్నారు. కొంతమేర విరిగిపోవడంతో నీరు భారీగా ఎస్కేప్ చానల్‌లోకి ప్రవహిస్తోందని అధికారులు తెలిపారు. దీంతో జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. అనంతరం ఎన్నెస్పీ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడిన ఎరిక్షన్‌బాబు సమస్యను వివరించారు. త్వరితగతిన షట్టర్‌కు మరమ్మతులు చేసి నీటివృథాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు.

హైవోల్టేజ్‌తో గృహోపకరణాలు దగ్ధం

కంభం, ఆగస్టు 30 : మండలంలోని యర్రబాలెం గ్రామంలో హైవోల్టేజ్‌తో పలు గృహాలలోని విద్యుత్ మీటర్లతోపాటు లక్షల విలువైన టీవీలు, ఫ్రిజ్‌లు, బల్బులు, ఫ్యాన్లు, తదితర గృహోపకరణాలు దగ్ధం అయ్యాయి. దీంతో విద్యుత్ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ నెలలో రెండుసార్లు హైవోల్టేజ్ కారణంగా గృహోపకరణాలన్నీ కాలిపోయినట్లు తెలిపారు. విద్యుత్ అధికారుల మెయింటెనెన్స్ సరిగా లేకపోవడం వలనే వరుసగా రెండుసార్లు ఘటనలు జరిగినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నష్టాన్ని విద్యుత్ శాఖ అధికారులే భరించాలని, కాలిపోయిన గృహోపకరణాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరెంటు బిల్లులు సమయానికి కట్టించుకుంటారని విద్యుత్‌తీగల మెయింటెనెన్స్‌కు సమయానికి రారా అని ప్రశ్నించారు. ఈ విషయంపై విద్యుత్ ఏఈ నరసయ్యను వివరణ కోరగా ఇన్సులేటర్ కాలిపోవడంతో ఆ గ్రామంలో రెండుసార్లు హైవోల్టేజ్ సరఫరా అయినట్లు, ఇప్పటివరకు 30 మీటర్లకు పైగా కాలిపోవడంతో తమ సిబ్బంది వెళ్లి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కాలిపోయిన మీటర్ల స్థానంలో ఉచితంగా కొత్తమీటర్లు బిగిస్తున్నామన్నారు.

సాగర్ కాలువలో వ్యక్తి గల్లంతు



ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

త్రిపురాంతకం, ఆగస్టు 30: సాగర్ కాలువలో వ్యక్తి గల్లంతైన ఘటన మండల కేంద్రం సమీపంలోని వంతెన వద్ద శుక్రవారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఒరిస్సాకు చెందిన నలుగురు వ్యక్తులు స్థానికంగా ఒక మేస్త్రీ వద్ద పనులు నిర్వహిస్తున్నారు. కాగా స్నానం చేసేందుకు వచ్చిన నలుగురిలో ముగ్గురు కాలువలో దిగి స్నానం చేస్తున్నారు. వీరిలో కృష్ణ అనే వ్యక్తి బయటనే ఒడ్డున కూర్చున్నాడు. అదే సమయంలో కృష్ణ కాలుజారి కాలువలో పడ్డాడు. గమనించిన మిగిలిన వారు స్థానికుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టినా కృష్ణ ఆచూకి కనిపించలేదు. సమాచారం అందుకున్న ఎస్సై శివబసవరాజు, పోలీసులు కాలువ వద్ద పరిశీలించారు. గాలింపు కొనసాగుతోంది.

కోరం లేక మున్సిపల్ సమావేశం వాయిదా



సమావేశానికి హాజరైన నలుగురు కౌన్సిలర్లు

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 30: మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మరోమారు వాయిదా పడింది. కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ ప్రకటించారు. గత నెలలో సమావేశం కూడా వైసీపీ కౌన్సిలర్లు ఎవరూ హాజరుకాలేదు. శుక్రవారం జరిగిన సమావేశంలో 33వ వార్డు టీడీపీ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య, 1వ వార్డు వైసీపీ కౌన్సిలర్ మారంరెడ్డి పుష్పలత, 25వ వార్డు వైసీపీ కౌన్సిలర్ చంద్రశేఖర్, 31వ వార్డు వైసీపీ కౌన్సిలర్ షేక్ నాసర్‌వలి, కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి మాత్రమే హాజరయ్యారు. సాయంత్రం 4గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం 5.30గంటలు దాటిన కౌన్సిలర్లు ఎవరూ రాకపోవడంతో వాయిదా వేశారు. కొద్ది రోజులుగా ఛైర్మన్ పీఠంపై వైసీపీలో వివాదం కొనసాగుతుంది. దీంతో కావాలనే కౌన్సిల్ సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు గైర్హాజరవుతున్నారు. సమస్యలు ప్రస్తావించకుండా కౌన్సిలర్లు మున్సిపల్ సమావేశాలకు గైర్హాజరు కావడంపై పట్టణ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో విపరీతమైన దోమలతో వైరల్ జ్వరాలు వ్యాపించాయి. ప్రజలందరూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. పట్టణం లో పారిశుధ్య పనులు వ్యవస్థసరిగా లేదు. దీంతో ప్రజా సమస్యలు ప్రస్తావించి వాటిని తీర్చేందుకు కౌన్సిలర్లు కృషి చేయాల్సింది పోయి సమావేశాలకు గైర్హాజరుకావడంపై ప్రజానికం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలి

గిద్దలూరు టౌన్, ఆగస్టు 30 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి విద్యార్థికి రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని క్రిష్ణంశెట్టిపల్లె గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూశారు. ఎంతమంది విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నది, మధ్యాహ్న భోజనం వినియోగించుకునేది వంటి అంశాలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాలకు ఎటువంటి సహకారం కావాలన్నా తనను అడగాలన్నారు. విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా ఫోన్‌లో తెలుపువచ్చని విద్యార్థులతో ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల ఆవరణ నుంచి విద్యుత్ సప్లై లైన్ వెలుతుండడం వలన ఇబ్బందికరంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి ఉపాధ్యాయులు తీసుకొచ్చారు. ఎమ్మెల్యే స్పందించి పాఠశాల బయటకు విద్యుత్ లైన్లను మార్చాలని విద్యుత్‌శాఖ ఏఈని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో జింకా వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం మంజురేఖ, స్కూల్ కమిటీ ఛైర్మన్ కమ్మసాని వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

ఉపసర్పంచ్ ఫిర్యాదుపై అధికారుల స్పందన



రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

కంభం, ఆగస్టు 30 : కంభం మండలం హజరత్‌గూడెం పంచాయతీలో జరిగిన పలు పనులు, నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదు మేరకు మార్కాపురం డివిజనల్ పంచాయతీ అధికారిణి భాగ్యవతి శుక్రవారం విచారించారు. హెచ్.గూడెం ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె విచారణ చేపట్టారు. హెచ్‌గూడెం సర్పంచ్ మహబూబ్‌పీరా నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఉపసర్పంచ్ ఆరోపించారు. పలు సీసీ రోడ్లు, వేరే పంచాయతీలో పనులు చేశారన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా పలువురు నూతన గృహాలు నిర్మించుకునేందుకు పంచాయతీ కార్యాలయానికి వెళితే ప్లాన్ అప్రూవల్‌కు అధిక మొత్తంతో డబ్బులు వసూలు చేశారన్నారు. మురుగు కాలువలు బాగు చేయకుండా, బ్లీచింగ్ చల్లకుండానే బిల్లులు చేసుకున్నారన్నారు. అవసరం లేనిచోట రోడ్లు వేశారని, ఇరిగేషన్ కాలువకు ఇరువైపులా గోడలు నిర్మించడం, ఇలా పంచాయతీ పరిధిలో పనులు చేశారన్నారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విచారణపై డీఎల్‌పీవో భాగ్యవతి స్పందిస్తూ, రికార్డులు పరిశీలించామన్నారు. నివేదికను జిల్లా ఉన్నతాధి కారులకు అందజేస్తామన్నారు. ఆమె వెంట ఈవోఆర్‌డీ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి జోష్యులు, సర్పంచ్ మహబూబ్‌పీరా, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మంచి ఆశయాలతో విద్యార్థులు ముందుకు సాగాలి



మాట్లాడుతున్న కందుల నారాయణరెడ్డి

పొదిలి, ఆగస్టు 30 : మంచి ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగిన పుడే విద్యార్థులు గమ్యాన్ని చేరుతారని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సాయిబాలాజీ కళ్యాణ మండపంలో జరిగిన వీరిశెట్టి కళశాలలో ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డారు. గొప్ప వ్యక్తులు మంచి ఆశయాల కోసం జీవిస్తారని దుర్బరులు ఆశలకోసం జీవిస్తారన్నారు. అలా కాకుండా మంచి లక్ష్యంకోసం జీవించాలన్నారు. కనుక విద్యార్థులు కృషి, పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కాపురం జనసేనపార్టీ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పట్టణాధ్యక్షుడు మీగడ ఓబులరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనీల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రెజరీ అధికారులు వైఖరి మార్చుకోవాలి

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 30: ఆర్టీసీ కార్మికుల బిల్లుల విషయంలో ట్రెజరీ అధికారులు వైఖరి మార్చుకోవాలని ఎన్‌ఎంయూఏ నాయకులు అన్నారు. ఎన్‌ఎంయూఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ట్రెజరీ అధికారులు చేస్తున్న నిరంకుశ వైఖరికి నిరసనగా స్థానిక ఆర్టీసీ డిపో ఎదురు శుక్రవారం నిరసన తెలిపి గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎంయూఏ డిపో కార్యదర్శి కె.కాశయ్య మాట్లాడుతూ.. నైట్ అలవెన్స్ మెడికల్ రియంబర్స్‌మెంట్, డీఏ అరియర్స్, ఇంక్రిమెంట్ బిల్లులు, రిటైర్‌మెంట్ అలవెన్స్‌లు ఇలా ప్రతి విషయంలోనూ ట్రెజరీ అధికారులు లంచాలు అడుగుతూ కావాలని బిల్లులు ఆపుతున్నారని విమర్శిం చారు. ఇటువంటి నిర్లక్ష్య వైఖరిని ట్రెజరీవారు మానుకోకపోతే ఆర్టీసీ ఉద్యోగులు పెద్దఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్‌ఎంయూఏ నాయకులు శీను, టి.మల్లికార్జునరావు, పి.నాగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, మూర్తయ్య, సలీమ్, సుభాని, సుబ్బారెడ్డి, రవికుమార్, హుస్సేన్, రామిరెడ్డి, వెంకటేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

పీఎం జన్మన్‌తో గిరిజనుల అభివృద్ధి

నోడల్ అధికారి జగన్నాథరావు



మాట్లాడుతున్న జగన్నాథరావు

పెద్దదోర్నాల, ఆగస్టు 30: ప్రధానమంత్రి జన్మన్ అమలుతో గిరిజనుల సమగ్ర అభివృద్ధి జరుగుతుందని మండల నోడల్ అధికారి జగన్నాథరావు అన్నారు. మండలంలోని చిలకచెర్ల, బందంబావి చెంచుగూడెంలో పీఎం జన్మన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో నాసర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నోడల్ అధికారి మాట్లాడుతూ పీఎం జన్మన్ ద్వారా 11 రకాల పథకాలు అమలులోకి వస్తాయన్నారు. అందరికీ పక్కాగృహాలు, ఇంటింటికీ నీటికొళాయి, గ్రామాలకు ప్రధాన రహదారుల నిర్మాణం, పౌష్టికాహారం అందజేత నాణ్యమైన విద్య, వైద్యం, జీవనోపాధులు కల్పన చేపడతామన్నారు.

నేత్రదాన పక్షోత్సవాలు



నేత్రదానంపై ప్రసంగిస్తున్న మోహన్‌రెడ్డి

గిద్దలూరు, ఆగస్టు 30 : పట్టణంలోని రాజు పారామెడికల్ కళాశాలలో 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ జీకే.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరణాంతరం తమ నేత్రాలను దానం చేస్తే అంధత్వంతో బాధపడుతున్న వారికి కంటి చూపును ప్రసాదించవచ్చని పేర్కొన్నారు. మరణించిన 4 గంటల లోపు నేత్రదానం చేయాలని పేర్కొన్నారు. కంటిలోని నల్లగుడ్డుకు దెబ్బలు తగలడం, రసాయనిక పదార్థాలు కంటిలో పడడం, పోషకాహార లోపాల వలన కంటివ్యాధులు వస్తాయని పేర్కొన్నారు. పక్షోత్సవాల సందర్భంగా తమ ఆసుపత్రిలో సెప్టెంబరు నెల మొత్తం బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 96 మంది విద్యార్థులతో నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజు, లెక్చరర్లు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేసుకోవాలి

కంభం, ఆగస్టు 30 : మండలంలోని రైతులు సెప్టెంబరు 15 లోగా ఈ-పంట నమోదు చేసుకోవాలని ఏవో స్వరూప తెలిపారు. శుక్రవారం ఆమె రావిపాడు గ్రామంలో పంటనమోదు కార్యక్రమానికి గ్రామ వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో కలిసి వెళ్లి పరిశీలించారు. ప్రధానంగా మొక్కజొన్న, కంది, మిరప, పొగాకు, వరినాట్లు వేసినట్లు పేర్కొన్నారు. రైతులందరూ సెప్టెంబరు 15లోగా ఈ-పంట నమోదు చేసుకోవాలన్నారు.

మార్కాపురం రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం సాగు చేస్తున్న రైతులు కచ్చితంగా పండిస్తున్న పంట ఈ-క్రాప్ చేయించుకోవాలని వ్యవసాయాధికారులు తెలిపారు. రైతులు వర్షాభావంతో పంటలు నష్టపోయితే ఈ-క్రాప్ నమోదు చేసుకుంటే ప్రభుత్వం అందిస్తున్న సాయం పొందుతారన్నారు. మార్కాపురం మండలంలో మొత్తం 7010 ఎకరాలలో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. శుక్రవారం నాటికి 4525 ఎకరాల ఈ-క్రాప్ నమోదు చేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

పశువైద్యునికి సన్మానం

గిద్దలూరు, ఆగస్టు 30 : గిద్దలూరు మార్కెట్‌యార్డులో ఉన్న ఆవులకు ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ చికిత్సలు అందిస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌ను బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కోతకు వెళుతుండగా బీజేపీ నాయకులు అడ్డుకుని అధికారుల సహకారంతో ఆవులను గిద్దలూరు మార్కెట్‌యార్డు ఆవరణలో ఉంచారు. వాటిని నిత్యం డాక్టర్ శ్రావణ్ పరీక్షించి ప్రత్యేకంగా వైద్యం అందించారని పేర్కొంటూ సంజీవరాయునిపేట వెటర్నరీ ఆసుపత్రికి వెళ్లి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ రూరల్, మండల అధ్యక్షులు కె.తిరుపాల్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బీవీ.రామాంజనేయులు, పట్టణశాఖ అధ్యక్షులు ఎ.ఉదయ్‌శంకర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అటవీశాఖ పర్యావరణ రుసుం పెంపు

పెద్దదోర్నాల, ఆగస్టు 30: అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యావరణ రుసుమును పెంచినట్లు దోర్నాల రేంజి అధికారి విశ్వేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికంగా గణపతి దేవాలయం, కొర్రప్రోలు వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నల్లమల అటవీ ప్రాంతంలో ప్రయాణించే వాహనదారుల నుంచి పర్యావరణ రుసుము వసూలు చేస్తున్నారు. ఇప్పటి వరకు చిన్న వాహనాలకు రూ.50, భారీ వాహనాలకు రూ.100లు వసూలు చేస్తున్నారు. సెప్టెంబరు 1వ తేదీ నుండి రూ.70, భారీ వాహనాలకు రూ.130లు వసూలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

యూపీఎస్‌ను వ్యతిరేకిస్తూ నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

పొదిలి, ఆగస్టు 30 : యూపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బాలవెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న పాతపెన్షన్ విధానాన్ని అమలుజేయాలన్నారు. గత ప్రభుత్వం సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా సీపీఎస్ స్థానంలో జీపీఎస్ విధానం తీసుకొచ్చిందన్నారు. అయితే జీపీఎస్ విధానాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. జీపీఎస్‌కు మరో రూపంగా ఉన్న యూపీఎస్‌ను కేంద్ర క్యాబినెట్ ఆగస్టు 22న ఆమోదించిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయలకు లాభంలేని యూపీఎస్‌ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల కంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం




సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

త్రిపురాంతకం, ఆగస్టు 30: మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జి.రిబకమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు, పలువురు సర్పంచులు మాత్రమే హాజరు కావడంతో సమావేశం వెలవెలబోయింది. దీంతో హాజరైన అధికారులు వారి శాఖల ప్రగతి నివేదికలను చదివి, ప్రజలకు అందించే పథకాలపై వివరించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అందించే రాయితీలను, పశుసంవర్ధకశాఖలో అందించే గోకుళం షెడ్లు, వైద్యశాఖ ఆధ్వర్యంలో అందించే చికిత్సలు, ఐసీడీఎస్‌లో పంపిణీ చేసే పోషకాలను అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఎంసీడీవో వరప్రసాద్, డీటీ భ్రమరాంబ, ఎంఈవో రాజశేఖరరెడ్డి, ఈవోపీఆర్‌డీ మురళీ, విద్యుత్ శాఖ ఏఈఈ సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణ భగవానుని ఊరేగింపు

మార్కాపురం రూరల్, ఆగస్టు 30: మండలంలో దరిమడుగు గ్రామంలో శ్రీకృష్ణ భగవానుని ఊరేగింపు శుక్రవారం గ్రామస్థులు వైభవంగా నిర్వహించారు. త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో ఈనెల 26నుంచి 30 వరకు కృష్ణ భగవానుని విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణుడి ఊరేగింపు కార్యక్రమంలో మహిళలు, యువకులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని జై కృష్ణ, జైజై కృష్ణ నినాదాలతో ఊరేగింపు వైభవంగా నిర్వహించారు.

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన ఆంజనేయ స్వామి విగ్రహం

ముండ్లమూరు, ఆగస్టు 30: మండలంలోని మారెళ్ళ గ్రామంలో శుక్రవారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. అలాగే, కోదండరామ స్వామి ఆలయ కలశ ప్రతిష్ఠ కూడా జరిగింది. గ్రామంలో ఒకే రోజు రెండు కార్యక్రమాలు జరగడంతో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. మారెళ్ళతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అలాగే, మండలంలోని ఉమామహేశ్వర అగ్రహారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోదండరామస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోదండ రామస్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. గ్రామస్థులతోపాటు వివిధప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలకు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

వర్షంతో పంటలకు జీవం

దొనకొండ, ఆగస్టు 30: మండలంలో గురువారం రాత్రి కురిసిన ఓమోస్తరు వర్షం పంటలకు జీవం పోసింది. ఇటీవల వర్షాలు లేక సాగుచేసిన పంటలు వాడుముఖం పడుతుండటంతో వరుణదేవుడి కరుణ కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం కురిసిన వర్షం పంటలకు కొద్దిమేర ప్రాణం పోసిందని రైతులు పేర్కొన్నారు.

'ముండ్లమూరు'లో మోస్తరు వర్షం

ముండ్లమూరు, ఆగస్టు 30: మండలంలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ఓమోస్తరు వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలుగ్రామాల్లో ఎండుముఖం పట్టిన పైర్లు జీవం పోసుకున్నాయి.

క్రికెట్ కిట్లు పంపిణీ

దర్శి, ఆగస్టు 30: ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, టీడీపీ జిల్లా నాయకుడు మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో సమకూర్చిన క్రికెట్ కిట్లను స్థానిక నాయకులు శుక్రవారం క్రీడాకారులకు పంపిణీ చేశారు. నగర పంచాయతీ వైస్‌చైర్మన్ తలారి కోటయ్య, కౌన్సిలర్ వీసీరెడ్డి తదితరులు 35 కిట్లు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ త్రినాద్, టీడీపీ నాయకులు అంబటి గోవిందరెడ్డి, గుర్రం బాలకృష్ణ, బొగ్గవరపు సుబ్బారావు, కర్నాటి శ్రీనివాసరావు, కోటా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ మరమ్మతు పనులు

పామూరు, ఆగస్టు 30: పట్టణంలో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్వరమే చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక కందుకూరు రోడ్డులో పంచాయతీ నీటి పైప్‌లైన్ మరమ్మతులకు గురయింది దాంతో నీటి సరఫరాలేక ఆవీధి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకొన్న పంచాయతీ నీటి సరఫరా కాంట్రాక్టర్ మెంటా నరసింహారావు యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ మరమ్మతు పనులు చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకలు నీరుకట్టు నాయబ్‌రసూల్, మండ్ల రమణయ్య, చాంద్‌బాషా, మీనిగ రామయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలి

కనిగిరి ఆగస్టు 30: విద్యార్థులు కష్టపడి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఎంఎస్‌ఎం కళాశాల కరస్పాండెంట్ ఏలూరి సుబ్బారావు అన్నారు. కళాశాల ఆవరణలో శుక్రవారం డిగ్రీ ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో క్రమశిక్షణతో నడుచుకోవాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.రాజ్‌వర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసేవారికి గుర్తింపు



కృష్ణమోహన్ దంపతులను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

పామూరు, ఆగస్టు 30: వృత్తిపట్ల అంకిత భావంతో పనిచేసిన వారికి ప్రజల నుంచి తగిన గుర్తింపు లభిస్తుందని టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి అన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురం జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పీవీ కృష్ణమోహన్ శనివారం ఉద్యోగవిరమణ చేయనున్నారు. ఈసందర్భంగా శుక్రవారం పాఠశాలలో హెచ్‌ఎం సయ్యద్ ఈసాక్ అధ్యక్షతన ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బొల్లా నరసింహారావు, రెక్కల అనిత, నారాయణస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ఎం.మాధవప్రసాద్, మాజీ జడ్పీటీసీ ఎం.హుసేన్‌రావు, సర్పంచ్ మన్నేపల్లి విజయ్‌శేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ బట్టరుశెట్టి శ్రీనివాసులు, కె.రామిరెడ్డి, పువ్వాడి రామారావు, జిలాని డోలా శేషు, పామూరు, వెలిగండ్ల, కంభం ఎంఈవోలు కరుణకుమారి, డి.రామిరెడ్డి, మాల్యాద్రి, రిటైర్డ్ ఎంఈవోలు ఎన్.తులసీరామయ్య, ఎం.నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

- మొక్కలు నాటి సంరక్షించాలి
- నేతల వెల్లడి



దర్శి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న మాజీ ఎమ్మెల్యే పాపారావు, శ్రావణ్‌కుమార్ తదితరులు

దర్శి, ఆగస్టు 30: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈసందర్భంగా పాపారావు మాట్లాడుతూ భావితరాల కోసం పచ్చదనాన్ని పెంపొందించేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ఖాళీ ప్రదేశాల్లో మొక్కలునాటి పెంచాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్, నగర పంచాయతీ కమిషనర్ వై.మహేశ్వరరావు, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ టీడీపీ నాయకులు దారం సుబ్బారావు, గోపు యర్రయ్య నందు రామయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

ముండ్లమూరులో.. ముండ్లమూరు, ఆగస్టు 30: పర్యావరణాన్ని పరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో ఆర్.జనార్దన్ అన్నారు. శుక్రవారం వనం మనం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో జనార్దన్, ఏపీవో కె.నాగరాజు, ఏపీఎం టి.హనుమంతరావు, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ మొక్కలు నాటారు. మండలంలోని పెదఉల్లగల్లులో పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జనార్దన్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లెలమూడి చౌదరి, ఫీల్డ్ అసిస్టెంట్ వలి, తదిత రులు పాల్గొన్నారు.



సీఎస్‌పురం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న అధికారులు, నాయకులు

అటవీ సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

కనిగిరి ఆగస్టు 30: అటవీ సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక అటవీరేంజ్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంటి పరిసరాలు, ఖాళీ ప్రదేశాలు, కొండ దిగువల్లో, కొండల్లో చెట్లను నాటాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పీటీసీ కస్తూరి రెడ్డి, ఎఫ్ఆర్‌వో రామిరెడ్డి, ఫారెస్ట్ అధికారులు తులసీరావు, సిబ్బంది, టీడీపీ నాయకులు వీవీఆర్ మనోహరరావు, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నంబుల వెంకటేశ్వర్లుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



కనిగిరి: అటవీ రేంజ్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

పామూరు, ఆగస్టు 30: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యవరణాన్ని పరిరక్షించాలని టీడీపీ నాయకుడు యారవ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని పడమట కట్టకిందపల్లి గ్రామంలో వనం - మనం కింద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీడీ రాజారావు, ఏపీవో మాల్యాద్రి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు గట్ల కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురంలో ర్యాలీ

సీఎస్‌పురం(పామూరు) ఆగస్టు 30: మానవుని మనుగడ మొక్కలపైనే ఆధారపడి ఉందని ఎంపీడీవో రామచంద్రరావు అన్నారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సీఎస్‌పురం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడం మనందరి బాధ్యత అంటూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుందరరామయ్య, ఏపీవో వాక్యవతి, టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ శ్రీరామ్‌పద్మావతి, జగన్నాధం లక్ష్మి, ఎస్‌సీ మాలకొండయ్య, ఎం.శ్రీనివాసులు, ఎంఈవో ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పెంపొందించాలి

పీసీపల్లి, ఆగస్టు 30: పచ్చదనాన్ని పెంపొందించేందుకే ప్రభుత్వం వనం మనం కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని పెంపొందించుకోవచ్చునని చెప్పారు.

కార్యక్రమంలో ఎంఈవో ఆర్.శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ మల్లేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్, టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్‌జిల్లా బైకు దొంగల అరెస్ట్

- 28 వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



బైకులను పరిశీలిస్తున్న డీఎస్పీ,సీఐ



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రామరాజు

కనిగిరి ఆగస్టు 30: బైక దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రామరాజు తెలిపారు. వారినుంచి రూ.18 లక్షల విలువైన 28 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కనిగిరి ప్రాంతంలో పలుచోట్ల బైకులు చోరీకి గురవుతుండటంతో ఎస్ఐ త్యాగరాజు నేతృత్వంలో ప్రత్యేకంగా సిబ్బంది నియమించినట్టు చెప్పారు. ఈక్రమంలో గతనెల 15న కనిగిరి మండలం చాకిరాల గ్రామానికి చెందిన మల్లెల కొండారెడ్డి, వినుకొండకు చెందిన పసుపర్తి లక్ష్మీనారాయణ కనిగిరి ప్రభుత్వాసుపత్రి వద్ద రోడ్డు పక్కన ఉన్న బైకును దొంగిలించి మద్దిపాడు మీదుగా వెళ్తున్నారు. అక్కడి పోలీసులు వారినిఆపి బైకు లైసెన్స్ కాగితాలను అడగటంతో తటపటాయించారు. వారికి అనుమానం వచ్చి అదుపులోకి తీసుకుని విచారించగా బైకు కనిగిరి ప్రాంతానికి చెందినదిగా గుర్తించారు. దీంతో మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్శి జైలుకు తరలించి సమాచారాన్ని కనిగిరి పోలీసులకు ఇచ్చారు. దర్శి సబ్‌జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న మల్లెల కొండారెడ్డి, లక్ష్మీనారాయణలను జైలునుంచి పీటీ వారెంట్‌పై కస్టడీలోకి తీసుకుని కనిగిరి పోలీసులు విచారించారు. ఈ విచారణలో గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని పలుచోట్ల బైకు దొంగతనాలకు పాల్పడినట్లు నేరం రుజువైంది. కేసు నమోదు చేసి జైలుకు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ ఖాజావలి, ఎస్ఐ త్యాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

జైలులో స్నేహంతో బైకులు దొంగిలిస్తూ..

కనిగిరి మండలం చాకిరాలకు చెందిన మల్లెల కొండారెడ్డి గుంటూరులో ఉంటూ పలు దొంగతనాలకు పాల్పడ్డాడు. గత ఏడాది హనుమంతునిపాడు మండలంలోని అడ్డరోడ్డు వద్ద ఓ బ్రాందీషాపులో నకిలీ కరెన్సీ నోటు మార్పు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో మల్లెల కొండారెడ్డిని దర్శి సబ్ జైలు రిమాండ్‌కు తరలించారు. అదే జైలులో చిల్లర దొంగతనాల కేసులో జైలులో ఉన్న గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతా నికి చెందిన పసుపర్తి లక్ష్మీనారాయణతో పరిచయం ఏర్పడింది. చింతం నాగభూషణం, శ్రీను, చెంచయ్య అని పేర్లు మార్చుకుని లక్ష్మీనారాయణ పలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతుండగా పోలీసులు పట్టుకుని దర్శి జైలుకు తరలించారు.

ఒకరిపై 28 కేసులు, మరొకరిపై 7 కేసులు

నకిలీ కరెన్సీ నోటు కేసులో బెయిల్‌పై బయటికి వచ్చిన మల్లెల కొండారెడ్డిలో ఏమాత్రం పరివర్తన రాకపోగా బైకులు దొంగలించటంలో ఆరితేరాడు. గతంలో ఇతను సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, నరసరావుపేట, వినుకొండ, కావలి, ఒంగోలు ప్రాంతాల్లో బైకులు దొంగిలించాడు. ఇతనిపై ఆయా ప్రాంతాల్లో 21 కేసులు నమోదయ్యాయి. లక్ష్మీనారాయణతో కలసి వివిధ ప్రాంతాల్లో జనసంచారం లేకుండా రోడ్ల వెంట ఉన్న బైకులను టార్గెట్ చేసి బైకులను దొంగిలించేవారు. లక్ష్మీనారాయణపై పలుచోట్ల ఏడు కేసులు నమోదయ్యాయి. బైకును దొంగిలించే క్రమంలో ప్రాంతం, సమయాన్ని బట్టి కొండారెడ్డి పథక రచన చేస్తే లక్ష్మీనారాయణ వాహనాన్ని తరలించేవాడు. ఎవరైన కనిపెట్టి ఆపితే వెనుకాలే కొండారెడ్డి వచ్చి మందలించినట్లుగా లక్ష్మీనారాయణకు మైండ్‌సరిగా లేదన్నట్లు నటించి పలాయనం చిత్తగించేవారు. ఈక్రమంలో గతనెల 15న కనిగిరిలో బైకు దొంగిలించి మద్దిపాడు వద్ద పోలీసులకు చిక్కారు.

భారీగా పట్టుబడ్డ బైకులు

ఇటీవల కనిగిరి ప్రాంతంలో బైకులు చోరీకి గురవుతున్నాయి. వీటిపై డీఎస్పీ రామరాజు ప్రత్యేక నిఘా పెట్టారు. ఎస్ఐ త్యాగరాజు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శోభన్‌బాబును ప్రత్యేక టీంగా ఏర్పాటు చేశారు. ఈక్రమంలో మద్దిపాడులో అరెస్టయి దర్శి జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న మల్లెల కొండారెడ్డి, పసుపర్తి లక్ష్మీనారాయణలపై అనుమానం వచ్చింది. ఉన్నతాధికారుల అనుమతితో వారిని జైలునుంచి కస్టడీలోకి తీసుకుని కనిగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. ఈవిచారణలో దొంగిలించిన బైకుల వివరాలు వెల్లడించారు. కొన్ని బైకులు చాకిరాల ప్రాంతంలోని టిడ్కో అపార్ట్‌మెంట్‌లో ఉన్నట్లు గుర్తించి పరిశీలించగా బయటపడ్డాయి. డీఎస్పీ ఆదేశాలతో సీఐ ఖాజావలి ఆధ్వర్యంలో ఎస్ఐ త్యాగరాజు సుమారు రూ.18లక్షలు విలువ గల్గిన 28 మోటర్ బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు డీఎస్పీ రామరాజు తెలిపారు. దొంగల నుంచి వివరాలు రాబట్టి, విచారణలో నేర్పుగా వ్యవహరించిన ఎస్ఐ త్యాగరాజు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శోభన్‌బాబును జిల్లా ఎస్పీ, డీఎస్పీ అభినందించారు.





అధ్వానంగా రహదారి

- సిమెంట్ రోడ్డు వేయాలంటూ పలుమార్లు విన్నవించిన ప్రజలు
- పట్టించుకోని గత వైసీపీ ప్రభుత్వం
- 'కూటమి'పైనే ఆశలు



వర్షానికి బురదమయమైన ఆరోగ్యకేంద్రానికి వెళ్లే రహదారి

దొనకొండ, ఆగస్టు 30: దొనకొండలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళ్లే రహదారి కొద్దిపాటి వర్షానికే బురదమయమవుతుంది. ఈ మట్టిరోడ్డులో వర్షం కురిసిన ప్రతిసారి కొద్దిరోజుల వరకు అడుగుతీసి అడుగు వేసేందుకు, వాహనాలపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు, ఆరోగ్యసిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిమెంట్ రోడ్డు వేయాలంటూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నోసార్లు ప్రజలు విన్నవించుకున్నారు. పట్టించుకున్న నాథుడే లేకపోవటంతో ఇబ్బందులు పడుతూనే రాకపోకలు సాగిస్తున్నారు. బురదలో పలువురు జారిపడి గాయాలపాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలు ఈ ఆరోగ్యకేంద్రానికి వస్తుంటారు.

అలాగే, ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బంది, బాదాపురం, రామిరెడ్డిపల్లి, పోలేపల్లి తదితర గ్రామాలకు చెందిన ప్రజలు ఈరహదారిపైనే దొనకొండకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం కురుస్తున్న కొద్దిపాటి వర్షానికే రహదారి బురదమయమై అధ్వానంగా మారటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంలోనైనా సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టి తమ ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎల్‌ఐసీ కార్యాలయం ఎదుట ఏజెంట్ల నిరసన

కనిగిరి ఆగస్టు 30: బీమా రంగంలో ఎఫ్‌డీఐని ఆపాలని ఎల్‌ఐసీ జోనల్ కమిటీ నాయకుడు సీఎం కొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎల్‌ఐసీ శాటిలైట్ కార్యాలయం ఎదుట ఎల్‌ఐసీ ఏజెంట్లు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ఆదాయపన్ను నుంచి ఎల్‌ఐసీని మినహాయించాలని డిమాండ్ చేశారు. బీమా రంగంలో కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దీనివల్ల పాలసీదారులకు కొంత ఇబ్బంది కలుగుతుందన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బ్రాంచ్ మేనేజర్ సుబ్బయ్యకు అందజేశారు. కార్యక్రమంలో పి.మహేష్ వీకే రావు, కె.అనూక్‌బాబు, రాయళ్ళ సుబ్బరాయుడు, మీనిగ మధుసూదనరావు, కైపు వెంకటేశ్వరరెడ్డి, ఎం.చెంచిరెడ్డి, కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనాథ మహిళకు దహన సంస్కారాలు

తాళ్లూరు, ఆగస్టు 30: తాళ్లూరు గ్రామానికి 25 ఏళ్ల క్రితం వచ్చి కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో ఉంటూ మృతి చెందిన అనాథ వృద్ధ మహిళ కోట కృష్ణకుమారికి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం దహన సంస్కారాలు నిర్వహించారు. 1999లో ఆమె శ్రీసర్వస్వతీ విద్యానికేతన్‌లో ఉపాధ్యాయురాలిగా చేరింది. పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన ఆమెకు ఎవరూ లేకపోవటంతో విద్యానికేతన్ నిర్వాహకుడు ఐవీ కృష్ణారెడ్డి తన స్కూల్‌లోనే ఉంచారు. దాదాపు 15 ఏళ్ల పాటు ఆవృద్ధ మహిళను ఆయనే సంరక్షించారు. ఆతర్వాత స్కూల్ మూసివేయటంతో పదేళ్లుగా గ్రామంలో నివాసముంటూ శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ పంచన చేరింది. అనారోగ్యంతో గురువారం రాత్రి ఆమె మృతి చెందింది. మృతురాలి తరుపున ఎవరూ లేకపోవటంతో వీఆర్‌వో నాగలక్ష్మి పోలీసులకు తెలియజేశారు. ఆర్యవైశ్యసంఘం నాయకులు చందోలు ఆంజనేయులు, చందోలు రామారావు ఆధ్వర్యంలో ఆమెకు దహనసంస్కారాలు జరిపారు.

పైప్‌లైన్ మరమ్మతు పనుల పరిశీలన

సీఎస్‌పురం(పామూరు), ఆగస్టు 30: సీఎస్‌పురం మండలం కోవిలంపాడు గ్రామ పంచాయతీలో జరుగుతున్న పైప్‌లైన్ మరమ్మతు పనులను శుక్రవారం ఇరిగేషన్ ఏఈ రమేష్ పరిశీలించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు చేస్తుండగా పంచాయతీ పైప్‌లైన్ పగిలిపోయింది. దీంతో నీటి కష్టాలు ఏర్పడ్డాయని సర్పంచ్ పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేశారు. ఈక్రమంలో మిట్టపాలెం, కోవిలంపాడు గ్రామాల్లో జరుగుతున్న పనులను ఏఈ పరిశీలించారు.

బహిరంగ వేలం ప్రకటన

ఇందు మూలముగా అందరికీ తెలియజేయునది ఏమనగా, ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహము-1 సంతపేట ఒంగోలు, పాత వసతి గృహ భవనములను తొలగించి తీసుకొని వెళ్ళుటకుగాను బహిరంగ వేలం ద్వారా తేది: 11-09-2024 న విక్రయించబడును.

కావున ఆసక్తి గలవారు షరతులకు లోబడి తేది: 31-08-2024న రూ.2,000/-లు డి.డి.రూపంలో శ్రీయుత జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమం మరియు సాధికారత అధికారి వారి కార్యాలయము ప్రగతి భవనము, సాంఘిక సంక్షేమ శాఖ, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారి పేరున చెల్లించి 09-09-2024 సాయంత్రం గం.5.00ల లోపు మా కార్యాలయము నందు అందజేసి పేరు నమోదు చేయించుకొనవలసినదిగా ఇందుమూలముగా తెలియజేయడమైనది. మిగిలిన వివరముల కొరకు కార్యాలయ పనివేళల్లో సంప్రదించవలెను.

ఫోన్: 9849099044.

సం/- జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమం &
సాధికారత అధికారి వారి కార్యాలయము,
సాంఘిక సంక్షేమ శాఖ, ప్రకాశం జిల్లా, ఒంగోలు.

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

DISTANCE EDUCATION

n గీతం డిగ్రీ కాలేజి, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఆథరైజ్డ్ స్టడీ సెంటర్ నందు B.A, BBA, B.Com, B.Lisc, MA(ALL), M.Com, MHRM, MSW కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఒంగోలు. సెల్: **98491 24970.**

AJO-200101

PLOT FOR SALE

n ఒంగోలు కర్నూలు రోడ్‌లో పాల కేంద్రం దగ్గర దక్షిణ ముఖం, 42 గదుల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. వెంటనే సంప్ర॥ **9491666047, 99485 48180.**

AJO-200123

WANTED

n ఒంగోలు మంగమూరు రోడ్డులోని నారాయణ పబ్లిక్ స్కూలు నందు పని చేయుటకు Graduate Evening Study Teachers కావలెను. సంప్ర॥ **6305766244**

AJO-300

WANTED


n త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k. Ph: 9160900024, 9640400073

AJH-16372

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి







వనమహోత్సవంలో మొక్కలు నాటి నీరు పోస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పక్కన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టినా తదితరులు

అమ్మ పేరుతో.. చెట్టు పెంచండి





● ప్రమాణం చేయించిన విద్యార్థినిని సన్మానించిన చంద్రబాబు, పవన్

రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన వన మహోత్సవం ఉమ్మడి జిల్లాలో కోలాహలంగా జరిగింది. ప్రతి గ్రామంలోనూ ప్రజలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళగిరిలోని ఎకో పార్కులో ప్రారంభించారు. మొక్కలు నాటి స్థానిక ప్రజలతో మాట్లాడారు. మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలిలో మొక్కలు నాటారు. అదే విధంగా ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అసలు వన మహోత్సవ కార్యక్రమం సీఎం నరసరావుపేటలో ప్రారంభించాల్సి ఉంది. స్థానిక అధికారులు దానికి తగిన ఏర్పాట్లు చేశారు. అయితే శుక్రవారం వర్షం కారణంగా, అక్కడ కార్యక్రమాన్ని రద్దు చేసి, మంగళగిరిలో నిర్వహించడం గమనార్హం.

- మంగళగిరి ఎకో పార్కుపై సీఎం ప్రశంసల జల్లు
- మేం అడిగితే ఆ చెట్టును చూపించి.. మీ అమ్మపేరు చెప్పండి
- రాజధాని అమరావతిలో అద్భుతమైన గ్రీన్ సిటీగా రూపొందిస్తాం
- సాగర్- శ్రీశైలం మధ్య దేశంలోనే అతిపెద్ద పులుల శాంక్చురీ
- అట్టహాసంగా మంగళగిరి ఎకో పార్కులో వన మహోత్సవం
- ఒక చెట్టు పదిమంది కొడుకులతో సమానం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- మొక్క ప్రగతికి చిహ్నం: కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని






ప్రమాణం చేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని, కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, మంగళగిరి ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): 'మంగళగిరి ఎకో పార్కును చూస్తే ఎంతో ఆనందం కలిగింది. సుందరమైన అడవి.. పక్కనే ప్రతిష్ఠాత్మకమైన ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎయిమ్స్ భవనాలు.. మరో పక్కన బెటాలియన్.. ఇవన్నీ చూస్తే ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తోంది. అమరావతి నడిబొడ్డున ఇలాంటి అద్భుతమైన ఎకో పార్కు వుందంటే చాలా సంతోషంగా వుంది. నేను ఇంట్లో నుంచి బయటకు వస్తే మరో ప్రపంచానికి వచ్చినట్లుంది. ఈ వాతావరణం చూస్తే ఇక్కడే ఇల్లు కట్టుకోవాలనిపిస్తోంది. అంత సుందరంగా, కళ్లకు ఆకర్షణీయంగా ఈ పార్కు కనిపిస్తోంది.' అంటూ మంగళగిరి ఎకో పార్కుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. ఎకో పార్కులో ప్రస్తుతం రోజుకు 300 మంది వస్తున్నారని, రానున్న రోజుల్లో ఆ సంఖ్య 3000కు పెరగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భారీ వర్షాల కారణంగా నరసరావుపేట జేఎన్‌టీయూలో జరగాల్సిన కార్యక్రమాన్ని అప్పటికప్పుడు మంగళగిరిలోని ఎకో పార్కులో నిర్వహించారు. అప్పటికప్పుడు ఏర్పాటు కార్యక్రమం అయినప్పటికీ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా సాగింది. కార్యాక్రమానికి అర్ధగంట ముందే వచ్చిన రాష్ట్ర అటవీశాఖా మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎకో పార్కులో కలియదిరిగారు. తనను కలవడానికి ప్రయత్నించిన అభిమాను లు, ఉభయ పార్టీల కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. వారితో కలిసి తిరిగారు.

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు రావడంతో ఆయనతో కలిసి ఎకో పార్కును పరిశీలించారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ ఎమ్మెల్యే, అటవీశాఖ అధికారులు, మంగళగిరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సంప్రదాయానికి భిన్నంగా సీఎం, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో విద్యార్థులు వన మహోత్సవ ప్రమాణం చేయించారు. ప్రమాణం చేయించిన మంగళగిరి మున్సిపల్ హైస్కూలు చిన్నారిని ఆయన, పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తు వారిదే కాబట్టి వారి ద్వారా తాము ప్రమాణం చేశా మని ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సభలో నవ్వులు పూయించారు. మారిన ముఖ్యమంత్రిగా చమత్కారాలతో అందరినీ ఆహ్లాదపరుస్తూ విద్యా ర్థులకు కర్తవ్యాలు బోధించారు. ప్రజలకు తమ బాధ్యతలు గుర్తుచేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, వ్యవస్థల విధ్వంస వైఫల్యాలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు, ప్రధానంగా చిన్నారులకు మంచి భవిష్యత్తును హామీ ఇచ్చారు.



తల్లి రుణం తీర్చుకునేందుకు ఇదో అవకాశం

ఈ రోజు నుంచే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటండి.. ఆ మొక్కకు తల్లిపేరు పెట్టండి. మనకు జన్మనిచ్చిన తల్లి రుణం తీర్చుకునేందుకు ఇది ఒక మంచి అవకాశం. నేను పవన్ కల్యాణ్ మళ్లీ మీ దగ్గరకి వస్తాం. అప్పుడు మీరు నాటిన మొక్కను మాకు చూపించాలి. పేరు అడిగితే మీ అమ్మపేరు చెప్పాలని చంద్రబాబు వన మహోత్సవం సందర్భంగా చిన్నారుల వద్ద హామీ తీసుకున్నారు. గత ముఖ్యమంత్రిలాగా రాళ్ల మీద తన బొమ్మ వేసుకోబోమని ఎద్దేవా చేశారు. ఎవరు నాటిన మొక్కకు వారే తమ తల్లి పేరు పెట్టుకోవచ్చని చమత్కరించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ రెండేసి మొక్కలు నాటితే ఏడాదికి పది కోట్ల మొక్కలు అవుతాయన్నారు. తద్వారా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంకల్పించినట్లు 50 శాతం పచ్చదనాన్ని సాధించవచ్చన్నారు. ఆ కార్యక్రమాన్ని ఈ ఏడాది కోటి మొక్కలతో ప్రారంభిస్తున్నామన్నారు. తద్వారా ఏడాదికి 0.33 శాతం పచ్చదనం పెరుగుతుందని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో 32 కమ్యూనిటీ ఆధారిత ఎకోటూరిజం సెంటర్లు, 175 నియోజకవర్గాల్లో జపనీస్ టెక్నాలజీ, నరేగా డబ్బులు వినియోగించి నగర వనాలను నిర్మిస్తామన్నారు. తద్వారా పవన్ కల్యాణ్ చెప్పినట్లు 50 శాతం పచ్చదనం వస్తుందన్నారు. అదే అసలైన స్వర్ణాంధ్రప్రదేశ్ అన్నారు. పవన్ కల్యాణ్‌కు నిధుల కొరత లేదని, ఆయన చేతిలో నరేగా, అటవీ శాఖలు వున్నాయని, వాటి అనుసంధానంతో అడవుల పెంపకం ఎంతో సులువవుతుందన్నారు. ఇలాంటి మా కొత్త ఆలోచనలను కేంద్ర మంత్రి పెమ్మసాని సాకారం చేసే దిశగా కేంద్రంలో కృషి చేయాలన్నారు. నగర వనాల నిర్మాణాల్లో భాగమయ్యేందుకు ముందుకు వచ్చేవారి సహాయం తీసుకుంటా మన్నారు.

● పులులను చూడాలంటే పవన్ కల్యాణ్‌ను అడగాల్సిందే..

నాగార్జున సాగర్, శ్రీశైలం దగ్గర 5,300 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పులుల శాంక్చురి వస్తుందని చంద్రబాబు చెప్పారు. అక్కడ 80 పులులు వుంటాయని, అద్భుతమైన సఫారీని నిర్మిస్తామని ఆయన తెలిపారు. పులులను చూడాలంటే ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదని నాగార్జున సాగర్ వెళ్లి పవన్ కల్యాణ్‌ను తలుచుకుంటే చాలని చమత్కరించారు. రాష్ట్రంలో 13 వన్యప్రాణీ సంరక్షణ కేంద్రాలు, మూడు నేషనల్ పార్కులు, రెండు జూలాజికల్ పార్కులు వున్నాయని, ఒక టైగర్ పార్కు, ఒక ఏనుగుల శాంక్చురి వచ్చే అవకాశం వుందని చెప్పారు.

ఒక చెట్టు పది మంది కొడుకులతో సమానం: డిప్యూటీ సీఎం పవన్

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ అటవీ శాఖ మంత్రిగా తనకు ఈ కార్యక్రమం చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వరుణ దేవుడు కూడా తన శుభాశీస్సులు అందించారన్నారు. హరితాంధ్రప్రదేశ్ సాధించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం తన బాధ్యత అన్నారు. చెట్లు నరకడం తేలికే.. పెంచడం కష్టమన్నారు. గత ముఖ్యమంత్రి వందల చెట్లు నరికేశాడని, తాము అలా కాదన్నారు. ప్రతి దేవాలయం, మసీదు, చర్చి, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు పెంచు తామన్నారు. ఒక చెట్టు పది మంది కొడుకులతో సమానమని అరణ్యసూక్తం చెప్పిందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ చెట్టును పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. జపాన్‌కు చెందిన మియావకి పద్ధతిలో అనతి కాలంలోనే దట్టమైన అడవులు పెంచవచ్చని, ఆ పుస్తకాలను అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ విత్తనం నాటిన తరువాత అది ఎన్నో అవాం తరాలను అధిగమించి మొక్కై, మహా వృక్షమై ఎదుగుతుందన్నారు. అది ప్రగతికి చిహ్నమన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అనంతరామ్, కలెక్టర్ నాగలక్ష్మి, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, గుంటూరు జెడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, టీడీపీ నేత తమ్మిశెట్టి జానకీ, స్థానిక ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్





ఎడతెరిపిలేని వర్షం.. ఎండుతున్న పైర్లకు జీవం

- అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపిలేని వర్షం
- వేసవిని తలపించిన ఎండల నుంచి ఉపశమనం
- జిల్లాలో సగటున 16.2 మి.మీ వర్షపాతం నమోదు

బాపట్ల, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): గడచిన వారంరోజులుగా వేసవిని తలపించేలా కాస్తున్న ఎండలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశాయి. దిగువన ఉన్న పొలాలకు నీరందక నారుమళ్లు ఎండిపోయే పరిస్థితి. వీటన్నింటికి ఉపశమనం కలిగించేలా గత రెండురోజులుగా జిల్లాలో ఎడతె రిపిలేని వర్షంపడింది. శుక్రవారం ఉదయం వరకు జిల్లావ్యాప్తంగా 40.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, 16.2మి.మీ. సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా రేపల్లెలో 40.2మి.మీ, అత్యల్పంగా వేటపాలెంలో 4.6మి.మీ, కర్లపాలెంలో 35.8మి.మీ, పిట్టలవానిపాలెంలో 18.6మి.మీ, బాపట్లలో 22.8మి.మీ, వేమూరులో 26.2మి.మీ, మార్టూరులో 18.4మి.మీ నమోదైంది. గతంలో కురిసిన వర్షాలవల్ల ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నా దిగువన ఉన్న పొలాలకు నీరందక వాన రాక కోసం ఆశగాచూసిన అన్నదాతలకు ఈ వర్షాలు ఊపిరిపోశాయి. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో సకాలంలో వర్షాలు కురవక ఎండిపోయే స్థితిలో ఉన్న తరుణంలో ఎడతెరిపిలేని వానలు మొక్కజొన్న రైతుల్లో ఆనందాన్ని నింపాయి. ముఖ్యంగా శివారు ప్రాంతంలో ఉన్న చెరుకుపల్లి, నిజాంపట్నం మండలాల పరిధిలో నీరందక నారుమళ్లు ఎండిపోయే పరిస్థితి. దీనికితోడు కాలువల్లో పూడికతీత ఇంకా పూర్తికాకపోవడం కూడా అన్నదాతలకు శాపంగా మారింది. అల్పపీడన ప్రభావంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఆయా పైర్లకు జీవంపోశాయి. మరో రెండురోజులపాటు ఒక మోస్తరు వర్షాలు జిల్లావ్యాప్తంగా కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో రైతులు సంతోషం వ్యక్తంచే స్తున్నారు. నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లోని పొలాల్లో నిండుగా వర్షపునీరు నిలిచింది. దీంతో రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే 90శాతం భూములలో వరినాట్లు, వెదసాగు చేపట్టారు. ఇంకా 10శాతం భూముల్లోనూ వర్షంతో నాట్లుపడే అవకాశం ఉంది.

30,000 ఎకరాల సాగుకు ఉపయోగం

గత ఐదేళ్లలో వైసీపీ నిర్వాకంవల్ల ఎగువన ఉన్న జలాశయాలు నిండుకుండను తలపిస్తున్నా దిగువనున్న పొలాలకు సకాలంలో సాగునీరందక ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ఏ కాలువలోనూ పూడికతీత, మరమ్మతుల గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో ఎగువన వదిలిన నీరు దిగువకు ప్రవహించకపోవడంతో వర్షాలపైనే రైతులు ఆశ పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కాల్వల్లో పూడికతీత పనులు చేయిస్తున్నా ఆ పనులు పూర్తికావడానికి మరింత సమయంపట్టే అవకాశం ఉంది. లక్షల్లో అప్పులుచేసి సేద్యం మొదలుపెట్టిన రైతులకు.. ఈ వర్షం ఆశలు చిగురించేలా చేసింది. దిగువన ఉన్న దాదాపు 30,000 ఎకరాల సాగుకు ఈ వర్షాలు ఉపయోగపడనున్నాయి.

పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి....

జిల్లాలో ఇప్పటికే విషజ్వరాల వ్యాప్తి ఎక్కువగా ఉంది. ఎడతెరిపిలేని వర్షాల ధాటికి ఎక్కడికక్కడ నీళ్లు నిలబడి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. దీనికితోడు డ్రైనేజీల్లో వర్షపునీరు నిలబడి రోడ్డుపైకి చేరుతుండటంతో దుర్గంధం వ్యాప్తి చెందుతోంది. పారిశుధ్యం మెరుగుపై అధికారులు దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో విష జ్వరాలు మరింతగా ప్రబలి ప్రజలు ఆసుపత్రుల పాలయ్యే ప్రమాదం పొంచి ఉంది.

చెట్లను కాపాడితే పర్యావరణ పరిరక్షణ

- వనమహోత్సవంలో మొక్క నాటిన కలెక్టర్ జె.వెంకటమురళీ
- జిల్లాలో 20 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధం

బాపట్ల, ఆగస్టు 30: ప్రాణవాయువుని ఇచ్చే చెట్లను కాపాడితే భావితరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వనమహోత్సవం నిర్వహించారు. బాపట్ల మండలం సూర్యలంక రోడ్డులోని ముత్తాయపాలెం వనంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు, డీఆర్‌వో సి.హెచ్.సత్తిబాబు, ఆర్డీవో గంధం రవీందర్, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి నీరుపోశారు. అనంతరం ఔషధమొక్కలను కలెక్టర్ చేతులమీదగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ అటవీసంపద పెరిగితేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భూభాగంలో కనీసం 33 శాతం అటవీసంపద ఉండాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నప్పటికి అభివృద్ధి పేరుతో చెట్లను నరికివేయటం మంచిది కాదన్నారు. ప్రస్తుతం 20శాతం చెట్లు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క తప్పనిసరిగా నాటాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో 20 లక్షలమొక్కలు నాటతామని, నవంబరులో కార్తీకవన సమారాధన వరకు మొక్కలు నాటే ప్రక్రియ కొనసాగించాలని చెప్పారు. లక్ష్యం మేరకు రహదార్లు, కాల్వల వెంట ప్రభుత్వకార్యాలయాలు, ప్రభుత్వస్థలాలలో మొక్కలు నాటాలన్నారు. హైదరాబాద్‌లో 2వేల అడుగుల లోతుగా బోరువేసినా నీరందే పరిస్థితి లేదన్నారు. బెంగుళూరులో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితి ఇక్కడ రాకూడదన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ అధికారి బీవీ రమణరావు, డిప్యూటీ రేంజ్ అధికారి వై.బాలకృష్ణ, డీఆర్‌డీఏ పీడీ వై.పిచ్చిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి సి.హెచ్.సువార్త, సాంఘిక సంక్షేమశాఖ ఏడీ జె.రాజాదెబోరా, ఉద్యానవన శాఖాధికారి జెన్నెమ్మ, తహసీల్దార్ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బాపట్ల మండలం ముత్తాయపాలెంలోని వనంలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి, అధికారులు

జిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా శేషగిరిబాబు

బాపట్ల, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యక్రమాలను పర్యవేక్షించే నిమిత్తం బాపట్ల జిల్లాకు స్పెషల్ ఆఫీసర్‌గా ఐఏఎస్ అధికారి ఎం.వి. శేషగిరి బాబును నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. 2006 బ్యాచ్‌కు చెందిన శేషగిరిబాబు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ కార్యక్రమాలకు సంబంధించి జిల్లాలో పనితీరుపై ఆయన దృష్టి పెట్టి సూచనలు ఇవ్వనున్నారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ & కన్వీనర్ (బాలురు/ బాలికలు) స్టూవర్ట్‌పురం, బాపట్ల జిల్లా.

R.C.No.02/DCO/BPT/2024-2025 తేది. 30.08.2024

టెండరు ప్రకటన ప్రక్రియ

బాపట్ల జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకులలో హాస్టల్ (అరు) 2024-2025 సంవత్సరముకు అప్పు ప్రాతిపదికన 1. కూరగాయలు, 2. కోడిగుడ్లు, 3. పండ్లు, 4. బ్రాయిలర్ చికెన్, 5. పాలు పాల పదార్థాలు (ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే టెండర్లు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు). ఆసక్తి గల వ్యక్తులు ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థలు నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దరఖాస్తులను తేది 01.09.2024 నుండి 15.09.2024 వరకు సాయంత్రం 5గం.లోపు ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ & కన్వీనర్ (బాలురు / బాలికలు) స్టూవర్ట్‌పురం నందు అన్నీ పనిదినములలో రూ.1000/- చెల్లించి పొందవచ్చును. సీల్డు పొందవచ్చును. సీల్డు టెండర్లను సాయంత్రము 5గం.లలోపు సీల్డు టెండర్ల బాక్స్ నందు వేయవలెను. సదరు సీల్డు టెండర్లు కవర్లు శ్రీయుత జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు ఛైర్మన్ కొనుగోలు కమిటీ బాపట్ల వారి సమక్షములో వారి కార్యాలయములో తేది 18.09.2024 తెరవబడును. ఎటువంటి కారణము లేకుండా టెండర్లను రద్దు పరుచుటకు మరియు వాయిదా వేయుటకు శ్రీయుత జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు ఛైర్మన్ కొనుగోలు కమిటీ బాపట్ల వారికి అధికారము కలదు. పూర్తి వివరముల కొరకు సెల్ నెం: 8500295765 ద్వారా సంప్రదించగలరు.

సం/- జిల్లా సంయుక్త కలెక్టర్ బాపట్ల వారి ఆమోదముతో ప్రిన్సిపల్ & కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల, స్టూవర్ట్‌పురం, బాపట్ల జిల్లా.

బదిలీల గడువు సెప్టెంబరు 15 వరకు పొడిగింపు

ఊపిరిపీల్చుకున్న ప్రభుత్వ ఉద్యోగులు



ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 30: ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల గడువును సెప్టెంబరు 15వతేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరి పీయూష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 ప్రభుత్వ శాఖల్లో బదిలీలను చేపట్టేందుకు ఈనెల 15న ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించింది. ప్రస్తుతం బదిలీల ప్రక్రియపై ఇంకా కసరత్తు చేయాల్సి రావడంతో ప్రభుత్వం 15వతేదీ వరకు గడవును పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. సెప్టెంబరు 16 నుంచి ఎలాంటి బదిలీలు చేపట్టరాదని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

అంతర్‌జిల్లా బైకు దొంగల అరెస్ట్

28 వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



మాట్లాడుతున్న డీఎస్పీ రామరాజు

కనిగిరి ఆగస్టు 30: బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రామరాజు తెలిపారు. వారినుంచి రూ.18 లక్షల విలువైన 28 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కనిగిరి ప్రాంతంలో పలుచోట్ల బైకులు చోరీకి గురవుతుండటంతో ఎస్ఐ త్యాగరాజు నేతృత్వంలో ప్రత్యేకంగా సిబ్బంది నియమించినట్లు చెప్పారు. ఈక్రమంలో గతనెల 15న కనిగిరి మండలం చాకిరాల గ్రామానికి చెందిన మల్లెల కొండారెడ్డి, వినుకొండకు చెందిన పసుపర్తి లక్ష్మీనారాయణ కనిగిరి ప్రభుత్వాసుపత్రి వద్ద రోడ్డు పక్కన ఉన్న బైకును దొంగిలించి మద్దిపాడు మీదుగా వెళ్తున్నారు. అక్కడి పోలీసులు వారినిఆపి బైకు లైసెన్స్, కాగితాలను అడగటంతో తటపటాయించారు. వారికి అనుమానం వచ్చి అదుపులోకి తీసుకుని విచారించగా బైకు కనిగిరి ప్రాంతానికి చెందినదిగా గుర్తించారు. దీంతో మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్శి జైలుకు తరలించి సమాచారాన్ని కనిగిరి పోలీసులకు ఇచ్చారు. దర్శి సబ్‌జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న మల్లెల కొండారెడ్డి, లక్ష్మీనారాయణలను జైలునుంచి పీటీ వారెంట్‌పై కస్టడీలోకి తీసుకుని కనిగిరి పోలీసులు విచారించారు. ఈ విచారణలో గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని పలుచోట్ల బైకు దొంగతనాలకు పాల్పడినట్లు నేరం రుజువైంది. కేసు నమోదు చేసి జైలుకు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ ఖాజావలి, ఎస్ఐ త్యాగరాజు పాల్గొన్నారు.

జైలులో స్నేహంతో బైకులు దొంగిలిస్తూ..

కనిగిరి మండలం చాకిరాలకు చెందిన మల్లెల కొండారెడ్డి గుంటూరులో ఉంటూ పలు దొంగతనాలకు పాల్పడ్డాడు. గత ఏడాది హనుమంతునిపాడు మండలంలోని అడ్డరోడ్డు వద్ద ఓ బ్రాందిషాపులో నకిలీ కరెన్సీ నోటు మార్పు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో మల్లెల కొండారెడ్డికి దర్శి సబ్ జైలు రిమాండ్‌కు తరలించారు. అదే జైలులో చిల్లర దొంగతనాల కేసులో జైలులో ఉన్న గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతానికి చెందిన పసుపర్తి లక్ష్మీనారాయణతో పరిచయం ఏర్పడింది. చింతం నాగభూషణం, శ్రీను, చెంచయ్య అని పేర్లు మార్చుకుని లక్ష్మీనారాయణ పలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతుండగా పోలీసులు పట్టుకుని దర్శి జైలుకు తరలించారు.

ఒకరిపై 28 కేసులు, మరొకరిపై 7 కేసులు

నకిలీ కరెన్సీ నోటు కేసులో బెయిల్‌పై బయటికి వచ్చిన మల్లెల కొండారెడ్డిలో ఏ మాత్రం పరివర్తన రాకపోగా బైకులు దొంగించటంలో ఆరితేరాడు. గతంలో కూడా ఇతనిపై సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, నరసరావుపేట, వినుకొండ, కావలి, ఒంగోలు ప్రాంతాల్లో బైకులు దొంగిలించేవాడు. ఇతనిపై ఆయా ప్రాంతాల్లో 21 కేసులు నమోదయ్యాయి. లక్ష్మీనారా యణతో కలసి వివిధ ప్రాంతాల్లో జనసంచారం లేకుండా రోడ్ల వెంట ఉన్న బైకులను టార్గెట్ చేసి బైకులను దొంగిలించేవారు. లక్ష్మీనారాయణపై పలుచోట్ల ఏడు కేసులు నమోదయ్యాయి. బైకును దొంగిలించే క్రమంలో ప్రాంతం, సమయాన్ని బట్టి కొండారెడ్డి పథక రచన చేస్తే ఆపథకం ప్రకారం లక్ష్మీనారాయణ వాహనాన్ని తరలించేవాడు. ఎవరైన కనిపెట్టి ఆపితే వెనుకాలే కొండారెడ్డి వచ్చి మందలించినట్లుగా లక్ష్మీనారాయణకు మైండ్‌సరిగా లేదన్నట్లు నటించి పలాయనం చిత్తగించేవారు. ఈక్రమంలో గతనెల 15న కనిగిరిలో బైకు దొంగిలించి మద్దిపాడు వద్ద పోలీసులకు చిక్కారు.

భారీ స్థాయిలో పట్టుబడ్డ బైకులు



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బైకులను పరిశీలిస్తున్న డీఎస్పీ, సీఐ

ఇటీవల కనిగిరి ప్రాంతంలో బైకులు చోరీకి గురవుతున్నాయి. వీటిపై డీఎస్పీ రామరాజు ప్రత్యేక నిఘా పెట్టారు. ఎస్ఐ త్యాగరాజు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శోభన్‌బాబును ప్రత్యేక టీంగా ఏర్పాటుచేశారు. ఈక్రమంలో మద్దిపాడులో అరెస్టయి దర్శి జై లులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న మల్లెల కొండారెడ్డి, పసుపర్తి లక్ష్మీనారాయణలపై అనుమానం వచ్చింది.ఉన్నతాధికారుల అనుమతితో వా రిని జైలునుంచి కస్టడీలోకి తీసుకుని కనిగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు.విచారణలో దొంగిలించిన బైకుల వివరాలు వెల్లడించారు. కొన్ని బైకులు చాకిరాల ప్రాంతంలోని టిడ్కో అపార్ట్‌మెంట్ లో ఉన్నట్లు గుర్తించి పరిశీలించగా బయటపడ్డాయి. డీఎస్పీ ఆదేశాలతో సీఐ ఖాజావలి ఆధ్వర్యంలో ఎస్ఐ త్యాగరాజు సుమారు రూ.18లక్షలు విలువ గల్గిన 28 మోటర్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు డీఎస్పీ రామరాజు తెలిపారు. దొంగల నుంచి వివరాలు రాబట్టి, విచారణలో నేర్పుగా వ్యవహరించిన ఎస్ఐ త్యాగరాజు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శోభన్‌బాబును జిల్లా ఎస్పీ, డీఎస్పీ అభినందించారు.

సంక్రాంతి నుంచి పక్కా గృహాలు మంజూరు

మహిళలకు మంత్రి హామీ

జరుగుమల్లి (కొండపి), ఆగస్టు 30 : సంక్రాంతి నుంచి రాష్ట్రంలో కొత్త పక్కా గృహాలు మంజూరు చేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఒక్కో గృహానికి రూ.4లక్షలను ప్రభుత్వం ఇస్తుందన్నారు. మండలంలోని పంగులూరువారిపాలెంలో శుక్రవారం నిర్వహించిన వనమహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఆయన వద్దకు వచ్చి తమకు స్థలాలు ఉన్నాయని, పక్కా గృహాలు మంజూరు చేస్తే కట్టుకుంటామని కోరారు. దీనిపై స్పందించిన ఆయన ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ పక్కా గృహం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామం నుంచి పొలాలకు వెళ్లే కొన్ని రోడ్లకు నిధులు మంజూరు చేసి గ్రావెల్ రోడ్లుగా మార్చాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా పలువురు ఆధార్ అప్డేషన్ సమస్యగా ఉందని, మండలంలో మూడు కేంద్రాలు ఉన్నా పనిచేయడం లేదని స్వామికి వివరించారు. దానిపై ఎంపీడీవో జలజాక్షిని మంత్రి వివరణ కోరగా.. ఆధార్ అప్డేట్ చేసే కంప్యూటర్‌లు, ఇతర పరికరాలు పనిచేయడం లేదని వివరించారు.

రైతుకే పెత్తనం...!



- సాగునీటి సంఘాలకు ఎన్నికలు
- రాష్ట్ర మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్
- టీడీపీ హయాంలో పటిష్టంగా సంఘాలు
- నీటి యాజమాన్యం, వనరుల నిర్వహణలో భాగస్వామ్యం
- వైసీపీ వచ్చాక నిర్వీర్యం
- నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం
- కూటమి రాకతో తిరిగి సంఘాలపై దృష్టి
- మూడు నెలల్లో ఎన్నికలకు ఆదేశం

ఒంగోలు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సాగునీటి వినియోగదారుల సంఘాలకు తిరిగి గుర్తింపు లభించనుంది. వాటికి ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించింది. మూడు నెలల్లో వనరుల వారీగా ఉండే సాగునీటి వినియోగదారుల సంఘాల(డబ్ల్యూయూఏ)కు ఎన్నికలు నిర్వహించేలా చర్యలకు బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశం ఆదేశించింది. ఇందుకు సంబంధించి పదిరోజుల క్రితమే జలవనరుల శాఖ అధికారులకు సంకేతాలు ఉండటంతో మేజర్, మీడియం, మైనర్ సాగునీటి వ్యవస్థల వారీగా సంఘాల వివరాలను, వాటి పరిధిలో రైతుల జాబితాలను సిద్ధం చేసే పని చేపట్టారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సాగునీటి సంఘాలకు ప్రత్యేక గుర్తింపు ఉండేది. ఆయకట్టు రైతులతో కూడిన సంఘాలకు ఎన్నికల ద్వారా కమిటీలను ఎంపిక చేసి వాటి పరిధిలో సాగునీటి నియంత్రణ, ఆయా వనరుల అభివృద్ధి, నిర్వహణ చేపట్టారు.

> రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే తిరిగి సాగునీటి సంఘాలు తెర పైకి వచ్చాయి. అధికారం చేపట్టిన రెండు నెలలకే వాటికి జవసత్వాలు కల్పించే చర్యలను తాజా సర్కారు చేపట్టింది. ఏకంగా మూడు నెలలలోపు ఎన్నికలు నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తూ గత బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశం తీర్మానించింది. ఇదిలాఉండగా డబ్ల్యూయూఏలకు డీఈ స్థాయి, డీసీలకు ఈఈ స్థాయి, ప్రాజెక్టు కమిటీకి ఎస్ఈ స్థాయి అధికారులు ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ సంఘాలకు ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఐదేళ్లు కొనసాగే అవకాశం ఉంది. ఎన్నికల అనంతరం ఎంపికైన కమిటీలను కలెక్టర్ గుర్తించి ప్రకటిస్తారు. తాజాగా ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తిరిగి రైతుల పర్యవేక్షణ సాగునీటి వనరులపై సాగనుంది.

ఇరిగేషన్ ఎస్ఈ పరిధిలో..

ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఒంగోలు కేంద్రంగా ఉన్న జల వనరుల శాఖ ఎస్ఈ పరిధిలో మొత్తం 25 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 464 సాగునీటి సంఘాలతోపాటు రాళ్లపాడు ప్రాజెక్టు కమిటీ ఉంది. వాటి పరిధిలో సుమారు 5.87లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రధాన సాగునీటి వనరైన ఎన్ఎస్‌పీ పరిధిలో ఉమ్మడి జిల్లాలో దాదాపు 4.42లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా 145 సాగు నీటి సంఘాలు, 25 డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డీసీ)లు ఉన్నాయి. అలాగే రాళ్ళపాడు, మోపాడు రిజర్వాయర్లు, పీబీ ఆనకట్ట, వీఆర్‌కోట ఆనకట్ట, కంభం చెరువు వంటి మధ్యతరహా వనరుల పరిధిలో 47,640 ఎకరాల ఆయకట్టు ఉండగా 27 డబ్ల్యూయూఏలు ఉన్నాయి. ఇక మైనర్ ఇరిగేషన్ పరిధిలోని 952 చెరువుల పరిధిలో 1,35,000 ఎకరాల ఆయకట్టు ఉండగా 40 హెక్టార్ల విస్తీర్ణం కన్నా ఎక్కువ ఆయకట్టు ఉన్న వాటికి నీటి సంఘాలు ఉంటాయి. ఆ ప్రకారం 292 డబ్ల్యూయూఏలు ఉండగా వాటి పరిధిలో దాదాపు లక్షా 7వేల ఎకరాలకుపైగా ఆయకట్టు ఉంది. అలాగే రాళ్లపాడు ప్రాజెక్టు కమిటీ కూడా ఉంది.

గత ఐదేళ్లు తీవ్ర నిర్లక్ష్యం

టీడీపీ ప్రభుత్వ కాలంలో దాదాపు రూ.500 కోట్లకు పైగా నీరుచెట్టు పథకం కింద అలాగే ఇతర నిధుల ద్వారా పెద్దఎత్తున ఆయా కమిటీల పరిధిలో నీటి వనరుల అభివృద్ధి పనులు జరిగాయి. అలాగే సాగు నీటి నియంత్రణలోను ఇటు అధికారులకు, అటు రైతులకు వారధిగా సంఘాలు పనిచేశాయి. కాగా వైసీపీ ప్రభుత్వం వచ్చాక వాటిని నిర్వీర్యం చేసింది. ఐదేళ్లపాటు సాగునీటి సంఘాల కమిటీలకు కాలపరిమితంగా 2020 సెప్టెంబరుకు పూర్తయ్యింది. అప్పటి వైసీపీ ప్రభుత్వం వాటికి ఎన్నికలు నిర్వహించకుండా ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో ఉంచింది. నిధులు ఇవ్వకుండా నీటి వనరులను తీవ్ర నిర్లక్ష్యం చేసింది. కనీస మరమ్మతులు లేక అనేక వనరులు దెబ్బతినిపోయాయి. .

బాలినేని అక్రమాలను వెలికితీస్తాం

- సమగ్ర విచారణకు సీఎం సానుకూలత
- అవినీతికి సంబంధించి పలు కీలకపత్రాలు అందజేశా
- మాజీమంత్రి కోరిక మేరకే విచారణ
- జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్ స్పష్టం



మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 30: మాజీ మంత్రి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అవినీతి, అక్రమాలను వెలికితీసేందుకు సమగ్ర విచారణ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేసినట్లు జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ తెలిపారు. అందుకు సంబంధించి కొన్ని ఆధారాలను కూడా సీఎంకు అందజేసినట్లు తెలిపారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బాలినేని కూడా తనపై వచ్చిన ఆరోపణలపై 'మీరు అధికారంలో ఉన్నందున విచారణ చేసుకోవచ్చు' అని చెప్పిన విషయాన్ని రియాజ్ గుర్తుచేశారు. యరజర్ల వద్ద పేదలకు పట్టాలు ఇస్తామని చెప్పి రూ.40కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. 18 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని ఆయన వియ్యంకుడు భాస్కర్‌రెడ్డి విల్లాల ప్రాజెక్టుకు తరలించారని ఆరోపించారు. ఆ స్థలాన్ని మైన్స్‌కు కేటాయించారన్న విషయం తెలిసి కూడా ఇటువంటి దారుణానికి ఒడిగట్టడం దుర్మార్గంగా ఉందన్నారు. ఎన్నికల ముందు 25వేల మందికి పట్టాలు ఇస్తామని చెప్పి కొందరికే ఇచ్చారన్నారు. ఒంగోలులో భూకుంభకోణాల విషయంలో సిట్ వేసినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మంగమూరు రోడ్డులోని బ్రాహ్మణుల చెందిన స్థలాన్ని ఆక్రమించుకున్న విషయం బాలినేనికి తెలియకుండా ఉందా? అని ప్రశ్నించారు.

మీ పేర్లు రావడంతోనే సిట్ పక్కదారి

భూకుంభకోణం కోసం వేసిన సిట్‌లో బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి పేర్లు బయటకు రావడంతో అప్పటి సీఎం జగన్‌ని బతిమిలాడుకొని విచారణను తప్పుదారి పట్టించింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. నగరపాలక సంస్థలో శానిటరీ విభాగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పోస్టులు ఇవ్వాల్సి ఉండగా అందుకు భిన్నంగా వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు ఇచ్చారని ఆరోపించారు. అటువంటి వారికి నగర పాలక సంస్థ నుంచి నెలకు రూ.25 లక్షల మేర జీతాలు చెల్లిస్తున్నారన్నారు. పారిశుధ్య విభాగంలో ఎవరు పని చేస్తున్నారో విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. వీటన్నింటిపై విచారణ చేస్తానని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు.

మీ కోరికను త్వరలో నెరవేరుస్తాం

బాలినేని శ్రీనివాసరెడ్డి కోరికను త్వరలోనే నేరవేరుస్తామన్నారు. ఐదుసార్లు ఒంగోలు శాసనసభ్యుడుగా పనిచేసిన బాలినేని కోరిన మేరకే ఈ విచారణ జరుగుతుందన్నారు. ఆయన జనసేన పార్టీలో చేరుతున్నట్లు ఇంతవరకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఆయన ప్రజాధనం దుర్వినియోగం చేసినందున ప్రజాపక్షాన ఉండి పోరాడుతామని రియాజ్ స్పష్టం చేశారు. వచ్చేనెల 2న జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా 1న మెడికల్ క్యాంపు, చెట్లు నాటడం తదితర కార్యక్రమాలు చేపడతామన్నారు. 2న రక్తదాన శిబిరాలతోపాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రియాజ్ తెలిపారు.

జిల్లాపై అల్పపీడన ప్రభావం

- పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం.. చల్లబడిన వాతావరణం
- పైర్లకు జీవం, మరికొంత కురిస్తే సాగుకు ఉపయోగం



ఒంగోలులో కురుస్తున్న వర్షం

ఒంగోలు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాపై అల్పపీడన ప్రభావం కనిపించింది. పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. అంతేకాక శుక్రవారం పగటిపూట అంతా చిరు జల్లులు అత్యధిక ప్రాంతాల్లో పడుతూనే ఉన్నాయి. దీంతో ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడటంతో ప్రజానీకం సేదతీరారు. ఆదేసమయంలో నెలరోజులకుపైగా సరైన వర్షం లేక వాడుముఖం పట్టిన పైర్లకు తాజా జల్లులు కాస్తంత జీవం పోశాయి. ఈ ఏడాది వాతావరణం ప్రతికూలంగా ఉండటంతో వర్షాలు సరిపడా లేకపోవడమేకాక ఎండల తీవ్రత కూడా పెరిగింది. గతానికి భిన్నంగా ఆగస్టు రెండవ పక్షంలో కూడా వేసవిని తలపించే రీతిలో ఎండలు మండిపోయాయి. సాధారణం కన్నా ఐదారు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగి గరిష్ఠం 38 డిగ్రీల మేర అధిక ప్రాంతాల్లో నమోదయ్యాయి. అంతేకాక తీవ్ర ఉక్కపోత వాతావరణంతో ప్రజానీకం ఉక్కిరిబిక్కిరయ్యారు. మరోవైపు వర్షాలు సరిలేక సాగు ముందుకు సాగలేదు. వేసిన పైర్లు సైతం వాడుముఖం పట్టాయి.

ముసురు మాదిరిగా జల్లులు

ఈ పరిస్థితుల్లో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం జిల్లాపై చూపింది. గురువారం రాత్రి నుంచి పలు ప్రాంతాల్లో జల్లులు ప్రారంభమై శుక్రవారం సాయంత్రం వరకు ముసురుగా కొనసాగాయి. జిల్లాలో శుక్రవారం ఉదయానికి సగటున 6.4మి.మీ వర్షపాతం నమోదైంది. హనుమంతునిపాడులో గరిష్ఠంగా 26.4 మి.మీ నమోదు కాగా పొన్నలూరులో 20.2, ఒంగోలులో 18.4, పుల్లలచెరువులో 14.0, కేకేమిట్లలో 11.2, టంగుటూరులో 10.2 మి.మీ నమోదు కాగా ఇతర పలు మండలాల్లో కూడా జల్లులు పడ్డాయి. అలాగే శుక్రవారం పగటిపూట కూడా జిల్లా అంతటా వాతావరణం చల్లబడటంతోపాటు ముసురుగా జల్లులు పడుతూనే ఉన్నాయి. తాజా వానలతో పొలంలో వాడుముఖం పట్టిన పైర్లు జీవం పోసుకున్నాయి. అయితే మరో రెండు, మూడు రోజులు మంచి వర్షాలు కురిస్తే తదుపరి సాగుకు ఉపయుక్తంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

పొగాకు ఉత్పత్తులపై పన్నులు నియంత్రించాలి

- ప్రభుత్వాన్ని కోరిన రైతు ప్రతినిధులు
- కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని వినతి



ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

ఒంగోలు,ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): దేశంలోని అన్ని ఉత్పత్తులపైనా జీఎస్టీ పేరుతో ఒకే పన్ను విధానం ఉండగా పొగాకు ఉత్పత్తులపై మాత్రం మూడు రకాల పన్నులు వసూలు చేస్తున్నారని రైతు ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పన్నుల కారణంగా విదేశాల నుంచి స్మగ్లింగ్ సిగరెట్లు పెరిగి ఆ మేర సాగుదారులకు నష్టం వాటిల్లుతుందని, ఇతర ఉత్పత్తుల తరహాలో పొగాకుపై కూడా జీఎస్టీ మాత్రమే వసూలు చేయాలని కోరారు. ఆ మేరకు శుక్రవారం సాయంత్రం అమరావతిలోని సచివాలయంలో రాష్ట్రప్రభుత్వ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీతో పాటు సెంట్రల్ ఎక్సైజ్, ఎన్‌సీసీడీ పన్నులు వసూలు చేస్తున్నారని, దాంతో దేశంలో పొగాకు ఉత్పత్తుల ధరలు భారీగా ఉంటున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. విదేశాల నుంచి భారీగా స్మగ్లింగ్ సిగరెట్లు తెచ్చి తక్కువ ధరకు అమ్మడం వల్ల ఇక్కడ ఉత్పత్తి అయిన వాటికి డిమాండ్ ఉండటం లేదన్నారు. ఆ ప్రభావం పొగాకు కొనుగోళ్లపై పడి రైతులు కూడా నష్టపోతున్నారని ఈ పరిస్థితిని గుర్తించి పొగాకు ఉత్పత్తులపై ఇతర పన్నులు రద్దుచేసి జీఎస్టీ మాత్రమే వసూలు చేయాలన్నారు. ఆ మేరకు డిల్లీలో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కేంద్రం దృష్టికి తీసుకెళ్లి సానుకూల పరిష్కారం లభించేలా చేయాలన్నారు. రైతు ప్రతినిధులు పోటు మురళీ, పోతుల నరసింహారావు, వడ్డెళ్ళ ప్రసాద్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వరహాలుచౌదరి ఉన్నారు.

ఉత్సాహంగా వనమహోత్సవం

- పలు ప్రాంతాల్లో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- పంగులూరివారిపాలెంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ స్వామి



మొక్కలు నాటుతున్న మంత్రి స్వామి, అధికారులు

ఒంగోలు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. 'మొక్కలు నాటదాం-హరితాంధ్ర కోసం అడుగులు వేద్దాం' నినాదంతో ఈసారి రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. అటవీ శాఖ సామాజికవన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వనమహోత్సవాన్ని నిర్వహించగా జిల్లాలో పెద్దఎత్తున మొక్కలు నాటేలా ఉపాధి పథకం అనుసంధానంతో అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో జిల్లాలోని అన్ని మండ లాలు, పట్టణాలతోపాటు అనేక గ్రామాల్లో మొక్కలు నాటారు. ఆయా ప్రాంతాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. జరుగుమల్లి మండలం పంగులూరివారిపాలెంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ స్వామి వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జేసీ ఆర్.గోపాలకృష్ణ మొక్కలు నాటగా, భాగ్యనగర్‌లో విద్యార్థులతో కలిసి నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావులు పాల్గొని మొక్కలు నాటారు. కనిగిరిలో అక్కడి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరులో ఎమ్మెల్యే ఎం.అశోక్‌రెడ్డి, దర్శిలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దూపాడులో వైపాలెం టీడీపీ ఇన్‌చార్జీ ఎరిక్షన్‌బాబు పాల్గొని మొక్కలు నాటారు. ఇతర ప్రాంతాల్లో వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు స్థానిక అధికారులు పాల్గొని మొక్కలు నాటారు.

పథకాల సమన్వయ అధికారిగా చంద్రుడు

ఒంగోలు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు సమన్వయ అధికారిగా సీనియర్ ఐఏఎస్ గంధం చంద్రుడు నియమితులయ్యారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మరింత వేగవంతంగా ప్రజలకు అందేలా, మెరుగైన ఫలితాలు వచ్చేలా చేసేందుకు అన్ని జిల్లాలకు ప్రభుత్వం ఒక్కొక్క ఐఏఎస్ అధికారిని సమన్వయకర్తగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. అందులో జిల్లాకు ప్రస్తుతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీగా ఉన్న గంధం చంద్రుడు నియమితులయ్యారు. కర్నూలు జిల్లాకు చెందిన చంద్రుడు 2010 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా, అనంతపురం కలెక్టర్‌గా రాష్ట్రస్థాయిలో వివిధ శాఖల అధిపతిగా పనిచేసిన ఆయనకు ప్రజల అధికారిగా పేరు ఉంది. అనంతపురం కలెక్టర్‌గా మెరుగైన సేవలు అందించారు.

సేల్స్ రంగంలో రాణించాలనుకుంటున్నారా ?

అయితే ఆంధ్రజ్యోతి మీకు మంచి అవకాశం కల్పిస్తోంది మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే ఆసక్తి ఉత్సాహము గల అభ్యర్థులకు సేల్స్ రంగములో మెళకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.

- బుక్‌చేసిన కాపీ ఒక్కంటికి రూ.200/- ల చొప్పున కమీషన్ ఇవ్వబడును.
- ప్రతి ఒక్కరూ నెలకు సుమారు రూ.20,000/- పైన ఆదాయం

అర్హతలు

1. వయస్సు: 19-30 సంవత్సరాల యువతీ, యువకులకు ఇది ప్రత్యేకం.
2. తెలుగులో అనర్గళంగా మాట్లాడగలగాలి.
3. విద్యార్హత: 10వ తరగతి ఆపైన...

ఒంగోలు, చీరాల, అద్దంకి, కందుకూరు, మార్కాపురం, పొదిలి, గిద్దలూరు ప్రాంతాలలో పనిచేయుటకు ఆసక్తిగలవారు వెంటనే ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు.

ఇంటర్వ్యూ తేది : 31-08-2024

సమయం : ఉ|| 10.00 గం||ల నుండి సా|| 3.00 గం||ల వరకు

ఆంధ్రజ్యోతి కార్యాలయం

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 206/2, 3, చీరాలరోడ్, త్రోవగుంట గ్రామం, ఒంగోలు రూరల్ (మం), ప్రకాశంజిల్లా - 523 262

ACM: 9985411484 B.M: 9985411481

ఆంధ్రజ్యోతి ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం ప్రతిరోజు క్లాసిఫైడ్స్

DISTANCE EDUCATION

గీతం డిగ్రీ కాలేజి, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అథరైజ్ట్ స్టడీ సెంటర్ నందు B.A, BBA, B.Com, B.Lisc, MA(ALL), M.Com, MHRM, MSW కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఒంగోలు. సెల్: 98491 24970.

AJO-200101

PLOT FOR SALE

ఒంగోలు కర్నూలు రోడ్‌లో పాల కేంద్రం దగ్గర దక్షిణ ముఖం, 42 గదుల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. వెంటనే సంప్ర|| 9491666047, 99485 48180.

AJO-200123

WANTED

ఒంగోలు మంగమూరు రోడ్డులోని నారాయణ పబ్లిక్ స్కూలు నందు పని చేయుటకు Graduate Evening Study Teachers కావలెను. సంప్ర|| 6305766244

AJO-300

WANTED

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k. Ph: 9160900024, 9640400073

AJH-16372

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడీవిటి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌సీ డీడీఏ విజయనిర్మల

పంటల సాగును యాప్‌లో నమోదు చేయాలి

మార్టూరు, ఆగస్టు 30: రైతులు సాగుచేసే పంటల వివరాలను, పంటలకు సోకే తెగుళ్లు తదితరాలను సీఎల్ఎస్ యాప్‌లో నమోదు చేయాలని డీఆర్‌సీ డీడీఏ విజయనిర్మల అన్నారు.శుక్రవారం మార్టూరులోని వెలుగు కార్యాలయంలో మార్టూరు, పర్చూరు, అద్దంకి సబ్‌డివిజన్ పరిధిలోని రైతుసేవా కేంద్రం సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారి వీరగంధం కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీడీఏ మాట్లాడుతూ గ్రామాలలో రైతుసేవా కేంద్రం సిబ్బంది రోజువారి చేస్తున్న పనులను టూర్ డైరీలో నమోదుచేసుకోవాలన్నారు. ఏడీఏ రత్నకుమారి క్రాప్‌లైఫ్ సిస్టమ్ యాప్ గురించి సిబ్బందికి వివరించారు. అంతేగాకుండా సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఎంటమాలజీ సైంటిస్టు డాక్టరు ఎన్. కామాక్షి మాట్లాడుతూ వివిధ పంటలలోని పురుగు,తెగుళ్లు గురించి వివరిస్తూ వాటినివారణకు తీసుకోవలసిన చర్యల గురించి తెలియచేశారు. అలాగే సస్యరక్షణ చర్యలను డాక్టరు ఆర్. బాల మురళీధర్ నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు శ్రీనివాసరావు, మోహనరావు, ధనరాజ్‌లు, మండల వ్యవసాయ అధికారులు ఎస్‌వీపీ కుమారి, డి.సుబ్బారెడ్డి కె.వెంకటకృష్ణ, శ్రీనివాసరావు, సుధీర్, కె. వేణుగోపాలరావు,ఆదినారాయణ రైతుసేవాకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



కొత్తపేట ప్రసాద్‌నగర్‌లో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

డ్రైయిన్ల నిర్మాణం ఎప్పుడో

కొత్తపేట(చీరాల), ఆగస్టు 30 : వేటపాలెం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో ప్రజలు సరైన డ్రైనేజీ వ్యవస్థలేక ఇబ్బంది పడుతున్నారు. పలు ప్రాంతాల్లో మురుగు రోడ్లపై పారుతోంది. వర్షాల సమయంలో వర్షాలు ఆగినా రోడ్ల మార్జిన్లలో, మధ్యలో పలు ప్రాంతాల్లో వర్షపునీరు నిల్వ ఉంటుంది. ఒక వైపు సీజనల్ వ్యాధుల ప్రబలుతున్నాయి. నిల్వనీరు, మురుగు దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. దీంతో ఎక్కడ వ్యాధుల బారిన పడుతామేమోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. సమస్య పరిష్కారానికి గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం డీపీఆర్ తయారు చేశారు. అందుకు సంబంధించిన నిధులు మంజూరు కాలేదు. ఈ క్రమంలో పాలకులు, అధికారులు వాస్తవ పరిస్థితులను, సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి, శాశ్వతంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు

- ఎస్పీ తుషార్ డూడీ



మార్టూరుస్టేషన్‌లో సీఐ శేషగిరిరావుతో మాట్లాడుతున్న ఎస్పీ తుషార్ డూడీ

మార్టూరు, ఆగస్టు 30: గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ తుషార్ డూడీ పోలీసు అధికారులను ఆదేశించారు.శుక్రవారం మార్టూరు పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. వాటిలో ఎక్కువగా పెండింగ్ ఉన్న కేసుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగే నేరాలు, వాటి దర్యాప్తు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి కావడంతో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ద్విచక్రవాహనదారులు రోడ్డు ప్రమాదాలు బారినపడినపుడు ప్రాణాపాయానికి గురికాకుండా తప్పనిసరిగా వారు తలకు హెల్మెట్ ధరించేవిధంగా వారికి అవగాహన కలిగించాలన్నారు. రోడ్డు పక్కన దాబాలు, రెస్టారెంట్లు, హోటళ్లు, బహిరంగప్రదేశాలలో మద్యం సేవించకుండా చర్యలు చేపట్టాలన్నారు. హైవేపై గంజాయిని అక్రమంగా రవాణాచేసే వాహనాలను పట్టుకోవాలంటే తరచుగా వాహనాల తనిఖీలు చేపట్టాలన్నారు. రాత్రి సమయాలలో గస్తీని పెంచాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలన్నారు. పోలీస్ ప్రతిష్ఠకు భంగంకలిగించే వారిపై శాఖాపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట సీఐ శేషగిరిరావు, ఏఎస్ఐ సైదా, తదితరులు పాల్గొన్నారు.



చీరాల మున్సిపల్ కార్యాలయం

ప్రజా సమస్యలపై గళం విప్పేనా !

- నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

చీరాల, ఆగస్టు 30 : చీరాల కౌన్సిల్ సమావేశాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి గళం విప్పే వారి సంఖ్య తక్కువగా ఉంటోంది. మరో పక్క ప్రేక్షక పాత్ర పోషించే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కోఆప్షన్ సభ్యులుగా నియమితులైన వారు ఒకటి అర సందర్భాల్లో తప్పించి తమ సలహాలు, సూచనలు కౌన్సిల్‌కు అందించటంలో చురుగ్గా లేరనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇక అజెండాలో పొందుపరిచే అంశాలకు సంబంధించి జరిగే చర్చ కూడా నామమాత్రంగానే ఉంటోంది. ఈ నెల 15వ తేదీ స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయజెండా ఎగురవేసే విషయంలో తమను కమిషనర్ చక్రవర్తి అవమానపరిచారని చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మరికొందరు కౌన్సిలర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 11 గంటలకు జరిగే కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఆ విషయానికి ప్రాధాన్యత ఇస్తారా, లేకుంటే ప్రజా ప్రయోజనాలకు, పురప్రజల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తారో వేచి చూడాల్సిందే.

వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

ఇంకొల్లు, ఆగస్టు 30 : మండల పరిధిలో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఇంకొల్లు సీఐ రమణయ్య తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో యాప్‌ను ఆయన ప్రారంభించినట్లు తెలిపారు. మండలపాల నిర్వాహకులు తమ పూర్తి వివరాలను యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. అనుమతులు పొందని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భక్తిశ్రద్ధలతో హరేరామనామ సంకీర్తన

స్థానిక రామమందిరంలో 12 గంటల పాటు నిరంతరాయంగా హరేరామ సంకీర్తన జరిగింది. రామునికి విశేష పూజలు చేసి సంకీర్తనలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం రామమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వరి నాట్లకు రైతులు సిద్ధం

సాగర్ నీరు వస్తుందని ముందుగానే నారు పెంపకం





నాట్లు వేసేందుకు వరినారు పీకుతున్న కూలీలు

బల్లికురవ. ఆగస్టు 30 : బోరు బావుల నీటి ఆధారంగా రైతులు వరి నాట్లు పనులు ముమ్మరం చేశారు. ఇరవై రోజుల క్రితం నారు మడుల పెంపకం చేపట్టిన రైతులు వరి సాగు చేసేందుకు వారం రోజుల నుంచి గ్రామాలలో పనులకు శ్రీకారం పలికారు. శుక్రవారం ఉదయం నుంచి గ్రామాలలో వర్షాలు పడుతుండటంతో బోరు బావుల కింద చేపడుతున్న వరి నాట్లు మరింత ఊపందుకున్నాయి. సాగర్ డ్యాం నుంచి వరి సాగుకు నీరు వస్తుందన్న ధీమాలో రైతులు ముందుగానే గ్రామాలలో పెద్ద ఎత్తున వరి నారుమళ్ల పెంపకం చేపడుతున్నారు.

మండలంలోని అంబడిపూడి, వల్లాపల్లి, కొమ్మినేనివారిపాలెం, కొప్పెరపాడు, కూకట్లపల్లి, గొర్రెపాడు, గుంటుపల్లి, కొత్తపాలెం, బల్లికురవ, కొణిదెన, గంగపాలెం, నక్కబొక్కలపాడు, కొత్తూరు. వైదన, కొప్పెరపాలెం గ్రామాలలో బోరు బావులు అధికంగా ఉన్నాయి. బోర్లకు విద్యుత్ సౌకర్యం కూడా ఉండటంతో నీటికి ఎలాంటి ఇబ్బందులు లేవు. దీంతో రైతులు వారం రోజుల నుంచి వరి నాట్ల పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. గత ఏడాది కూడా వరి సాగు చేపట్టిన రైతులకు ధాన్యం ధర ఆశాజనకంగా ఉండటంతో ఎక్కువ మంది మక్కువ చుపుతున్నారు. బల్లికురవ మండలంలో సుమారుగా వెయ్యి ఎకరాల్లో బోరు బావుల కింద వరి సాగు అయ్యే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. సాగర్ నీరు కూడా వస్తే అయిదు వేల ఎకరాల్లో వరి సాగు చేస్తామని రైతులు తెలిపారు. కొందరు రైతులు వరి సాగు పనులు మెదలు పెట్టటంతో గ్రామాలలో రోజు వారీ కూలీలకు కూలి పనులు దొరుకుతున్నాయి. అన్ని గ్రామాలలో వ్యవసాయ పనులు ముమ్మరం అయితే కూలీలకు డిమాండ్ కూడా వస్తుంది అని పలువురు అంటున్నారు.

వర్షంతో మెట్ట పంటలకు జీవం

బెట్ట వాతావరణంతో విలవిల్లాడుతున్న మెట్ట పంటలకు శుక్రవారం ఉదయం నుంచి పలు దఫాలుగా కురిసిన వర్షం జీవం పోసింది. మండలంలోని పలు గ్రామాలలో రైతులు పత్తి, జూటు, సుబాబుల్, పొగాకు పంటలను సాగు చేశారు. వర్షాలు లేకపోవటంతో ఎండల ప్రభావంతో పంటలన్నీ బెట్టకు వచ్చి రోజు రోజుకు వడబడి పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో వర్షం పడటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఖరీఫ్ అరకొర..రబీపైనే ఆశలు



పర్చూరులో అరకొరగా సాగుచేసిన పత్తి పైరు

పర్చూరు, అగస్టు 30: ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ పరిస్థితులు రైతులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ఏటికేటికీ సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఖరీఫ్ ప్రారంభంలో అరకొరగా పడిన వర్షాలు మినహా తిరిగి వరుణుడు కరుణించక పోవటంతో సాగుపరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఖరీఫ్ సాగుకోసం రైతులు దుక్కులు దున్నుకొని పొలాలను సిద్ధం చేసుకున్నారు. పర్చూరు వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, యద్దనపూడి మండలాలకు సంబంధించి ఖరీఫ్‌లో 38,641 వేల ఎకరాల్లో పంటలను సాగుచేయాల్సి ఉంది. అందులో 17,539 ఎకరాల్లో వరి, మిగిలిన 20వేల ఎకరాలకు పైగా ఆయా మెట్ట పైర్లను రైతులు సాగుచేయాల్సి ఉండగా కేవలం 3,500 ఎకరాల్లో మాత్రమే రైతు లు పంటలను సాగుచేసుకున్నారు. వరి సాగుకు సంబంధించి రైతులు విత్తనాల వడ్లను సిద్ధం చేసుకుంటున్నారు. దీనికి తోడు వరి సాగు విషయంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. సాగుకు సిద్ధం అయ్యి నాట్లు వేసుకుంటున్న తరుణంలో నీరు విడుదల చేయలేం అంటూ అప్పట్లో వ్యవసాయాధికారులు ఆదేశాలు కూడా జారీచేశారు. అయితే అప్పటికే వరి సాగుచేసుకున్న రైతులు నీరు అందక తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. గత ప్రభుత్వ చర్యల నేపథ్యంలో కొంత ఆందోళనకు గురిఅయిన రైతులు తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం, డ్యాంలలో నీరు పుష్కలంగా ఉండటంతో వరిసాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు.

పెరగనున్న వైట్‌బర్లీ సాగు

వర్షాలు లేక ఖరీఫ్ సాగు నామమాత్రంగా సాగింది. దీంతో రబీ సాగుపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. దీనికి తోడు గత ఏడాది మిర్చి పైరు గణనీయంగా దెబ్బతినటం, పండిన పంటకు సైతం సరైన ధరలేకపోవటంతో ఈ ఏడాది ఆ పంట సాగుచేయాలంటే రైతులు భయపడుతున్నారు. అయితే గత ఏడాది ఖరీఫ్, రబీలో సాగుచేసుకున్న వైట్ బర్లీకి నాణ్యమైన ధరతోపాటు, దిగుబడులు కూడా ఉండటంతో ఈఏడాది అధిక శాతం రైతులు ఆపంట సాగుకు మొగ్గుచూపుతున్నారు. దీంతో రబీలో 60వేల ఎకరాలకు పైగా వైట్ బర్లీని సాగుచేస్తారని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో అందరి రైతుల దృష్టి రబీసాగు వైపే ఉంది.

జీవం పోసిన వర్షం

చీరాల, ఆగస్టు 30 : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు అన్నింటికి ఉపయోగమేనని రైతులు అంటున్నారు. ఇప్పటికే సాగులో ఉన్న మినుము, వేరుశనగ తదితర పైర్లకు ఈ వర్షం జీవం పోసింది. గత కొంత కాలంగా సరైన వర్షాలు లేకపోవటంతో పచ్చిమేత అందుబాటులో లేదు. గత వారంలో కురిసిన చిరుజల్లులతో పచ్చిక బయళ్లు పచ్చబడ్డాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో జీవాలు, పశువులకు పూర్తిస్థాయిలో పచ్చిగడ్డి అందుబాటులోకి వస్తుందంటున్నారు. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పుడమి పులకిస్తోందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతుల్లో ఆనందం

ఇంకొల్లు : అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షపు జల్లులు రైతుల్లో ఆనందాన్ని నింపాయి.వేసిన పత్తి, మొక్కజొన్న పంటలు వర్షాభావంతో ఎండు ముఖం పట్టగా ప్రస్తుతం కురిసిన జల్లులతో అవి ఊపిరిపోసుకున్నాయి. మరో వైపు వ్యవసాయపనులు ప్రారంభించుకునేందుకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు బావిస్తున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



చీరాల నగరవనంలో మొక్కలు నాటుతున్న ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి

చీరాల, ఆగస్టు 30 : మొక్కలు నాటటం, వాటిని సంరక్షించటం సమాజంలోని అందరి బాధ్యతని ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ చక్రవర్తిలు చెప్పారు. మండలంలోని కీర్తివారి పాలెం పరిధిలో ఉన్న నగర వనంలో శుక్రవారం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవంలో వారివురు ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వై. జాన్సన్, పుల్లరిపాలెం, మోటుపల్లి, పెర్లవారిపాలెం బీటు ఆఫీసర్లు బి.శిరీష, ఎస్.నాగమణి, కె.రాగమ్మ, వనసంరక్షణ సమితి అధ్యక్షుడు వేణుగోపాల్, చీరాల రేంజ్ ఆఫీస్ సిబ్బంది ఇర్మియా, రమణమ్మ, బాషా, ప్రొటెక్ట్ ఎన్‌జీవో కార్యదర్శి శవనం రామచంద్రారెడ్డి, వాడరేవు జడ్పీ హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి



అద్దంకిలోని దర్శి రోడ్డులో డివైడర్ మధ్యలో మొక్కలు నాటుతున్న కమిషనర్ సత్యనారాయణ, కౌన్సిలర్‌లు

అద్దంకి : మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం అద్దంకి పట్టణంలోని దర్శి రోడ్డులో ఉన్న డివైడర్ మధ్యలో మొక్కలు నాటారు. ముందుగా ర్యాలీ నిర్వహించారు. కౌన్సిలర్‌లు యేజెండ్ల నాగరాజు, కంపా రజనీ, అత్తులూరి రమేష్, విజయలక్ష్మి, టీడీపీ నేతలు మాగులూరి గోపి, గుంటూరు మాధవరావు, మున్సిపల్ ఏఈ మరియదాసు, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు మన నేస్తాలు



మేదరమెట్ల మండల కార్యాలయంలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, జడ్పీటీసీ వెంకటరమణ

అద్దంకిటౌన్ : మొక్కలు మన నేస్తాలు అని, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత పూర్తిగా మనపై ఉందని ఎంపీడీవో దేవసేన కుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాయపాలెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా అటవీశాఖ బీట్ అధికారి కే. రమేష్ మాట్లాడుతూ వృక్ష సంపద దేశ సంపద అని, ప్రతి ఒక్కరూ చిన్నప్పటి నుంచే మొక్కలపై అభిరుచి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం పి. గంగాధరరావు, పీడీ కె. సుబ్బారావు, గండు వెంకటరావు, ఏ. శ్రీనివాసరావు, పి. పవన్, రామవరావు, శ్రీను, కాశియ్య, హరికృష్ణ, ప్రదీప్, కొండలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటితే ఎన్నో ఉపయోగాలు

మేదరమెట్ల : మొక్కలు నాటడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో వనం - మనం కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి, జడ్పీటీసీ తుళ్లూరి వెంకటరమణ, ఎంపీడీవో సురేష్‌బాబు మొక్కలు నాటారు. గ్రామాల్లోని ఖాళీ ప్రదేశాలలో అందరూ మొక్కలు నాటాలన్నారు.

గురుకుల పాఠశాలలో వనం - మనం

పర్చూరు : మండల పరిధిలోని నాగులపాలెం బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం వనం - మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కడియం నుంచి తెప్పించిన వివిధ రకాల మొక్కలను పాఠశాల ప్రాంగణంలో అధికారులు నేతృత్వంలో నాటారు. జాయింట్ సెక్రటరీ ఆఫ్ రెసిడెన్సి శివరామ్, ప్రిన్సిపాల్ విశ్వరాణి, ఈవోఆర్డీ రామకృష్ణ, ఏపీవో బుల్లియ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం చూపాలి

చీరాల, అద్దంకి ఆర్టీసీ డిపోల వద్ద కార్మిక సంఘాల నిరసన



అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న ఎన్ఎంయుఏ కార్మికులు

చీరాలటౌన్, ఆగస్టు 30 : కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపాలని, లేకుంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు ప్రతినిధులు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో నల్లబ్యాడ్జీలతో గంటపాటు నిరసన చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేషనల్ మజ్దూర్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు మాట్లాడుతూ కండక్టర్‌లకు, డ్రైవర్‌లకు అవుట్ అలవెన్స్‌లు పునరుద్ధరించాలన్నారు. జీవో నెంబర్ 114లోని అలవెన్సులు అమలు చేయాలన్నారు. పీటీడీ రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యూటీ, ఆర్జిత సెలవుల బకాయిలు చెల్లించాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు దయాబాబు, రవిబాబు, శ్రీనివాసరావు, ప్రవీణ్,ఉద్యోగులు పాల్గొన్నారు.

అద్దంకిలో..

అద్దంకిటౌన్ : ఆర్టీసీ కండక్టర్‌లకు, డ్రైవర్‌లకు నైట్ అవుట్ అలవెన్స్‌లు పునరుద్ధరించాలని ఎన్ఎంయూఏ నాయకులకు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్‌టీసీ ఆవరణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు అయ్యారు. ఎన్ఎంయూఏ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సేవ నినాదాలతో ముందుకు

చీరాల, ఆగస్టు 30 : అభివృద్ధి, సేవ అనే నినాదాలతో ముందుకు సాగుదామని టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాద్ అన్నారు. మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతి నిర్వహణలోని మహిళా మండలిలోని అనాథ వృద్ధ శరణాలయంలో శుక్రవారం రాత్రి ప్రముఖ సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ నట ప్రస్థానం 50 ఏళ్లు అయిన సందర్భంగా అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మహేంద్రనాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామన్నారు. సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. అనంతరం అన్నదానం జరగింది. కార్యక్రమంలో నందమూరి అభిమానులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేడుకగా శ్రీనివాస కల్యాణం

- అశేషంగా తరలివచ్చిన భక్తులు



కల్యాణ వేడుకలను వీక్షిస్తున్న భక్తులు (ఇన్‌సెట్లో) ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పర్చూరు, అగస్టు 30: పర్చూరులో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి సమేత అష్ట లక్ష్మీ దేవాలయంలో శ్రీనివాస కల్యాణం శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ పవన్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వార్ల కల్యాణ మహోత్సవం చేపట్టారు. కల్యాణ వేడుకలను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావటంతో ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. గోవిందా ..గోవిందా అంటూ స్వామివారిని జపిస్తూ కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. పూజాకార్యక్రమాల అనంతరం తిరుమల తిరుపతి నుంచి తెప్పించిన స్వామివార్ల లడ్డూ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటీ ప్రతినిధుల నేతృత్వంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

అంకమ్మతల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో అంకమ్మతల్లి

పంగులూరు, ఆగస్టు 30 : చెన్నుపాటి వారి వంశదేవర అంకమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇంకొల్లు మండలం దుద్దుకూరు గ్రామంలో కొలువుదీరిన అంకమ్మతల్లికి మొక్కులు చెల్లించేందుకు పలు జిల్లాల నుంచి చెన్నుపాటి వంశస్థులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అంకమ్మతల్లిని దర్శించుకుని శాస్త్రోక్తంగా అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి, పొంగలి, చద్ది నైవేద్యంగా సమర్పించారు. విజయవాడ పడమట, పోరంకి, వల్లూరివారిపాలెం, గుంటూరు, ఉన్నవ, ఉప్పలపాడు, గార్లపాడు, కొమ్మూరు, పల్లబాడు, వరగాని, నారాకోడూరు, బోడిపాలెం, తెనాలి, అన్నంభొట్లవారిపాలెం, చిలకలూరిపేట, నెల్లూరు, కారంచేడు, చీరాల, దైవాలరావూరు, మట్టిగుంట, తాటివారిపాలెం, దుద్దుకూరు గ్రామాలకు చెందిన చెన్నుపాటి వంశస్థులు అధికసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాంస్కృతిక కళావేదిక ప్రారంభం



సాంస్కృతిక కళావేదికను ప్రారంభిస్తున్న దాతలు, ఉపాధ్యాయులు

వేటపాలెం(చీరాల), ఆగస్టు 30 : అక్కాయిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీ హైస్కూల్లో పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన సాంస్కృతిక కళావేదికను శుక్రవారం పురషోత్తం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి అభ్యసించాలన్నారు. ముందుగా సరస్వతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ప్రత్తి వెంకట సుబ్బారావు, హెచ్‌ఎం బద్రిరెడ్డి, సంఘ ప్రధాన కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మి, సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ అవార్డు గ్రహీతలకు సత్కారం



హెచ్‌ఎం గిరిజను సత్కరిస్తున్న ఎస్ఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు

పంగులూరు, ఆగస్టు 30 : స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ అవార్డు సాధించి పాఠశాలకు గుర్తింపు తేవడంలో కృషిచేసిన హెచ్‌ఎం గిరిజ, పీడీ ప్రతిమలను ఎస్ఎంసీ చైర్మన్ గొట్టిపాటి హరికృష్ణ, సభ్యులు, ఘనంగా సత్కరించారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ఎంపిక చేసిన స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు చందలూరు పాఠశాలకు లభించడంలో వీరిరువురి కృషిని కొనియాడారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

బల్లికురవ. ఆగస్టు 30 : బల్లికురవ మండల కేంద్రంలో జిలేబీ అమ్మకాలు చేస్తున్న లక్ష్మణ్ రాథోడ్ (22) అను యువకుడు ఇనుప బంకు లైట్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన యువకుడు జస్వంత్ తన తోటి మరి కొందరి యువకులతో కలిసి బల్లికురవ మండల కేంద్రంలో కొంత కాలం నుంచి సమోసాలు, జిలేబీ అమ్మకాలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం తాను అమ్మకాలు చేపట్టే ఇనుప బంకుకు లైట్ ఆన్ చేస్తుండగా వర్షం కురవటంతో విద్యుత్ షార్టు సర్క్యూట్ అయ్యి షాక్ తగిలింది. దీంతో ఒక్కసారిగా నేలపై పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే స్థానికులు 108కి ఫోన్‌చేశారు. వారు వచ్చే లోపే మృతిచెందాడు.

నేడు మున్సిపల్ సమావేశం

అద్దంకి, ఆగస్టు30: అద్దంకి పురపాలక సంఘం సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన జరుగుతుందని కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. సమావేశం అజెండా లోని 11 వ అంశంపై కౌన్సిలర్‌లలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అప్కాస్ నుంచి అద్దంకి మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బంది లో ఏడుగురుకి ప్రత్యేక పోస్టులు కేటాయించాలని అభ్యర్థనలు రావటం, ఇప్పటికే చైర్‌పర్సన్ ముందస్తు ఆమోదం తెలిపి ఉండటం, శనివారం జరిగే సమావేశంలో ర్యాటిఫై కోసం అజెండాలో చేర్చారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అన్న చర్చ సాగుతోంది.

ఒకరోజు ముందే పెన్షన్‌ల పండుగ

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, అగస్టు 30: అవ్వా, తాతలు, వితంతువులు, వికలాంగులకు ఒక రోజు ముందే పెన్షన్‌లను పంపిణీ చేపట్టడం హర్షించతగ్గ విషయమని పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రజా కూటమి నాయకులు, బూత్ కన్వీనర్‌లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

పెన్షన్ల పంపిణీలో పాల్గొననున్న ఎమ్మెల్యే కొండయ్య


చీరాల, ఆగస్టు 30 : నియోజకవర్గంలో శనివారం జరిగే పెన్షన్ల పంపిణీలో భాగంగా వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొంటారు. తరువాత చీరాల పట్టణంలోని జెస్తపాలెం తదితర ప్రాంతాల్లో పెన్షన్లు పంపిణీలో పాల్గొంటారు. అనంతరం కౌన్సిల్ అత్యవసర సమావేశంలో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి రవీంద్ర శుక్రవారం తెలిపారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

ఇంకొల్లు, అగస్టు 30 : పంచాయతీ అధికారులు ఆయా గ్రామాలలో పారిశుధ్య పనులపై దృష్టి సారించాలని ఇంకొల్లు పీహెచ్‌సీ వైద్యాధికారి అంజలి కోరారు. వంకాయలపాడులో జరిగిన సంఘటనలు మరెక్కడా జరగకుండా ఆయా గ్రామ కార్యదర్శులు మురుగుకాల్వల పూడికతీత, బ్లీచింగ్ చల్లించడం, ఫాగింగ్ చేసి దోమల వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రేపు పర్చూరులో ఉచిత వైద్య శిబిరం

పర్చూరు, అగస్టు 30: జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా స్థానిక ఏఎస్‌వీఎస్ బాలికల పాఠశాలలో జనసేన నియోజకవర్గ నాయకులు మన్నెం శ్రీకాంత్ ఆర్థిక సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



- వైసీపీ ప్రభుత్వంలో ఆగిన బిల్లులు
- ముద్రణా సంస్థల నుంచి సరఫరా బంద్
- సాంకేతిక సమస్యతో తపాలా శాఖవి మూలకు...
- ఈ-స్టాంపింగ్ ఉన్నా అనాసక్తి
- రిజిస్ట్రేషన్‌దారులకు ఇక్కట్లు
- ఆందోళనకు దిగిన రైటర్లు

స్టాంపులకు కటకట

- కొంతకాలంగా నాన్ జుడీషియల్ స్టాంపులకు తీవ్ర కొరత

జిల్లాలో రిజిస్ట్రేషన్లకు అవసరమైన నాన్ జుడీషియల్ స్టాంపు కాగితాల కొరత తీవ్రంగా ఉంది. ఇటీవల ఆ స్టాంపులు అసలు దొరకటం లేదు. జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ అందుబాటులో లేవు. ముఖ్యంగా రూ.100 విలువగల స్టాంపులకు మరింత కొరత ఏర్పడింది. సాధారణంగా భూములు, ఇళ్లు, స్థలాల రిజిస్ట్రేషన్‌కు ఎక్కువ మంది రూ.100, రూ.50ల స్టాంపులనే ఎంచుకుంటారు. అయితే రూ.లక్షలు, రూ.కోట్లు వెచ్చించి భూములు, స్థలాలు రిజిస్ట్రేషన్ చేసుకునే వారు అవసరమైన స్టాంపులు దొరక్క నానా అవస్థలు పడుతున్నారు. ఫలితంగా దస్తావేజుల తయారీ కష్టతరంగా మారింది. గత వైసీపీ ప్రభుత్వం స్టాంపు కాగితాల ముద్రణ సంస్థలకు బిల్లులు చెల్లించకపోవడంతో స్టాంపుల కొరత ఏర్పడిందన్న వాదన వినిపిస్తోంది.



నెల్లూరు(హరనాథపురం), ఆగస్టు 30 : స్థిరాస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి ఆస్తుల వివరాల నమోదుకు రూ.100, రూ.50, రూ.20, రూ.10 స్టాంపు కాగితాలను వాడుతుంటారు. ప్రతి లక్ష రూపాయల స్టాంపు డ్యూటీకి రూ.600కు తగ్గకుండా స్టాంపులు వినియోగిస్తుంటారు. ఈ లెక్కన జిల్లాకు లక్షలాది నాన్ జుడీషియల్ స్టాంపుల అవసరం ఉంది. జిల్లాకు నాలుగు దఫాలుగా అవసరాన్ని బట్టి స్టాంపులు రావాల్సి ఉంది. రూ.100, రూ. 50 స్టాంపు లను గతంలో తెలుగుదేశం ప్రభుత్వం మహారాష్ట్రలోని నాసిక్ ముద్రణ సంస్థ నుంచి తెప్పించింది. రూ.20, రూ.10 స్టాంపులను తెలంగాణలోని ముద్రణ సంస్థ నుంచి కొనుగోలు చేసేది. వీటి విక్రయాల ద్వారా వచ్చిన మొత్తాన్ని సీఎఫ్‌ఎంఎస్‌లో జమ చేసేవారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం సీఎఫ్‌ఎంఎస్‌లో జమ అయిన కోట్లాది రూపాయలను నాసిక్‌లోని ముద్రణ సంస్థలకు చెల్లింపులు చేయలేదనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక రిజిస్ట్రేషన్ శాఖలో జమైన మొత్తాన్ని కూడా ఉచిత పథకాలకు దారి మళ్లించిందనే విమర్శలు వెల్లువెత్తాయి. దీనికితోడు ఈ-స్టాంపింగ్ విధానాన్ని ప్రవేశ పెట్టి నాన్ జుడీషియల్ స్టాంపుల కొనుగోళ్లకు మంగళం పాడింది. దీంతో రూ. 100, రూ.50 స్టాంపులు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు అందటం లేదు.

● అఫిడవిట్లకూ తప్పనిసరి

జనన, మరణ, ఇతర గుర్తింపు పత్రాల కోసం అభ్యర్థులు ప్రభుత్వానికి ఇచ్చిన వివరాలు వాస్తవమేనని ధ్రువీకరిస్తూ రూ.100 స్టాంపు కాగితం మీద అఫిడవిట్ ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాలో రూ.100 స్టాంపుల కొరత కారణంగా ఇతర జిల్లాల్లో అధిక మొత్తం చెల్లించి కొనుగోలు చేసి తేవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

● బ్లాక్ మార్కెటింగ్

జిల్లాలో భూములు, స్థలాలు, ఇతరత్రా రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి స్టాంపు డ్యూటీ రూపేణా ఏటా రూ.300 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. అయితే కొంత కాలంగా స్టాంపు కాగితాల కొరత ప్రభావం రిజిస్ట్రేషన్లపై పడుతోంది. ఈ-స్టాంపింగ్ విధానం ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్‌దారుల్లో ఎక్కువ మంది ఆసక్తి చూపడం లేదు. ఇదే అదునుగా కొందరు బ్లాక్ మార్కెటింగ్‌కు తెరలేపారు. ముందుగానే కొనిపెట్టుకున్న స్టాంపులను అధిక ధరకు విక్రయిస్తున్నారు. రూ.50 స్టాంపు కాగితాన్ని రూ.200 వరకు బ్లాక్‌లో అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాలోని అన్నీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు నాన్ జుడీషియల్ స్టాంపులను సరఫరా చేసి కొరతను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

● మూలనపడ్డ స్టాంపులు

గత వైసీపీ ప్రభుత్వంలో పోస్టాఫీసుల్లో నాన్ జుడీషియల్ స్టాంపుల అమ్మకాలు ప్రవేశ పెట్టారు. అయితే సదరు స్టాంపులను పోస్టాఫీసుల్లో పెద్దగా ఎవరూ కొనుగోలు చేయలేదు. దీంతో తపాలా శాఖ స్టాంపులను రిజిస్ట్రేషన్ శాఖకు తిప్పి పంపినట్లు తెలి సింది. ఈ స్టాం పులను అందుబాటులోకి తేవడానికి సాంకేతిక సమస్య ఉన్నట్లు సమాచారం. ఈ కారణంగా అవి నిరుపయోగంగా మూలనపడ్డాయి.

● రైటర్ల ఆందోళన

జిల్లాలో నాన్ జుడీషియల్ స్టాంపుల కొరతను తీర్చాలని కోరుతూ డాక్యుమెంటు రైటర్లు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనే యులుకు వినతిపత్రం సమర్పించారు. దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పట్నం దుర్గేష్‌బాబు మాట్లాడుతూ ఆస్తుల క్రయ, విక్రయదారులు నాసిక్ నుంచి నెల్లూరుకు వస్తున్న నాన్ జుడీషియల్ స్టాంపులనే అడుగుతున్నా రని, ఈ-స్టాంపింగ్‌ను ఎవరూ ఇష్టపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాన్ జుడీషియల్ స్టాంపులను వెంటనే తెప్పించాలని కోరారు. లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు ఊసా శ్రీనివాసులు, రాజు, పంచాగ్నుల పవన్‌కుమార్, అనూష, స్టాంపు వెండర్లు పాల్గొన్నారు.

స్టాంపులు కావాలని కోరాం

జిల్లాలోని కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నాన్ జుడీషియల్ స్టాంపుల కొరత ఉంది.. వినియోగం ఎక్కువగా లేని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి వినియోగం ఎక్కువగా ఉన్న చోటుకి స్టాంపులను తెప్పిస్తున్నాం. అదనంగా స్టాంపుల కోసం రాష్ట్ర కార్యాలయానికి ఇండెంటు పెట్టాం. ఈ-స్టాంపింగ్ విధానాన్ని రిజిస్ట్రేషన్లకు వినియోగిస్తున్నాం. అఫిడవిట్లకు కూడా దీనిని వాడుకోవచ్చు.

- బాలాంజనేయులు, జిల్లా రిజిస్ట్రార్, స్టాంపులు రిజిస్ట్రేషన్లశాఖ



స్టాంపులు తెప్పించాలని జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులును కోరుతున్న డాక్యుమెంటు రైటర్లు

నేడు ఎన్టీఆర్ భరోసా

పింఛన్ల పంపిణీ

నెల్లూరు(హరనాథపురం) : ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శనివారం ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేస్తారు. సెప్టెంబరు 1న ఆదివారం సెలవు కావటంతో ఒక రోజు ముందుగానే శనివారమే పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించి నిధులు విడుదల చేసింది. జిల్లాలో 3.12 లక్షల మంది పింఛనుదారులకు రూ.132.30 కోట్ల పింఛను సొమ్ము విడుదలైంది. లబ్ధిదారులు ఇళ్ల వద్దనే అందుబాటులో ఉండి పింఛను తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ ఓ ప్రకటనలో కోరారు. శనివారం తీసుకోలేకపోయిన వారికి సోమవారం అందచేస్తారని తెలిపారు.

జిల్లా ప్రత్యేకాధికారిగా

హరికిరణ్

నెల్లూరు (హరనాథపురం), ఆగస్టు 30 : జిల్లాకు ప్రత్యేకాధికారిగా చెవ్వూరు హరికిరణ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హరికిరణ్ ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. జిల్లాకు ప్రత్యేకాధికారిగా నియమితులైన ఆయన జిల్లా యం త్రాంగంతో కలిసి ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తారు.



వర్చువల్ విధానంలో ప్రధాని మోదీ దృశ్యాలను తిలకిస్తున్న మంత్రి నారాయణ, కలెక్టర్, తదితరులు



చిరకాల స్వప్నం..

నెరవేరిన వేళ!

మత్స్యకారులకు అందుబాటులోకి ఫిషింగ్ హార్బర్

వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

కలెక్టరేట్‌లో శిలాఫలకం ఆవిష్కరణ

నెల్లూరు (వ్యవసాయం), ఆగస్టు 30 : మత్స్యకార జీవితాల్లో వెలుగులు నింపే వారి చిరకాల స్వప్నమైన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దేశంలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి మహారాష్ట్రలోని పాలఘర్ నుంచి వర్చువల్‌గా ఈ హార్బర్‌ను ప్రారంభించి మత్స్యకారులకు అంకితమిచ్చారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కావలి ఎమ్మెల్యే డి.వి.కృష్ణారెడ్డి అధ్యక్షతన మంత్రి పొంగూరు నారాయణ, జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, విజయవాడ మెరైన్ జేడీ వి.వెంకటేశ్వరరావు, కలెక్టర్ ఓ.ఆనంద్, జేసీ కార్తీక్, మత్స్య శాఖ జేడీ ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొని హార్బర్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కృష్ణపట్నం గూడ్స్ హార్బర్ నిర్మాణం వల్ల నష్టపోయిన మత్స్యకారులను ఆదుకునేందుకు టీడీపీ అధికారంలో హార్బర్ నిర్మాణానికి ఏర్పాట్లు ప్రారంభించారు. స్థల సేకరణ కూడా పూర్తిచేయడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కేటాయింపులతో రూ.288.8కోట్ల అంచనాలతో ప్రణాళికలు రూపొందించారు. కేంద్ర మత్స్య శాఖ రూ.69.145 కోట్లు, కేంద్ర షిప్పింగ్ శాఖ రూ.69.145కోట్లతోపాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.150.51కోట్లు విడుదల చేశాయి. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న 10 హార్బర్లలో జువ్వలదిన్నె హార్బర్ అంతర్జాతీయ ప్రమాణాలు, సౌకర్యాలలో ప్రథమ స్థానంలో ఉందని మత్స్య శాఖ అధికారులు చెబుతున్నారు.

● 25 వేల కుటుంబాలకు లబ్ధి

జిల్లాలో హార్బర్ ఏర్పాటు వల్ల దాదాపుగా 25వేల మత్స్యకార కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి చేకూరనుంది. యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం కూడా ఉంది. ఈ హార్బర్‌లో దాదాపు 1250 బోట్లను నిల్వ చేసుకునే అవకాశం ఉంది. అంతేగాక వలల నిల్వ, రిపేరు షెడ్లు, బోటు, ఇంజన్ మరమ్మతుల సౌకర్యాలు ఉంటాయి. మత్స్యకారులకు ప్రత్యేకంగా కమ్యునిటీ హాలు, క్యాంటీన్, వెయిటింగ్ హాలు, డార్మిటరీ, మంచినీరు, కస్టం హైరింగ్ సెంటర్లు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఓ పెట్రోలు బంకు కూడా అందుబాటులోకి రానుంది. కోల్డ్ స్టోరేజీ, చేపల వేలం కోసం ఆక్షన్ హాల్, ట్యూనా చేపల నిల్వ ఎగుమతుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తారు. మత్స్యకార మహిళల ఉపాధికి ఎండు చేపల తయారీ కేంద్రాలు, ప్రాసెసింగ్ సెంటర్లు అందుబాటులోకి తీసుకొస్తారు.

● పారిశ్రామికవాడలా కావలి

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో రామాయపట్నం పోర్టు నిర్మాణం, ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణంతో కావలి నియోజకవర్గం త్వరలోనే పారిశ్రామిక వాడలా అవతరిస్తుందని ఎమ్మెల్యే డి.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. హార్బర్ నిర్మాణం ద్వారా దాదాపు 40వేల టన్నుల మత్స్య సంపదను వెలికి తీయవచ్చని చెప్పారు. హార్బర్ ఆధారిత పరిశ్రమలు త్వరలోనే వస్తాయన్నారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా స్థానిక మత్స్యకారులు గ్రూపుగా ఏర్పడితే కేవలం 10శాతం లబ్ధిదారులు భరించి మిగతా మొత్తం బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇందులో 40శాతం రాయితీ ఉంటుందని తద్వారా మెకనైజ్డ్ బోట్లు కొనుగోలు చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జువ్వలదిన్నె సర్పంచు అంకయ్య, బోగోలు జడ్పీటీసీరాలు సులోచనమ్మ, మత్స్యకారులు పాల్గొన్నారు.

ధాన్యలక్ష్మి నమోస్తుతే



వేరు శనగ కాయలు, గింజలలో అమ్మవారి రూపు

నెల్లూరు (సాంస్కృతికం): శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా నెల్లూరులోని రాజరాజే శ్వరి ఆలయంలో వేరుశనగ కాయలు, గింజలతో అమ్మవారిని విశేషంగా అలంక రించారు. ఉభయకర్త కొలపర్తి రమేష్ దంపతుల ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన వైభవంగా జరిగింది. భక్తులకు పసుపు, కుంకుమతో పాటు రవికలను ప్రసాదంగా అందజేశారు. అన్నప్రసాద వితరణ జరిగింది. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొల్హాపురి మహాలక్ష్మి పూజ వైభవంగా జరిగింది. పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా అర్బన్ ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీకళ ఆధ్వర్యంలో వెయ్యి మంది ముత్తైదువులకు పసుపు, కుంకుమ జాకెట్లు పంపిణీ చేశారు. రాత్రి అమ్మవారి మూలమూర్తికి పుష్పాలు, తమలపాకులతో ప్రత్యేక అలంకారం జరిగింది. సుజాత్మకాలనీలోని అష్టలక్ష్మీ ఆలయంలో లక్ష్మీదేవికి విశేష అభిషేకాలు, పూజలు చేశారు. వీటితో ఈ ఏడాదికి శ్రావణ శుక్రవార పూజలు, ఉత్సవాలు ముగిశాయి. ఆఖరిరోజు ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.





ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలి

వన మహోత్సవంలో మంత్రి నారాయణ పిలుపు





మొక్క నాటి నీరు పోస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు (వెంకటేశ్వరపురం): ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర పురపాలక, పట్టాణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ మండలం కొత్తూరులోని నగరవనంలో శుక్రవారం జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాకర్ల సురేష్, కలెక్టర్ ఆనంద్ తదితర అధికారులతో కలిసి మొక్కలు నాటా రు. అక్కడే ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీని తిలకించారు. అనంతరం జరిగిన సభలో వన మహోత్సవ పోస్టర్‌ను విడుదల చేసి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు జిల్లాలో పచ్చదనం పెంపునకు అందరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోనే నెల్లూరు నగరవనం నెం.1గా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యా వరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే లు, కలెక్టర్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు మాట్లాడా రు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్, శ్రీనివాసులరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ అరుణమ్మ, పలు శాఖల అధికారులు, రేంజర్లు, అటవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● పిల్లలతో సరదాగా..

వన మహోత్సవంలో మంత్రి నారాయణ పిల్లలతో సరదగా గడిపారు. విద్యార్థులతో కలిసి ఆటలాడి సెల్ఫీలు దిగుతూ వారి టోపీలపై ఆటోగ్రాఫ్‌లు పెట్టారు. అనంతరం ఎమ్మెల్యేలతో కలసి జిమ్ చేశారు.

ప్రభుత్వ భూమేగా

చేసేయ్ కబ్జా!

- టిడ్కో గృహాల భూమికే ఎసరు
- అంకణం రూ.1లక్ష చొప్పున విక్రయం
- నెల్లూరులో బరితెగిస్తున్న అక్రమార్కులు

నెల్లూరు (వెంకటేశ్వరపురం) : టిడ్కో నివాసాల కోసం సేకరించిన రూ.కోట్లు విలువైన భూమిపై కొందరి అక్రమార్కుల కన్నుపడింది. దర్జాగా కబ్జా చేసి అంకణం రూ.లక్ష చొప్పున అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారు. కొనుగోలు చేసిన వ్యక్తులు సదరు భూమిలో భవన నిర్మాణాలు చేపడుతున్నారు. నెల్లూరులోని భగత్‌సింగ్‌కాలనీ ప్రాంతంలో సర్వే నెం.2222లో దాదాపు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. పేదలకు టిడ్కో నివాసాల కోసం రైతులకు ఎకరాకు రూ.30 లక్షలు చెల్లించి అప్పటి టీడీపీ ప్రభుత్వం కొనుగోలు చేసింది. తరువాత అధికారం లోకి వచ్చిన వైసీపీ ఇందులోని రెండు ఎకరాలను వైసీపీ కార్యాలయానికి కేటాయించి పనులు చేపట్టారు. మిగిలిన రెండు ఎకరాలపై అక్రమార్కుల కన్నుపడింది. గతంలోనూ ఈ భూమిని కుల సంఘాలకు కేటాయించారని బోర్డులు ఏర్పాటు చేసుకొన్నారు. ఈ విషయాన్ని అప్పట్లో ఆంధ్రజ్యోతి వెలుగులోకి తేవడంతో రెవెన్యు అధికారులు స్పందించి, బోర్డులు ఏర్పాటు చేశారు. తాజాగా ఆదేప్రాంతంలో భూ ఆక్రమణలు జరుగుతున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు భూమిని ఆక్రమించి అంకణాలు చొప్పున విక్రయిస్తున్నారు. ఇంత జరుగు తున్నా అధికారులు కునుకు వహించడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విలువైన ప్రభుత్వ భూమి పరులపాలు కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఆక్రమిత స్థలంలో దుకాణాలు నిర్మిస్తున్న దృశ్యం

ఆక్రమిస్తే కఠిన చర్యలు

టిడ్కో నివాసాల కోసం సేకరించిన భూములను ఎవరికీ కేటాయించలేదు. కేవలం గత ప్రభుత్వం వైసీపీ కార్యాలయానికి మాత్రమే రెండు ఎకరాలు కేటాయిం చాము. తరువాత ఎవరికీ ఇవ్వలేదు. ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించినా చట్టపరమైన చర్యలు తీసుకొంటాము. వెంటనే ఆక్రమణలు తొలగిస్తాము.

- మలోల, నెల్లూరు ఆర్డీవో



మొక్కలు నాటి సంరక్షించాలి

- ఘనంగా వన మహోత్సవం
- మొక్కలు నాటిన అధికారులు, నాయకులు

సంగం, ఆగస్టు 30: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ప్రతిఒక్కరూ ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలని సోషల్ ఫా రెస్ట్ రేంజ్ అధికారి మల్లికార్జునరావు పిలుపు నిచ్చారు. వనమహోత్సవం సందర్భంగా షెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీజనసంఘం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫారెస్ట్ డీఆర్‌వో సౌజన్య, బీట్ ఆఫీసర్ దొరసానమ్మ, సంస్థ సభ్యుడు వాగాల శ్రీహరి, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.


సంగం: గాంధీజన సంఘం ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న అధికారులు

ఆత్మకూరు: జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఉత్తర్వులు మేరకు ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించి చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎస్పీ వేణుగోపాల్, సీఐ గంగాధర్‌రావు, ఎస్ఐ షేక్ జిలానీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎస్ పేట: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో ఉదయం సిబ్బంది క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. అనంతరం మొక్కలను నాటారు.


సీతారామపురం: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో..

ఎమ్మెల్సీ చైర్మన్ సురేంద్రరెడ్డి, టీడీపీ, చీదర్ల మల్లికార్జున, బీజేపీ మేకపాటి మాల్యాద్రినాయుడు, కాకర్ల మధు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి తెలిపారు. గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోసి కంచెలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు ఓబులరెడ్డి, శ్రీరా ములు, మట్ల రామయ్య, లక్ష్మయ్య, మన్నేటి గంగిరెడ్డి, సురేంద్ర, రవీంద్ర పాల్గొన్నారు.

సీతారామపురం: జిల్లా అటవీశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్ ఆదేశాలతో సీతారామపురం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె.వి.ప్రసాద్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసులు పాఠశాలల ఆవరణలో విద్యా ర్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్ర మంలో హెచ్‌ఎం షాజిదా, ఉపాధ్యాయులు వెంగయ్య, అంజాద్‌బాష, జయరామిరెడ్డి, ఫారెస్ట్ సిబ్బంది ఖాజ, గౌతమ్ పాల్గొన్నారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): రోజురోజుకు పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నివారించాలంటే విరివిగా మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డీఆర్వో శ్రీనివాసులు తెలిపారు. ఆదర్శ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సైమన్‌రావు,

కలువాయి: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రాపూరు సీఐ విజయకృష్ణ మొక్క లు నాటారు. అ నంతరం ఇక్కడ పనిచేస్తూ నెల్లూరుకు బదిలీ అయిన ఎస్ఐ అయ్యప్పను సీఐ, సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.


ఉదయగిరి రూరల్: మొక్క నాటుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి


ఆత్మకూరు: పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న పోలీసులు


కలువాయి: మొక్క నాటుతున్న రాపూరు సీఐ విజయకృష్ణ

ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఐ


పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్ఐ వీరప్రతాప్

వింజమూరు, ఆగస్టు 30: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ వీరప్రతాప్ శుక్రవారం గెస్ట్‌హౌస్‌లో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సు రేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే ఎస్ఐ వీరప్రతాప్‌ను టీడీపీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ మండల కన్వీనర్ నరసారెడ్డి, చల్లా శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

భగవద్గీత శ్లోకాల పోటీలు

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), ఆగస్టు 27: దుత్తలూరు సెంటర్‌లో త్రైత సిద్ధాంతం సభ్యులు శుక్ర వారం విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీలు నిర్వ హించారు. ఈ పోటీల్లో మండంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), ఆగస్టు 30: ప్రతిఒక్కరూ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దారు నాగరాజు తెలిపారు. పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా శుక్రవారం బ్రహ్మేశ్వరంలో గ్రామస్థు లకు వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మీసాల సుబ్బరాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టర్ పోలయ్య, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నామమాత్రంగా మండల సమావేశం

అనంతసాగరం: ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సమావేశం నామమాత్రంగా జరిగింది. మొక్కుబడిగా జరిగిన కార్యక్రమంలో అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంపూర్ణమ్మ, ఎంపీడీవో మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

ఏకీకృత పెన్షన్ స్కీంను రద్దు చేయాలి

ఆత్మకూరు, ఆగస్టు 30: ఏకీకృత పెన్షన్ స్కీం ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించా లని శుక్రవారం యూటీఎఫ్ నేతలు తహసీల్దారు కార్యాలయం ఎదుట నిర సన వ్యక్తం చేశారు. అనంతరం డీటీకి తహసీల్దారు రాజేష్‌కు వినతిపత్రం ఇచ్చారు.


ఆత్మకూరు: వినతిపత్రం ఇస్తున్న నేతలు

ఉదయగిరి రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డీటీ జహీర్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎడమ తిరుపతయ్య, మీనిగ ఫణి, అనీఫ్ భోగ్యం శ్రీనివాసులు, జీ.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కుంభాభిషేక పూజలు ప్రారంభం


పూజలు చేస్తున్న వేదపండితులు

సంగం, ఆగస్టు 30: వంగల్లు కామాక్షిదేవి భీమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సంప్రోక్షణ పునఃప్రతిష్ఠ, కుంభాభిషేక పూజలు బద్వేల్ బ్రహ్మశ్రీ కనుమళ్ల సత్య నారాయణస్వామి ఆధ్వర్యంలోప్రారంభమయ్యాయి.

ఆత్మకూరు: శ్రావణమాసం చివరి శుక్రవారం ఆత్మకూరులోని ఆలయాలు భక్త లతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయం, శ్రీకన్యకాపరమేశ్వర ఆలయం, అలఘనాథ స్వామి ఆలయం, బీఎస్‌ఆర్ సెంటర్‌లోని మహాలక్ష్మీదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని మల్లెపూలతో అభిషేకించారు.

వింజమూరు: స్థానిక నైరుతిదిక్కున కొండపై వెలసిన వింజెటమ్మ ఆలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించి అనంతరం పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. నిర్వాహకులు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

మర్రిపాడు, ఆగస్టు 30: వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆత్మకూరు సీఐ గంగాధర్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన మర్రిపాడు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేసేందుకు 5మంది చొప్పున కమిటీగా ఏర్పడి పోలీస్ స్టేషన్‌లో అనుమతి పొందాలన్నారు. విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేస్తారు?, ఎప్పుడు ఎక్కడ నిమర్జనం నిమజ్జనం చేస్తారో తెలపాలన్నారు.

ప్రభుత్వ భూమిలో నిమ్మ మొక్కల తొలగింపు

కలువాయి, ఆగస్టు 30: మాదన్నగారిపల్లెలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నాటిన నిమ్మ మొక్కలను శుక్రవారం పోలీసు బందోబస్తు మధ్య తహసీల్దారు లీలా సంజీవకుమారి, వీఆర్వో జనార్దన్ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. వారంరోజుల కిందట ప్రభుత్వ భూ మిని కొందరు ఆక్రమించి రాత్రికి రాత్రే నిమ్మ మొక్కలు వేశారని గ్రామస్థులు కొందరు ఆత్మ కూరు ఆర్డీవో ఫిర్యాదు చేశారు. వీఆర్వో జనార్దన్ ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేసి మొక్కలను మీరే తొలగించాలని ఆక్రమణదారులకు కొంతగడువు ఇచ్చారు. వారు మొక్కలను తొలగించకపోవడంతో అధికారులే చర్యలు తీసుకున్నారు.

లక్ష్యాలను అధిగమించాలి : ఏపీడీ

ఉదయగిరి రూరల్, ఆగస్టు 30: ఉపాధిహామీ పథకానికి సంబంధించిన లక్ష్యాలను అధికారులు, సిబ్బంది వందశాతం అధిగమించాలని క్లస్టర్ ఏపీడీ గాయత్రీదేవి తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణ సమీపంలోని పండ్లతోటలను పరిశీలించారు. ఉపాధి హామీ పను లకు హాజరయ్యే కూలీల సంఖ్యను పెంచాలన్నారు. గ్రామసభల్లో గుర్తించిన పనులకు సం బంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. త్వరలో జరగనున్న సామాజిక తనిఖీకి సంబంధించి రికార్డులను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు కమిషనర్‌గా గంగాప్రసాద్



ఆత్మకూరు, ఆగస్టు 30: స్థానిక మునిసిపాలిటీ నూతన కమిషనర్‌గా గంగాప్రసాద్ నియమితులయ్యారు. ఆయన సూళ్లూరుపేటలో పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లాను మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఉత్తర్వులు జారీ అందాయి.

ఆంగ్లభాషా సామర్థ్యాలను పెంచాలి

ఉదయగిరి రూరల్, ఆగస్టు 30: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆంగ్ల సామర్థ్యాల పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో షేక్ మస్తాన్‌వలి సూచించారు. శుక్రవారం ఆయన దుంపవారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సంద ర్శించి విద్యార్థుల యొక్క అభ్యసన, పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం వనమ హోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఉదయ్‌కుమార్, రామకృష్ణ, మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), ఆగస్టు 30: దుత్తలూరు రెవెన్యూ పరిధిలోని కట్టకిందపల్లి ఎస్సీ కాలనీలోని సర్వేనెంబర్ 1026-3లో 0.05 సెంట్ల భూమిలో శుక్రవారం తహసీ ల్దారు నాగరాజు ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అనుమ తులు లేకుండా భూమిని ఆక్రమించినా, నిర్మాణాలు చేపట్టినా వారిపై చర్యలు తప్పవన్నారు.

సిద్ధేశ్వరాలయంలో చోరీ

ఉదయగిరి రూరల్, ఆగస్టు 30: గండిపాలెం జలాశయ ఆవరణలోని సిద్ధేశ్వరాలయ ఆలయంలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. శుక్రవారం గ్రామస్థులు ఈ విషయంపై మాట్లాడారు. ఆలయ ప్రధాన గేటు తాళాలను తొలగించి లోపలికి ప్రవేశం చారన్నారు. అనంతరం అక్కడే ఉన్న హుండీ తాళాన్ని తీసి అందులోని నగదు తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

SUPER HIT నేడే చూడండి



నెల్లూరు - రెయిన్ సినిమాస్
గూడూరు - సుభద్ర మహల్ థియేటర్
కావలి - మానస థియేటర్
CONTACT: 7995655766

SUPER HIT నేడే చూడండి



నెల్లూరు - రెయిన్ సినిమాస్
గూడూరు - సుందర్ మహల్
CONTACT: 9492924466

నేడు పింఛన్ల పంపిణీ

లింగసముద్రం : మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 6 గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో 5,331 మంది లబ్ధిదారులున్నారని, వీరికి రూ.2,20,82,500 పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

‘వనం’లో భాగస్వాములవుదాం

- ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

కావలిటౌన్, ఆగస్టు 30: వనమహోత్సంలో మనం భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పీజీ కళాశాల ప్రాంగణంలో అటవీ శాఖ, రోటరీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన వనమహోత్సం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వీఎస్‌యూ వీసీ ఎస్ విజయభాస్కర్, ఆర్డీవో శీనానాయక్, అటవీ శాఖ అధికారి రాజశేఖర్‌బాబుతో లకసి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవాళి జీవనంతో ఆక్సిజన్ ముడిపడి ఉందన్నారు. వీసీ విజయభాస్కర్ మాట్లాడుతూ పచ్చదనం కరువైతే వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ పెరిగిపోయి గ్లోబల్ వార్మింగ్ వంటి విపత్తులు సంభవిస్తాయన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణ, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు స్వర్ణలత, కార్యదర్శి సలీమ్, సీనియర్ రొటేరియన్లు జయచంద్ర నాయుడు, డాక్టర్ మాధవరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.


కావలిటౌన్ : మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, వీఎస్‌యూ వీసీ విజయభాస్కర్

లింగసముద్రం : మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెదపవని టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గొర్రెపాటి సాంబయ్య పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్నేహలత, టీడీపీ నాయకులు షేక్ రఫీ, షేక్ కరీముల్లా, పఠాన్ హిదయతుల్లా, ధనుం మధు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉలవపాడు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి నాటించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి కరిముల్లా, హెచ్‌ఎం శివనాగేశ్వరరావు, ఎస్‌టీవోలు మునెమ్మ, సుభాని, కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండాపురం : మండలంలోని ఉప్పలూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం కామేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శేషయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించకుండా వేధింపులు తగదు

- ఎన్‌ఎంయూఏ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల నిరసన

కందుకూరు, ఆగస్టు 30: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఏపీ పీటీడీగా మార్చాక జీతాలు, అలవెన్స్‌లు, ఇతర బిల్లుల చెల్లింపులన్నీ ట్రెజరీ ద్వారా జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ట్రెజరీ అధికారులు తమను వేధిస్తున్నారని ఆర్టీసీ కార్మికులు శుక్రవారం కందుకూరులో నిరసన తెలిపారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు, కండక్టర్లు నల్లబ్యాడ్జీలు ధరించి గ్యారేజి గేటు వద్ద నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ట్రెజరీలో ఎలాంటి చెల్లింపులు జరగాలన్నా మామూళ్లు ఇవ్వనిదే పనికావడం లేదని, దీంతో జీతాలు తీసుకోవడం మొదలు ఇతర అలవెన్స్‌లు, బిల్లులు పొందాలన్నా నానా అగచాట్లు పడుతున్నారని విమర్శించారు. ప్రతి బిల్లుకు ఏదో ఒక వంక పెట్టి కొర్రీలు పెడుతున్నారని, కార్మికులకు రావాల్సిన నైట్ అవుట్ అలవెన్స్‌లను కూడా ఆపారని విమర్శించారు. తమ నిరసన ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదని, ట్రెజరీ అధికారుల తీరును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతోనే ఈ ఆందోళన నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఎన్‌ఎంయూఏ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోళ్ల మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కోటయ్య, కేవీ రెడ్డి, బ్రహ్మారెడ్డి, గంగాధర్, కృష్ణారెడ్డి, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు ఏఎస్ రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కందుకూరులో నిరసన తెలుపుతున్న కార్మికులు

- **ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా**

కావలిటౌన్ : సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ నేషనల్ మజ్దూరు యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు శుక్రవారం డిపో వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎన్‌ఎంయు అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ కండక్టర్లు, డ్రైవర్లకు నైట్‌ఔట్ అలెవెన్సులు పునరుద్ధరించాలని, జీవో నెంబర్ 114 ఆధారంగా అలెవెన్సులు అమలు చేయాలన్నారు. పీటీడీ రిటైర్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, ఆర్జిత లీవులు, బకాయిలు చెల్లించాలని, సర్వీసులో ఉన్న ఉద్యోగులకు బకాయి వేతనాలు, అరియర్స్ చెల్లించాలని కోరారు. సర్వీసులో చనిపోయిన ఉద్యోగుల అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.25,000 ట్రెజరీ ద్వారా చెల్లించాలని, పెండింగ్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ డబ్బులు ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, జీఎల్ఐ, జీఐఎస్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎంయు గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు పీవీ రావు, ఎంఏ సలామ్, శివశంకర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలపై పురపాలక ఉపాధ్యాయుల నిరసన

కావలిటౌన్, ఆగస్టు 30: కావలి పురపాలక సంఘం పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను నిరసిస్తూ ఉపాధ్యాయులు శుక్రవారం వెంగళరావునగర్‌లోని శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హయ్యుల్ హయ్యామ్ ఉపాధ్యాయులతో కలిసి మాట్లాడుతూ ఇప్పటికే పదోన్నతుల బదిలీలు జరగక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్‌గ్రెడేషన్ పోస్టులు మంజూరు కాక జీపీఎస్ సౌకర్యం లేక సతమతమవుతున్నామని, ఆ సమస్యలు పరిష్కరించకుండా బదిలీలు చేపట్టడం తగదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంతకుమారి, శర్వాణి, శ్రీనివాసులు, కొండారెడ్డి, శ్రీలక్ష్మి, సుమన, విజయలక్ష్మి, ఏసురత్నం, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

తుమ్మలపెంట రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు

కావలి రూరల్, ఆగస్టు 30: కావలి పట్టణం నుంచి తుమ్మలపెంట వరకు రోడ్డు నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేస్తామని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం గుంతలు పూడ్చే పనులు చేపట్టారు. శంకుస్థాపన చేసిన వెంటనే రోడ్డు పనులు చేపట్టనుండడంతో ముందుగా భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద నుంచి బైపాస్ రోడ్డు వరకు రోడ్డు మార్జిన్‌లో మూడు ఎక్స్‌కవేటర్‌లతో చెత్తను తొలగిస్తూ రోడ్డు గుంతలు పూడ్చుతూ రోలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. దీంతో గత 5 ఏళ్లుగా ఈ రోడ్డుపై నరకయాతన అనుభవించిన తీరప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ మార్గంలోని తుమ్మలపెంట తీరప్రాంతంలోని పర్యాటక కేంద్రంతో పాటు ఆముదాలదిన్నె, తాళ్లపాలెం, మన్నంగిదిన్నె, తుమ్మలపెంట, అన్నగారిపాలెం పంచా యతీల పరిధిలోని 42 గ్రామాల ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉంటుంది.


తుమ్మలపెంట రోడ్డులో చేపట్టిన పనులు

ధ్వజస్తంభం, దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ

బిట్రగుంట, ఆగస్టు 30: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెంలో వెలసి ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. వేదగిరి ఆంజనేయవరప్రసాద్ ఆచార్యులు, నరేష్ ఆచార్యుల పండిత బృందం శాస్త్రోక్తంగా ధ్వజ, విగ్రహ శుద్ధి, రత్నన్యాసం, యంత్రస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. రామలింగేశ్వరుడి ఆలయ ప్రాంగణంలో జ్ఞానప్రసూనాంబ, కుమారస్వామి, నవగ్రహాలతో పాటు జంటనాగుల శిలల ప్రతిష్ఠ, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. జ్ఞానప్రసూనాంబ సమేత రామలింగేశ్వర స్వామి కల్యాణం, అన్నసంతర్పణ కార్యక్రమం చేశారు. కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపకుడు బత్తుల రవిచంద్ర పర్యవేక్షించారు.


ధ్వజస్తంభ ప్రతిష్ఠలో పాల్గొన్న భక్తులు

అంకమ్మ ఆలయంలో సామూహిక వరలక్ష్మీవ్రతం

కందుకూరు, ఆగస్టు 30: శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా కందుకూరు గ్రామదేవత అంకమ్మ ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని ఆలయ పూజారులు కనుల విందుగా అలంకారం చేసి వ్రతం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


సామూహిక వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్న మహిళలు

బాలయ్య అభిమానుల సంబరాలు

బిట్రగుంట, ఆగస్టు 30: బోగోలు మండల నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘ అధ్యక్షుడు ఆవుల సురేష్ ఆధ్వర్యంలో బాలయ్య 50 ఏళ్ల సినీరంగ ప్రవేశ విజయోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కావలి టౌన్ మాజీ అధ్యక్షుడు బీమవరపు మధు, ఇందుపూరి తిరుపతిరెడ్డిలతో కేక్‌కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు అశోక్ నాయుడు, పేట శ్రీధర్, బొంతా సుధీర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


పోలీస్ స్టేషన్‌లో ఇసుక ట్రాక్టర్లు

గుడ్లూరు, ఆగస్టు 30 : ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసుల కథనం మేరకు. మండలంలోని బసిరెడ్డిపాలెం దగ్గర ఉప్పుటేరు రేవు నుంచి గుడ్లూరుకు ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో గురువారం అర్ధరాత్రి పోలీసులు గుడ్లూరు శివాలయం వద్ద ఒక ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అలాగే గుండ్లపాలెం మన్నేరు రేవు నుంచి గుడ్లూరుకు వస్తున్న మరో ఇసుక ట్రాక్టర్‌ను కూడా గుండ్లపాలెం అడ్డరోడ్డు వద్ద పట్టుకున్నారు. డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మణరావు శుక్రవారం తెలిపారు.

లింగసముద్రం : మండలంలోని అన్నెబోయినపల్లి సమీపంలోని మన్నేరు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు ఎస్సై షేక్ మహమ్మద్ సుభాని, సిబ్బంది శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో మన్నేరులో దాడులు చేసి ఇసుక నింపుకుంటున్న ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎస్సైకి టీడీపీ నేతల అభినందన


ఎస్సైకి అభినందనలు తెలుపుతున్న నేతలు

లింగసముద్రం, ఆగస్టు 30 : కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై షేక్ మహమ్మద్ సుభానిని పలువురు టీడీపీ నేతలు శుక్రవారం కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు అంగులూరి చినకొండయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తాళ్లూరి మునలయ్య, జంపాల శివప్రాసాద్, కొట్టే శేషాద్రి, ఆర్‌ఎంపీ షేక్ పరేష్, బి వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎస్సైను కలిసిన...

కందుకూరు, ఆగస్టు 30: కందుకూరు రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహేంద్రనాయక్‌ను శుక్రవారం పలువురు టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, బద్దిపూడి శిఖామణి, ఉచ్చులూరి సుబ్బారావు, నిరంజన్ తదితరులు ఎస్సైను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయండి

కందుకూరు, ఆగస్టు 30: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేసేందుకు గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ, డివిజన్, జిల్లా స్థాయిలో దశల వారీగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

స్థానిక కోటారెడ్డి భవన్‌లో శుక్రవారం జరిగిన సీపీఐ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు ప్రతి కార్యకర్త సన్నద్ధమయ్యేలా పార్టీ, అనుబంధ సంఘాల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సెప్టెంబరు 1 నుంచి 6వ తేదీ వరకు స్థానిక, రాష్ట్ర స్థాయి సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సీపీఐ నాయకులు పి.మాలకొండయ్య, బి.సురేష్‌బాబు, రమణయ్య, వై.ఆనంద్ మోహన్, ఎస్కే హుస్సేన్, కొండయ్య, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.